/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ | శుక్రవారం • 09-06-2023 • సంపుటి:7 • సంచిక: 129 • పేజీలు:12 • వెల:రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

జ్యేష్ఠ మాసం, శుక్రవారం, తిథి : షష్టి రా.04.21 వరకు, నక్షత్రం: ధనిష్ట , సా : 05.09 వరకు, వర్జ్యం: ఉ.12.54-01.24 వరకు, దుర్ముహూర్తం: ఉ.08.21-09.13 వరకు, రాహుకాలం: ఉ.10.37-12.15 వరకు



ఆఫ్ఘన్ మంత్రి అంత్యక్రియల్లో

ఆత్మాహుతి దాడి..

11 మంది మృతి

2

## కత్తితో దాడి..

ఆరుగురు చిన్నారులకు

గాయాలు



2

ఆరుగురు స్కూల్ పిల్లల్ని ఓ ఉన్మాది కత్తితో పొడిచాడు. ఈ ఘటన ఫ్రాన్స్‌లోని ఆలప్స్ పర్వతశ్రేణుల్లోని అనెక్కి పట్టణంలో జరిగింది. దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేశారు.



భారత అమ్ములపొదిలో

## మరో అస్త్రం..

'అగ్ని ప్రైమ్ మిసైల్ యొక్క ప్రీ ఇండక్షన్ నైట్ లాంచ్ పరీక్ష విజయవంతంగా నిర్వహించాం..

డీఆర్డీఓ ట్వీట్

2

డీఆర్డీడీఓకు, సాయుధ బలగాలకు అభినందనలు

రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్





# సమైక్య రాష్ట్రంలో ఆగమైన తెలంగాణ..

ఒకప్పుడు మహబూబ్‌నగర్ అంటే మైగ్రేషన్..

ఇప్పుడు ఇరిగేషన్ : మంత్రి కేటీఆర్

స్వరాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా నిలిచింది

కాంగ్రెస్ సక్కగా పని చేస్తే ఈ సమస్యలెందుకు..

ఈ యాత్రలెందుకు : కేటీఆర్

కరెంటియ్యమని బతిమిలాడుకున్న పరిస్థితులు మరిచిపోదామా?

డబుల్ మెజారిటీతో గెలిపించి, వాళ్ల బుద్ధి చెప్పండి..

కాంగ్రెస్‌పై కేటీఆర్ ధ్వజం

మహబూబ్‌నగర్, జూన్ 8 (మనం న్యూస్) :

కాంగ్రెస్ అధికారంలో ఉన్న 50 సంవత్సరాల్లో రాష్ట్రంలో సక్రమంగా పని చేస్తే ఈ సమస్యలెందుకుంటయ్.. ఈ యాత్రలెందంటూ ఆ పార్టీ నేతలపై తెలంగాణ ఐటీ, పరిశ్రమల మంత్రి ధ్వజమెత్తారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో డబుల్ బెడ్రూం గృహ సముదాయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు. 'సీఎం కేసీఆర్ పిలుపు మేరకు మిషన్ కాకతీయలో బాగు చేసుకున్న చెరువులకాడ నిండిన నీళ్లను చూస్తూ పండగ చేసుకున్నాం. దేవరకద్ర నియోజకవర్గంలో ఓ పరిశ్రమకు భూమిపూజ చేశాం. ఆ తర్వాత మహబూబ్‌నగర్‌లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌కు శంకుస్థాపన చేశాం. జడ్చర్లలో లక్ష్మారెడ్డి నాయకత్వం 560 డబుల్ బెడ్రూం ఇండ్లను పేదలకు అందించే కార్యక్రమాలను మృగశిర కార్తె నాడు చేసుకున్నందుకు ఆనందంగా ఉంది. మహబూబ్నగర్కు ..మిగతా 2లో



## పాకిస్తాన్‌కు అర్థం చేసుకునే తెలివి లేదు

అవిభాజ్య భారతదేశం చిత్రాన్ని, అశోక సామ్రాజ్యాన్ని, బాధ్యతయుతమైన, ప్రజా ఆధారిత పాలనను ఇది చూపుతుంది

అఖండ భారత్ చిత్రంపై జైశంకర్

న్యూఢిల్లీ, జూన్ 8 : కొత్త పార్లమెంట్ భవనంలో ఏర్పాటు చేసిన 'అఖండ భారత్' చిత్రంపై పాకిస్తాన్ ప్రేలాపనను తనదైన రీతిలో సమాధానం ఇచ్చారు విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్. దీనిపై పాకిస్తాన్ చేసిన విమర్శలపై స్పందిస్తూ.. అవిభాజ్య భారతదేశం చిత్రాన్ని, అశోక సామ్రాజ్యాన్ని, బాధ్యతయుతమైన, ప్రజా ఆధారిత పాలనను ఇది చూపుతుందని, అర్థం చేసుకునే శక్తి పాకిస్తాన్‌కు లేదని అందుకే దాన్ని అర్థం చేసుకోలేకపోతోందని విమర్శించారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ గురించి జైశంకర్ మాట్లాడుతూ.. మేము మా వైఖరిపై స్పష్టంగా ఉన్నామని, ..మిగతా 2లో



ఒడిశా రైలు దుర్ఘటనపై

యూకే పార్లమెంట్

## సంతాపం

గత వారం ఒడిశాలో మూడు రైళ్లు ఢీకొన్న ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయినందుకు భారతదేశానికి క్రాస్-పార్టీ సంతాపాన్ని తెలియజేయడానికి హౌస్ ఆఫ్ కామన్స్‌లో ఒక తీర్మానం సమర్పించబడింది.

2

# కేటీఆర్.. ఇది కరెక్ట్ కాదు

ఆ మాటను బేషరతుగా వెనక్కి తీసుకోవాలి : సీతక్క



ములుగు, జూన్ 8 (మనం న్యూస్) : ములుగు నియోజకవర్గ ప్రజలు సీతక్కను గెలిపించి తప్పు చేశారంటూ మంత్రి కేటీఆర్ తప్పుడు మాటలు మాట్లాడారని.. ఆయన ఆ మాటను బేషరతుగా వెనక్కు తీసుకోవాలని ఎమ్మెల్యే సీతక్క డిమాండ్ చేశారు. తనని ఇంతలా ఎందుకు టార్గెట్ చేస్తున్నారో నియోజకవర్గ ప్రజలు ఓసారి ఆలోచించాలని కోరారు. ములుగు జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో సీతక్క మాట్లాడుతూ.. ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేగా కేటీఆర్ కూడా పని చేశారని, అప్పుడు మిమ్మల్ని గెలిపించి ప్రజలు తప్పు చేశారని ఏనాడైనా కాంగ్రెస్ పార్టీ అన్నదా? అని ప్రశ్నించారు. మమ్మల్ని గెలిపించి తప్పు చేశారని అంటే.. మిమ్మల్ని గెలిపించి కూడా ప్రజలు తప్పు చేసినట్టేనని మేము అన్నామా? అని ..మిగతా 2లో

## నాడు ఎండిపోయిన నేడు నిండుకుండల్లా చెరువులు..

అందుకే మన 'మిషన్ కాకతీయ'

దేశానికే ఆదర్శం : మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, జూన్ 8 (మనం న్యూస్) : తెలంగాణ దశాబ్ది వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తోంది. పదేళ్ల తెలంగాణ ప్రగతి ప్రస్థానాన్ని ప్రజలకు వివరించడంతో పాటు ప్రజోపయోగ కార్యక్రమాలు చేపడుతోంది. జూన్ 2 తెలంగాణ అవతరణ దినోత్సవం రోజు నుంచి 20 రోజుల పాటు వివిధ కార్యక్రమాలను చేపడుతోంది. అందులో భాగంగా గురువారం 'ఊరూరా చెరువుల పండుగ'ను నిర్వహించారు. డప్పులు, బోనాలు, బతుకమ్మలతో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టనున్నారు. గోరటి వెంకన్న రాసిన చెరువు పాటలు సహా చెరువుల మీద ఇతర కవులు రాసిన పాటలను వినిపిస్తారు. మత్స్యకారుల వలల ఊరేగింపులతో ఘనంగా నిర్వహిస్తారు. చెరువు కట్టలపై సభలు ఉంటాయి. నాయకులు, ప్రజలు కలిసి చెరువు కట్టమీద ..మిగతా 2లో





అరుణ్ రామచంద్ర పిళ్లైకు

## షాక్

ఢిల్లీ లిక్కర్ స్కాంకు సంబంధించి ఇండోస్పిరిట్ వాటాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితనే అసలైన పెట్టుబడిదారు అని అరుణ్ పిళ్లై అంగీకరించినట్లు ఈడీ వెల్లడించింది. లిక్కర్ పాలసీలో కవిత, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) మధ్య ఒప్పందం, అవగాహన ఉందని పిళ్లై, బుచ్చిబాబు స్టేట్‌మెంట్లు ఇచ్చినట్లు తెలిపింది.

2

# 5 నెలల్లో అధికారంలోకి కాంగ్రెస్

సాగునీటి ఉత్సవాలు చేసుకోవడానికి

మీకు ఏమి అర్హత ఉంది

కేసీఆర్ ధరణి పేరుతో

భూ కుంభకోణానికి పాల్పడుతున్నారు

సోయిలేని పాలకులు మనకు అవసరమా?

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క



నల్గొండ, జూన్ 8 (మనం న్యూస్) : సాగునీటి ఉత్సవాలు చేసుకోవడానికి మీకు ఏమి అర్హత ఉందని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం ..మిగతా 2లో

## ధరలు తగ్గనున్నాయి





పెట్రోల్-డీజిల్ రేట్లు తగ్గించేందుకు ఆయిల్ కంపెనీల నిర్ణయం

2

మంచిమాట

జీవితం చాలా కష్టమైన పరీక్ష. దానిలో చాలామంది విఫలం చెందటానికి కారణం, ప్రతీ ఒక్కరి ప్రశ్నాపత్రం వేరని గ్రహించకపోవటమే.

శుభోదయం

# సీఎం అపర భగీరథుడు



భారతదేశంలోనే నెంబర్ వన్ సీఎం కేసీఆర్

కెసిఆర్ పాలన కోసం భారత ప్రజలు ఎదురుచూపులు

ఘనంగా ఫిష్ ఫుడ్ ఫెస్టివల్

మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

2

## నైరుతి వచ్చేసింది..



తెలుగు రాష్ట్రాల్లో మాత్రం

వారం తర్వాతే వర్షాలు!

న్యూఢిల్లీ, జూన్ 8 : భారత వాతావరణ శాఖ గుడ్‌న్యూస్ చెప్పింది. నైరుతి రుతుపవనాలు ఇవాళే కేరళను తాకినట్లు అధికారికంగా ప్రకటించింది. అంతకు ముందు నేడు రుతుపవనాలు కేరళను తాకొచ్చని ఐఎండీ అంచనా వేసింది. అయితే.. ముందుగానే ఇవాళ చేరుకుంది. రుతుపవనాల రాక ప్రభావంతో.. రానున్న 48 గంటల్లో కేరళ, కర్ణాటక, తమిళనాడు సహా పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలుపడతాయని వాతావరణ శాఖ ప్రకటించింది. ఇక తెలుగు రాష్ట్రాల్లో కాస్త ఆలస్యంగా రుతుపవనాలు ..మిగతా 2లో

## అరుణ్ రామచంద్ర పిళ్లైకు షాక్

న్యూఢిల్లీ, జూన్ 8 : దేశంలో ప్రకంపనలు సృష్టించిన లిక్కర్ స్కాంలో మరో కీలక ఘటన చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న అరుణ్ రామచంద్ర పిళ్లై బెయిల్ను స్పెషల్ కోర్టు తిరస్కరించింది. కాగా, హైదరాబాద్‌కు చెందిన వ్యాపారవేత్త అరుణ్ రామచంద్ర పిళ్లైని ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. పిళ్లై ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్నారు. ఇక, అంతకుముందు.. ఢిల్లీ లిక్కర్ స్కామ్కు సంబంధించి ఇండోస్పిరిట్ వాటాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితనే అసలైన పెట్టుబడిదారు అని అరుణ్ పిళ్లై అంగీకరించినట్లు ఈడీ వెల్లడించింది. లిక్కర్ పాలసీలో కవిత, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) మధ్య ఒప్పందం, అవగాహన ఉందని పిళ్లై, బుచ్చి బాబు స్టేట్మెంట్లు ఇచ్చినట్లు తెలిపింది. ఈ స్కామ్లో ఇతర విషయాల్లో పిళ్లై కీలకంగా వ్యవహరించినట్లు వెల్లడించింది. గతేడాది నవంబర్ 11న పిళ్లై ఇచ్చిన వాంగ్మూలంలో తాను కవితకు బదులు భాగస్వామిగా వ్యవహరించినట్లు పేర్కొంది. కవితకు ఇండో స్పిరిట్ (ఎల్1)లో యాక్సెస్ వచ్చిందంటూ పిళ్లై ఇచ్చిన స్టేట్మెంట్ను ఈడీ ప్రస్తావించింది. కవిత తెలంగాణ సీఎం కూతురని లిక్కర్ వ్యాపారి సమీర్ మహేంద్రుకు పిళ్లై వివరించినట్లు తెలిపింది. మరోసారి విందులో పిళ్లై ఫోన్ ద్వారా 'ఫేస్ టైమ్'లో సమీర్ను కవితతో మాట్లాడించినట్లు వివరించింది. ఈ సందర్భంగా కవిత, సమీర్ను అభినందించడమే కాకుండా, లిక్కర్ బిజినెస్లో భాగస్వామి అయినందుకు సంతోషంగా ఉందని పేర్కొన్నట్లు కోర్టుకు తెలిపింది. కవిత, అరుణ్ పిళ్లైలు ఆప్ నేత, లిక్కర్ స్కామ్లో కీలకమైన విజయ్ నాయర్, దినేశ్ అరోరాలను గతేడాది ఏప్రిల్ 8న ఢిల్లీలోని ఒబెరాయ్ హోటల్లో కలిసినట్లు పేర్కొంది. 2022లో హైదరాబాద్లోని తన నివాసంలో కవితను, సమీర్ కలిశారని, ఈ భేటీలో శరత్ చంద్రా రెడ్డి, అరుణ్ పిళ్లై, అభిషేక్ బోయినపల్లి, కవిత భర్త అనిల్ కూడా పాల్గొన్నట్లు ప్రస్తావించింది.

## ఆఫ్ఘన్ మంత్రి అంత్యక్రియల్లో ఆత్మాహుతి దాడి

ఫైజాబాద్ : ఆఫ్ఘనిస్తాన్ మరోసారి బాంబు దాడితో దద్దరిల్లింది. ఈ వారం ప్రారంభంలో హత్యకు గురైన ఆఫ్ఘన్ మంత్రి అంత్యక్రియల్లో ఆత్మాహుతి దాడి జరిగింది. బదక్షన్ ప్రావిన్స్ రాజధాని ఫైజాబాద్‌లో గురువారం ఈ ఘటన జరిగింది. ఈ బాంబుదాడిలో 11 మంది మరణించగా.. 30 మంది గాయపడినట్లు అంతర్గత మంత్రిత్వశాఖ తెలిపింది. ఆఫ్ఘన్ ప్రభుత్వం ఈ దాడిని ఖండించింది. 2021 ఆగస్టులో ఆఫ్ఘనిస్తాన్‌లో పౌర ప్రభుత్వాన్ని పడగొట్టి, తాలిబాన్లు అధికారాన్ని హస్తగతం చేసుకున్నారు. అప్పటి నుంచి ఆ దేశంలో పలు ప్రాంతాల్లో దాడులు జరుగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదులు, తాలిబాన్లకు సవాల్ విసురుతున్నారు. పలు ప్రాంతాల్లో మసీదుల్లో దాడులకు తెగబడి వందల సంఖ్యలో ప్రజల ప్రాణాలు తీశారు. ముఖ్యంగా మైనారిటీలపై ఎక్కువగా దాడులకు తెగబడుతున్నారు. మంగళవారం రోజున ఒక ఆత్మాహుతి బాంబర్ పేలుడు పదార్థాలతో నిండిన కారును, బదక్షన్ ప్రావిన్స్ గవర్నర్‌గా ఉన్న నిసార అహ్మద్ అహ్మదీ ప్రయాణిస్తున్న కారువైపు తీసుకెళ్లి పేల్చేశాడు. ఈ ప్రమాదంలో అహ్మదీ మరణించారు. ఈ దాడికి ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదులు బాధ్యులుగా ప్రకటించుకున్నారు. ఈ దాడిలో అహ్మదీ డ్రైవర్ కూడా మరణించగా.. ఆరుగురు గాయపడ్డారు. ఈ రోజు అహ్మదీ అంత్యక్రియల్లో ఫైజాబాద్లోని నబావి మసీదులో పెద్ద సంఖ్యలో ప్రజలు గుమిగూడారు. ఇదే సమయంలో ఆత్మాహుతి బాంబర్ తనను తాను పేల్చుకుని దాడికి తెగబడ్డాడు.

## భారత అమ్ములపొదిలో మరో అస్త్రం

ఒడిశా, జూన్ 8 : భారత అమ్ములపొదిలో మరో అస్త్రం చేరింది. కొత్త తరం బాలిస్టిక్ క్షిపణి అగ్ని ప్రైమ్‌ను తొలిసారిగా పరీక్షించారు. డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్డిఒ) బుధవారం ఒడిశా తీరంలోని డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం ద్వీపం నుండి విజయవంతంగా పరీక్షించింది. గురువారం డీఆర్డీఓ ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించింది. మిస్సైల్ నిర్దేశించిన లక్ష్యాన్ని విజయవంతంగా ఛేదించింది. ఇప్పటి వరకు వరసగా మూడుసార్లు విజయవంతంగా ట్రయల్స్ నిర్వహించిన తర్వాత.. నిన్న రాత్రి మొదటిసారిగా ప్రీ ఇండక్షన్ టెస్ట్ నిర్వహించారు. 'అగ్ని ప్రైమ్ మిసైల్ యొక్క ప్రీ ఇండక్షన్ నైట్ లాంచ్ పరీక్ష విజయవం తంగా నిర్వహించాం'అని డీఆర్డీఓ ట్వీట్ చేసింది. రాడార్, టెలిమెట్రీ మరియు ఎలక్ట్రో-ఆప్టికల్ ట్రాకింగ్ సిస్టమ్స్ వంటి రేంజ్ ఇన్స్టూమెంటేషన్లు మిసైల్ గతిని ఎప్పటికప్పుడు రికార్డ్ చేశాయి. డీఆర్డీఓ, స్ట్రాటజిక్ కమాండ్‌కు చెందిన అధికారులు ఈ పరీక్షను చూశారు. ఈ పరీక్ష విజయవంతంతో అగ్ని ప్రైమ్ క్షిపణిని భారత సైన్యంలోకి ప్రవేశపెట్టడానికి మార్గం సుగమమైంది. న్యూ జనరేష న్ బాలిస్టిక్ క్షిపణి అగ్ని ప్రైమ్ విజయంపై రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ డీఆర్డీడీఓకు, సాయుధ బలగాలకు అభినందనలు తెలియజేశారు.

## పాకిస్తాన్‌కు అర్థం చేసుకునే తెలివి లేదు

(మొదటిపేజీ తరువాయి)

ఇది ఒక్క బీజేపీ వైఖరే కాదని, దేశం, పార్లమెంట్ కూడా పీఓకే భారత్‌లో అంతర్భాగం అని చెబుతున్నారని తెలిపారు. మే 28న ప్రధాని మోదీ ప్రారంభించిన కొత్త పార్లమెంట్ భవనంలో పురాతన భారతదేశ మ్యాప్‌ను చూపించే కుడ్యచిత్రం ఉంది. ఆనాటి కాలంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన విద్యా సంస్థగా విరాజిల్లిన తక్షశిల (ప్రస్తుతం పాకిస్తాన్‌లో ఉంది)ను కూడా అఖండ భారతంలోనే భాగంగా ఉండేది. అయితే పాకిస్తాన్ తో పాటు నేపాల్, బంగ్లాదేశ్ కూడా ఈ చిత్ర పటంపై అభ్యంతరం వ్యక్తం చేశాయి. ప్రధాని మోడీ, అధికార బీజేపీపై అమెరికాలో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై జైశంకర్ మండిపడ్డారు. వాస్తవాలపై సరైన అవగాహన లేకుండా రాహుల్ గాంధీ ఎక్కువగా మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. రాహుల్ గాంధీకి విదేశాల్లో భారతదేశాన్ని విమర్శించే అలవాటు ఉందని జైశంకర్ అన్నారు. పార్లమెంట్‌లో ఏర్పాటు చేసిన అఖండ భారత చిత్రంపై పాకిస్తాన్‌తో పాటు నేపాల్, బంగ్లాదేశ్ ఆగ్రహం వ్యక్తం చేశాయి. అయితే ఇటీవల భారత పర్యటకు వచ్చిన నేపాల్ ప్రధాని పుష్ప కమల్ దహల్‌ని ఈ సమస్యని భారత్‌లో లేవనెత్తాలని పలువురు నేపాల్ నాయకులు కోరారు. నేపాల్ మాజీ ప్రధాని బాబూరా ఎం భట్టారాయ్ మాట్లాడుతూ, కొత్త పార్లమెంటు భవనంలోని అఖండ భారత్ కుడ్యచిత్రం వివాదాస్పదమైనది, ఇది పొరుగు దేశాలతో దౌత్యవ్యూహాలకు హానికరం అని అన్నారు. గత వారం, పాకిస్తాన్ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి ముంతాజ్ జె. జెహ్రా బలోచ్ కొత్త పార్లమెంటు భవనంలో ఏర్పాటు చేసిన గోడపై ఆందోళన వ్యక్తం చేశారు.

# సమైక్య రాష్ట్రంలో ఆగమైన తెలంగాణ..

(మొదటిపేజీ తరువాయి)

హెలికాప్టర్లో వస్తూ పైనుంచి చూస్తుంటే ఎర్రటి ఎండాకాలంలో నిండుకుండల్లా మారి.. మత్తళ్లు దుంకుతున్నయ్. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హెలికాప్టర్ నుంచి ఉద్దండాపూర్, కరివెన ప్రాజెక్టులను చూపించారు. ఈ ప్రాజెక్టులు నిండితే 1.44లక్షల ఎకరాలకు నీళ్లు రాబోతున్నాయి మీతో సంతోషాన్ని మీతో పంచుకుంటున్నారు. ఒకసారి కృష్ణా నీరు జడ్చర్లకు వస్తే దశాబ్దాల పాలమూరు గోస, పీడపోతుంది.. నా జన్మ ధన్యమవుతుందని రైతుల సంతోషాన్ని మీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాతో పంచుకున్నారు' అని కేటీఆర్ తెలిపారు. 'ఒక నాయకుడికి, ప్రజాప్రతినిధికి ప్రజలపై ఏమవుందో ఇదొక ఉదాహరణ చాలు. మిడ్జిల్లో చెక్డ్యామ్లు కడితే 5వేల ఎకరాలకు నీళ్లు వచ్చాయి. నియోజకవర్గంలో 628 చెరువులుంటే రూ.80కోట్లతో 371 చెరువులకు మరమ్మతులు చేశాం. వాటితో గంగపుత్రులు, ముదిరాజ్లకు, రైతులకు లాభం జరిగిందని చెరువుల పండుగ సందర్భంగా లక్ష్మారెడ్డి సంతోషంతో చెబుతున్నారు. తొమ్మిదేళ్లు నిండి పదేళ్లలో అడుగుపెడుతున్న తెలంగాణలో కొంత సంతోషకరమైన వాతావరణంలో పండగ చేసుకునే ప్రయత్నంలో మనమున్నాం. 15రోజుల కిందట కాంగ్రెస్ నేతలు పాదయాత్ర చేసుకుంటూ ఇక్కడకు వచ్చారు. వచ్చి మంచి మనిషి లక్ష్మారెడ్డిని నోటికి వచ్చినట్టు తింటిపోయిండు. కాంగ్రెస్ అధ్యక్షుడికి నోటిదూల ఎక్కువ. 'ఆనాడు ఇదే జడ్చర్లలో కాంగ్రెస్ ప్రభుత్వంలో హయాంలో కరెంటు సక్కగా రాక సుట్టమో.. తెలిసినాయన చనిపోతే మనమే కదా కరెంటోళ్లకు ఫోన్ చేసి బతిమిలాడుకున్నాం. అన్నా అరగంట కరెంటియ్యి. బాయికాడికి పోతున్నాం. స్నానాలు చేయాలి. దండంపెడుత ఓ అరగంట కరెంటియ్యి అని బతిమిలాడుకున్న పరిస్థితులను మరిచిపోదామా? ఇవాళా ఆ పరిస్థితి ఉన్నదా? కాంగ్రెస్ ఉన్న సమయంలో రైతులకు ఆరుగంటల కరెంటు వచ్చిందా? ఆ కరెంటును రెండు దఫాలుగా ఇస్తుండే. ట్రాన్స్ఫార్మర్లు కాలిపోవుడు. మోటార్లు పేలిపోతయ్. కరెంటు రాదు.. వచ్చినా పారిన మడే పారుతది తప్ప కింద మడి పారే పరిస్థితి లేకపోయేది.

**కోర్టుల్లో కేసులు పెట్టి అడ్డుకునే ప్రయత్నం చేసినా..**

'75 సంవత్సరాల్లో ఏ కాంగ్రెస్ సన్నాసి నాయకుడు చేయని ఆలోచన చేసి రూ.43-44వేల కోట్లతో ఇంటింటికి నల్లా పెట్టి భారతదేశ స్వాతంత్ర్యం అనంతరం ఓ ముఖ్యమంత్రి ఆలోచన చేసి నీళ్లిచ్చిన మాట వాస్తవం కాదా? హైదరాబాద్ బంజారాహిల్స్ దొరుకుతున్న నీళ్లు జడ్చర్లలో బంజారాతండాలో వస్తున్న మాట వాస్తవం కాదా? ఉద్దండాపూర్, కరివెన రిజర్వాయర్ 90శాతం పనులు పూర్తయిన మాట వాస్తవం కాదా? పాలమూరు - రంగారెడ్డి పథకాన్ని కాంగ్రెస్ పట్టించుకోకపోతే తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ఎన్ని కేసులు పెట్టినా, కోర్టులతో అడ్డుకునే ప్రయత్నం చేసినా బీజేపోళ్లు కృష్ణా జలాలు పంచకపోయినా వాయువేగంతో పూర్తి చేసుకుంటూ ఆగస్ట్, సెప్టెంబర్ నాటికి కరివెన, ఆ తర్వాత రెండు మూడు నెలలకు ఉద్దండాపూర్ నిండి జడ్చర్ల నియోజకవర్గం సస్యశ్యామలం అవుతుంది' అని ప్రకటించారు.



ఒకప్పుడు మహబూబ్ నగర్ అంటే మైగ్రేషన్ అని, ఇప్పుడు మహబూబ్నగర్ అంటే ఇరిగేషన్గా తయారైందన్నారు. హైదరాబాద్ మారింది వాస్తవం కాదా? 24 గంటల కరెంటు ఉండడం వాస్తవం కాదా..? ఈ తొమ్మిదేళ్లలో ఎక్కడి నుంచి ఎక్కడికి వచ్చాం..? అని కేటీఆర్ ప్రశ్నించారు. ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీ రావడం.. గతంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో 30శాతంగా ఉన్న ప్రసూతి.. ఇప్పుడు 60శాతానికి వచ్చిన మాట వాస్తవం కాదా? అన్నారు. రియల్ ఎస్టేట్ అప్పుడు ఎంత ఉంది? ఇప్పుడు ఎకరా ఎంత ఉందో తెల్వదా అని ప్రశ్నించారు. ప్రస్తుతం కేవలం స్కిల్ డెవలప్‌మెంట్‌నే దృష్టి సారించాలని కేటీఆర్ సూచించారు.

# 5 నెలల్లో అధికారంలోకి కాంగ్రెస్

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. నల్గొండ జిల్లా నక్కలగండిలో పీపుల్స్ పాదయాత్రలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. త్యాగాలకు సిద్ధమైన భూ నిర్వాసితుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ హయాంలో తెచ్చిన 2013 భూ నిర్వాసితుల చట్టంలో భూ నిర్వాసితులకు అన్ని సదుపాయాలు పొందు పర్చామన్నారు. రాష్ట్రం మొత్తం భూ నిర్వాసితుల సమస్యలు ఉన్నాయని, భూ నిర్వాసితుడు మేము తెలంగాణలో ఉన్నామా, పాకిస్థాన్‌లో ఉన్నామా అన్నాడంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నియంత పాలన సాగుతుందని అన్నారు. మరో 5 నెలల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుంది, కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌లు వారి తాత ముత్తాతలు కూడా ఆపలేరని నిప్పులు చెరిగారు. కేసీఆర్ ఆలోచన పోయిందా, మెదడు పోయిందా అర్థం కావడం లేదు, రెవెన్యూ చట్టం మొఘలుల పాలన నుండి రూపాంతరం చెందుతు వస్తుందన్నారు. భూ రికార్డులను భద్ర పరిచే రెవెన్యూ చట్టాన్ని చిన్నాభిన్నం చేశాడన్నారు. కేసీఆర్ ధరణి పేరుతో భూ కుంభకోణానికి పాలడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో పాలకులు గాడిదలు కాస్తున్నారా, కాంగ్రెస్ హయాంలో ఎస్ఎల్బీసీ సొరంగం పనులు చేపట్టి 30 కిలో మీటర్లు చేపడితే బీఆర్ఎస్ తొమ్మిదేళ్ళ పాలనలో 2,3 కిలోమీటర్లు తొవ్వారని అన్నారు. నల్గొండ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులపై సోయిలేని పాలకులు మనకు అవసరమా? అంటూ ప్రశ్నించారు. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే సొరంగం పనులు కనిపిస్తాయన్నారు. జగదీష్ రెడ్డి నల్గొండ జిల్లా మంత్రా దిష్టిబొమ్మనా, ఎందుకు కేసీఆర్‌ను నల్గొండ ప్రాజెక్టుల గురించి అడగడం లేదని తెలిపారు. రాష్ట్రం తెచ్చుకున్నది నీళ్లకోసం తొమ్మిదేళ్ళ పాలనలో నల్గొండ జిల్లాకు ఒక్క ఎకరానికైన నీరు ఇచ్చారా, ఏమి సాధించారని సాగునీటి ఉత్సవాలు? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. పాలకులు కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టుల వద్ద ఫోటోలు దిగుతున్నారని మండిపడ్డారు. సాగునీటి ఉత్సవాలు చేసుకోవడానికి మీకు ఏమి అర్హత ఉంది? అంటూ ప్రశ్నించారు. ఎంపీగా, ఎమ్మెల్సీగా, మండలి చైర్మన్ గా గుత్తా ఏమి తెచ్చాడు, ప్రగతి భవన్ మెట్లు ఎక్కడానికి, కేసీఆర్ ను కలవడానికి భయపడతారని సంచలన వ్యాఖ్యాలు చేశారు. కాంగ్రెస్ హయాంలో నల్గొండ జిల్లా నేతలు సీఎం పక్కన కూర్చుని ఇక్కడి సమస్యలు పరిష్కారం చేశేవారని, కానీ ఇప్పటి బీఆర్ఎస్ పాలకులు జిల్లా పరువు తీస్తున్నారని మండిపడ్డారు. నల్గొండ జిల్లాకు కాంగ్రెస్ ఏమి చేసింది, మీరు ఏమి చేసారో తేల్చుకుందాం రండి, నల్గొండ జిల్లా పర్యటనలో ఒక్కో రోజు మీది ఒక్కో కథ చెబుతా అంటూ సవాల్ విసిరారు.

## నాడు ఎండిపోయిన చెరువులు నేడు నిండుకుండల్లా చెరువులు

(మొదటిపేజీ తరువాయి)

సహపంక్తి భోజనాలు చేస్తారు. 'ఊరూరా చెరువుల పండుగ'ను పురస్కరించుకొని రాష్ట్ర మంత్రి తన్నీరు హరీశ్‌రావు ట్విటర్ వేదికగా స్పందిస్తూ.. నాడు ఎండి పోయిన చెరువులు.. నేడు నిండు కుండల్లా చెరువులు.. నాటి పాలకుల నిర్లక్ష్యంతో గొలుసుకట్టు వ్యవస్థ చిన్నాభిన్నం.. నేడు సీఎం కేసీఆర్ చేపట్టిన మిషన్ కాకతీయతో చెరువుల పునరుజ్జీవం.. అందుకే మన మిషన్ కాకతీయ దేశానికే ఆదర్శం.. అమృత్ సరోవర్గా దేశ వ్యాప్తంగా అమలవుతోంది.. తెలంగాణ ఆచరిస్తుంది.. దేశం అనుసరిస్తుంది'' అని ట్విటర్ వేదికగా చెరువుల పునర్వైభవాన్ని ప్రస్తావిస్తూ వీడియో పోస్టు చేశారు.

## కత్తితో దాడి.. ఆరుగురు చిన్నారులకు గాయాలు

పారిస్: ఫ్రాన్స్‌లో ఓ ఉన్మాది కత్తితో పిల్లలపై దాడి చేశాడు. మొత్తం ఏడు మంది గాయపడగా, దాంట్లో ఆరుగురు స్కూల్ పిల్లలే ఉన్నారు. ఆల్ప్స్ పర్వత శ్రేణుల్లోని అనెక్కీ అనే పట్టణంలో ఈ ఘటన జరిగింది. ఓ సరస్సు వద్ద ఉన్న పార్కులో మూడేళ్ల వయసున్న చిన్నారులు ఆడుకుంటున్న సమయంలో ఓ వ్యక్తి తన వద్ద ఉన్న కత్తితో వారిపై అటాక్ చేశాడు. ఉన్మాదిని అరెస్టు చేసినట్లు హోంశాఖ మంత్రి గెరాల్ డార్మనిన్ తెలిపారు. కనీసం ముగ్గురు బాధితులు పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. దాడి జరిగిన ప్రదేశానికి వెళ్తున్నట్లు ప్రధాని ఎలజబెత్ బోర్న్ పేర్కొన్నారు.

## కేటీఆర్.. ఇది కరెక్ట్ కాదు

(మొదటిపేజీ తరువాయి)

అడిగారు. నియోజకవర్గ ప్రజలే తన బలం, కుటుంబమని భావించి తాను పని చేస్తున్నానని సీతక్క పేర్కొన్నారు. ఏ పార్టీ వాళ్లు తన గడప తొక్కినా.. ఎవరు ఫోన్ చేసినా.. తాను అందరినీ ఒకేలా చూస్తున్నానన్నారు. ఎప్పుడు ప్రజల్లో తిరగనివాళ్లు.. ఇప్పుడు ఎన్నికలు వస్తుండటంతో, మీ అభ్యర్థులమనే రూపంలో కొంతమంది ప్రచారం చేస్తున్నారని చురకలంటించారు. గంగిరెద్దుల్లాగా ఎవరు వస్తున్నారనేది రాష్ట్ర ప్రజలకు తెలుసని కౌంటర్ వేశారు. ఏనాడూ జిల్లా పర్యటనలు పెట్టని సీఎం కేసీఆర్.. ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తుండటంతో పర్యటనలు పెట్టుకున్నారని వ్యాఖ్యానించారు. అవి మీకే తగులుతాయని.. మాకు తగలవని శాపం పెట్టారు. కాబట్టి.. కేటీఆర్ ఆ మాటని వెనక్కి తీసుకోవాలని, ఇది కరెక్ట్ కాదన్నారు. అవసరం కోసం ప్రజల్లోకి వచ్చి, మొఖం చూపించిపోయే వాళ్లను గెలిపించుకోవాలనే మీ కుట్రలు, కుతంత్రాలు.. ములుగు నియోజకవర్గ ప్రజలు సహించరన్నారు. బీఆర్ఎస్ నాయకులు తనని టార్గెట్ చేశారని, ఏ రకంగా ఇబ్బందులు పెట్టదలచుకున్నారో తాను ప్రశ్నిస్తున్నానని సీతక్క విరుచుకుపడ్డారు. తమని ఎవరెన్ని తిట్టినా.. వినతి పత్రాల్లో ములుగు నియోజకవర్గానికి తాము అడిగిన డిమాండ్లను పూర్తి చేయాలని అడుగుతున్నామన్నారు. గోదావరి జలాలు, ఏటూరునాగారాన్ని రెవిన్యూ డివిజన్, మంగపేట ప్రాంతంలో ఓ బీఈడీ కాలేజీ, పెసర కేంద్రంగా నర్సింగ్ కాలేజీ వంటి డిమాండ్లను పూర్తి చేయాలన్నారు. అలాగే.. ములుగులో ప్రకటించిన మెడికల్ కాలేజీని వెంటనే ప్రారంభించాలని, ట్రైబల్ యూనివర్సిటీ తరగతుల్ని త్వరగా ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాకు గతంలో ఇచ్చిన హామీల్ని వెంటనే నెరవేర్చాలన్నారు.

## సీఎం అపర భగీరథుడు

జనగామ, జూన్ 8, మనం ప్రతినిధి : కరువు ప్రాంతమైన తెలంగాణలో భారీ ప్రాజెక్టుల నిర్మాణం చేసి అడుగడుగున నీటి సవ్వడుల పరవాళ్ళతో జలకళగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని భారతదేశ ప్రజలు కేసీఆర్ పాలన కోసం ఎదురుచూస్తున్నారని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలల్లో భాగంగా జనగామ ఎన్ఎంఆర్ గార్డెన్‌లో ఫిష్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివద్ధి గ్రామీణ మంచి నీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, రోహిత్ సింగ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్దే సిద్దిలింగం, హాజరైయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాక ముందు రాష్ట్రంలో చెరువులు, కుంటల్లో నీరు లేక ఎండిపోయాయని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి అపర భగీరథుని లెక్క కాలేశ్వరం ప్రాజెక్టు, నిర్మాణం దేవాదుల పూడికతీత, చేక్ డ్యాంల నిర్మాణం ద్వారా రాష్ట్రంలోని అన్ని చెరువులలో కుంటలలో నీరు పుష్కలంగా చేరాయని తద్వారా గ్రౌండ్ వాటర్ విపరీతంగా పెరిగాయని రైతులకు నిరంతరం విద్యుత్ అందించి బోర్ల ద్వారా వ్యవసాయ పొలాలకు నీరు భూగర్భ జలాల్లో నీరు తరగని పరిస్థితి ఇప్పుడు ఉందన్నారు. మత్స్యశాఖ అభివద్ధి కోసం బెస్త, ముదిరాజ్లు ఆర్థికంగా ఎదగాలని వారి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి సుమారుగా 350 కోట్లతో చేప పిల్లల పంపిణీ, మొబైల్ వాహనాలు తదితర సంక్షేమ పథకాలు సమకూర్చారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా బెస్త, ముదిరాజు సొసైటీలు ఏర్పాటు చేశారన్నారు వాటి ద్వారా ప్రభుత్వం కల్పించే పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు వ్యాప్తంగా ఈరోజు చెరువుల పండుగ జరుపుకోవడం సంతోషంగా ఉందని గత 20 సంవత్సరాల క్రితం ఈ సాంప్రదాయాలను మన పూర్వీకులు నిర్వహించేవారని ఇప్పుడు ముఖ్యమంత్రి రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వ హించడం చాలా గొప్ప విషయం మన సాంస్కతి సాంప్రదాయాలను దేశం గర్వించే విధంగా చెరువుల వద్ద ఉన్న కట్ట మైసమ్మ, పండగలు నిర్వహిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే లిముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత అన్ని రంగాల్లో అభివద్ధి పథంలో రాష్ట్రం ముందుకు వెళుతుందని సాగునీరు ద్వారా చెరువులు కుంటలు జలకలతో నిండాయని తద్వారా చెరువులపై ఆధారపడిన అందరు బాగుండాలని ఉద్దేశంతో చెరువుల పండుగ నిర్వహించడం జరుగుతుందని చేపల తినడం ద్వారా ఆరోగ్యంగా ఫిట్‌గా ఉంటామని అన్నారు రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు పండుగ వాతావరణంలో చెరువుల పండుగ జరుపుకోవడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ లిసిహెచ్.శివలింగయ్యలి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో ఈరోజు చెరువుల పండుగను జరుపుకుంటున్నామని గతంలో ఎండాకాలం, వాన కాలంలో గ్రౌండ్ వాటర్ ఉండేవి కావని మిషన్ కాకతీయ, ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా చేపట్టిన వివిధ కార్యక్రమాలు వల్ల గ్రౌండ్ వాటర్ పెరిగాయన్నారు తెలంగాణ ప్రభుత్వం మత్యకారుల అభివద్ధి కోసం సొసైటీల ద్వారా రుణాల మంజూరు, చేప పిల్లల పంపిణీ, చేపల అమ్మకాలకు మొబైల్ వాహనాలు సదుపాయం, తదితర కార్యక్రమాలు చేపడుతూ వారిని ఆర్థికంగా అభివద్ధి చెందే విధంగా కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. అంతకుముందు ఫిష్ ఫెస్టివల్‌ను ప్రారంభించి అందులో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. మత్స్యశాఖ జిల్లా అధికారి బానోతు నాగులు, మత్స్యశాఖ సొసైటీల బుస్సా మల్లేశం, నీల గట్టయ్య, తదితరులు ఉన్నారు.

## ధరలు తగ్గనున్నాయి

న్యూఢిల్లీ, జూన్ 8 : ఆయిల్ కంపెనీలు గుడ్ న్యూస్ చెప్పేందుకు సిద్ధమవుతున్నాయి. ఏడాది కాలంలో స్థిరంగా ఉన్న పెట్రోల్, డీజిల్ రేట్లలో మళ్లీ మార్పులు రాబోతున్నాయి. ప్రస్తుతం ఉన్న ధరలను తగ్గించాలని ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. ఈ నిర్ణయంతో.. త్వరలోనే పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా తగ్గే అవకాశం ఉంది. దీనికి కారణం లేకపోలేదు.. కొన్నాళ్లుగా ఆయిల్ కంపెనీలు నష్టాల్లో ఉన్నాయి.. ఇప్పుడిప్పుడే లాభాల్లోకి వస్తున్నాయి. దీంతో ఇటీవల ప్రకటించిన త్రైమాసిక ఫలితాల్లో ఆయిల్ కంపెనీలు భారీ లాభాలు పొందాయి.. నష్టాలు భారీగా తగ్గినట్లు ప్రకటించాయి. దీంతో ఆయిల్ కంపెనీలకు వస్తున్న లాభాలను దృష్టిలో పెట్టుకుని.. పెట్రోల్, డీజిల్ రేట్లను తగ్గించాలని ఆలోచిస్తున్నాయి. ప్రస్తుతం హైదరాబాద్ లో లీటర్ పెట్రోల్ రూ. 109.66 పైసలుగా ఉంటే.. డీజిల్ లీటర్ రూ. 97. 82 పైసలుగా ఉంది. 2022, మే 22వ తేదీ నుంచి ఈ ధరల్లో మార్పు లేదు. అంతకు ముందు అయితే రోజువారీ మార్పులు జరుగుతూ ఉండేవి.. అంతర్జాతీయ చమురు ధరలకు అనుగుణంగా.. ప్రతిరోజూ పెట్రోల్, డీజిల్ ధరలు పెరగటం, తగ్గటం జరిగేది. క్రూడ్ ఆయిల్ ధరలు ఏడాది కాలంలో స్థిరంగా ఉన్నాయి.. అంతర్జాతీయ చమురు ధరలతో సంబంధం లేకుండా.. ఆయిల్ కంపెనీలు ధరలను స్థిరంగా ఉంచాయి. ఈ క్రమంలోనే ఆయిల్ కంపెనీలు భారీగా లాభాలు పొంది.. నష్టాలను పూడ్చుకు న్నాయి. ఇప్పుడు వస్తున్న లాభాలను.. ధరల తగ్గింపుతో వినియోగదారులకు బదిలీ చేయాలనే ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ప్రకటించటం విశేషం.. ఎప్పటి నుంచి ధరలు తగ్గిస్తారు అనేది మాత్రం ఇంకా క్లారిటీ ఇవ్వలేదు. ఏ తేదీ నుంచి అమలు చేస్తారు అనేది ప్రస్తుతం ఆసక్తిగా మారింది. పెట్రోల్, డీజిల్ ధరలు ఎంత తగ్గనున్నాయి అనేది రాబోయే మూడు, నాలుగు రోజుల్లో ఓ క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. మొత్తానికి అయితే పెట్రోల్, డీజిల్ రేట్లు తగ్గటం మాత్రం ఖాయంగా కనిపిస్తుంది.

## ఒడిశా రైలు దుర్ఘటనపై యూకే పార్లమెంట్ సంతాపం

లండన్, జూన్ 8 : ఒడిశా రైలు ప్రమాదంపై పలు దేశాలు సంతాపం తెలిపిన విషయం తెలిసిందే. అయితే తాజాగా యూకే పార్లమెంట్ ఒడిశా రైలు ప్రమాదంపై సంతాపం తెలిపింది. గత వారంలో జరిగిన ఒడిశా రైలు ప్రమాదంలో 288 మంది మరణించడం.. 1000 మంది వరకు గాయపడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తీవ్ర విషాద ఘటనపై ఓ పార్లమెంట్ సంతాపం వ్యక్తం చేసింది. గత వారం ఒడిశాలో మూడు రైళ్లు ఢీకొన్న ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయినందుకు భారతదేశానికి క్రాస్-పార్టీ సంతాపాన్ని తెలియజేయడానికి హౌస్ ఆఫ్ కామన్స్ ఒక తీర్మానం సమర్పించబడింది. లండన్లోని సౌతాల్‌కు చెందిన భారతీయ సంతతికి చెందిన ప్రతిపక్ష లేబర్ పార్టీ ఎంపీ వీరేంద్ర శర్మ సోమవారం ప్రవేశపెట్టిన ఎర్లీ డే మోషన్‌ను ఉత్తర ఇంగ్లాండ్లోని స్టాక్పోర్ట్కు చెందిన లేబర్ ఎంపీ నవేందు మిశ్రా కూడా సమర్థించారు. ఎంపిలకు ఒక కారణాన్ని ప్రచారం చేసే అవకాశాన్ని ఇస్తాయి మరియు ఒక నిర్దిష్ట సమస్యకు విస్తృత మద్దతును చూపడానికి తరచుగా ఉపయోగించబడతాయి. ఒడిషాలో జరిగిన రైలు ప్రమాదం దుర్ఘటన తరువాత ఒడిశా మరియు రిపబ్లిక్ ఆఫ్ ఇండియా ప్రజలకు ఈ సభ సంతాపాన్ని తెలియజేస్తున్నట్లు, రైల్వే కార్మికులు, అత్యవసర సేవలు మరియు ప్రాణాలను కాపాడటంలో మరియు అక్కడ ఉన్నవారి భద్రతను కాపాడటంలో ముందుగా స్పందించిన వారందరికీ యూకే పార్లమెంట్ నివాళులర్పించింది. 280 కంటే ఎక్కువ మంది మరణించారు మరియు దాదాపు 1,000 మంది గాయపడ్డారు, ప్రమాదంలో ఉన్న వారి కుటుంబాలు వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేసింది. గత వారం ఒడిశాలో జరిగిన రైలు ప్రమాదం వార్త తనకు చాలా బాధ కలిగించిందని మిశ్రా తెలిపారు. మరణించిన మరియు గాయపడిన వారి కుటుంబాలకు తన సంతాపం, సానుభూతి తెలుపుతున్నట్టు ఎంపీ తెలిపారు.

## నైరుతి వచ్చేసింది..

(మొదటిపేజీ తరువాయి)

ప్రవేశించే అవకాశం ఉందని చెబుతోంది. వారం తర్వాతే అంతటా వర్షాలు ఉంటాయని పేర్కొంది. ఈ ఏడాది దోబూచులాడిన రుతుపవనాలు.. ఆలస్యంగా ప్రవేశించాయి. దక్షిణ అరేబియా సముద్రం మీదుగా పడమట గాలులు కొనసాగుతున్నాయి. అంతకు ముందు పశ్చిమ గాలుల లోతులో పెరుగుదల, ఆగ్నేయ అరేబియా సముద్రం, లక్షద్వీప్, కేరళ తీర ప్రాంతాలపై మేఘావృతం ఉధృతం కావడం వంటి పరిణామాలు కనిపించాయి. తెలంగాణలో మూడురోజులపాటు అక్కడక్కడ ఉరుములు మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవొచ్చని తెలిపింది వాతావరణశాఖ. అయితే.. గురు, శుక్రవారాల్లో ఆదిలాబాద్, కొమరం భీం, మంచిర్యాల జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఏపీకి ఉపశమనం కాస్త ఆలస్యం కావొచ్చని అంచనా వేస్తోంది.

## సిఈఐఆర్ ద్వారా తిరిగి బాధితుడికి ఫోన్ అప్పగింత

- ఎస్ఐ భాస్కర్‌రెడ్డి



చేర్యాల, జూన్ 08, మనం న్యూస్ః చేర్యాల పట్టణానికి చెందిన తీగుళ్ల సత్యనారాయణ అనే వ్యక్తి తనకు చెందిన రెడ్‌మి ఫోన్‌ను మే 1వ తేదీన పోగొ ట్టుకున్నాడు. ఈ క్రమంలో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఇటీవల ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన సిఈఐఆర్ వెబ్‌సైట్ ఆధారంగా ఫోన్ ఐఎంఈఐ నెంబర్ ద్వారా గుర్తించినట్లు ఎస్ఐ భాస్కర్‌రెడ్డి తెలిపారు. కాగా పోగొట్టుకున్న ఫోన్‌ను గురువారం బాధితుడు భాస్కర్‌రెడ్డికి తిరిగి అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా ఫోన్ కోల్పోయినట్లయితే వెంటనే వారు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. తద్వారా ఫోన్ ఐఎంఈఐ నెంబర్ ద్వారా గుర్తించి అందించడం జరుగుతుందన్నారు.

## కబడ్డీ జట్టుకు జెర్సీలు అందించిన ఏఎంసి ఛైర్మన్



చేర్యాల, జూన్ 08, మనం న్యూస్ః చేర్యాల మండలానికి చెందిన కబడ్డీ క్రీడాకారులను ప్రోత్సహించడంలో భాగంగా వారికి జెర్సీలు అందించినట్లు మార్కెట్ కమిటీ ఛైర్మన్ సుంకరి మల్లేశం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేర్యాల ప్రాంతం నుండి ఎంతో మంది క్రీడాకారులు క్రీడల్లో రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిల్లో తమ ప్రతిభ కనబరిచారని, వారికి స్పోర్ట్స్ కోటాలో మంచి కళాశాలల్లో అడ్మిషన్‌లు పొందారన్నారు. కేరళ ప్రాంతంలోని యువత అందరూ క్రీడల్లో పాల్గొని మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఈటి రఫత్, క్రీడాకారులు పుల్లని వేణు, షేక్ అఖిల్, కోతి మధు, బసవగళ్ల కృష్ణవంశీ, సందీప్, శ్రీపాల్, సాయికుమార్, అమిత్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో కంటి వెలుగు విజయవంతం

- తొగుట వైద్యాధికారి రాధాకిషన్

తొగుట, జూన్ 8, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా పూర్తయినట్లు మండల వైద్యాధికారి డా. రాధాకిషన్ తెలిపారు. ఈ సందర్భంగా తొగుట మండలంలో జనవరి 19న ప్రారంభించిన కంటి వెలుగు కార్యక్రమం గురువారంతో మండలంలోని 22 గ్రామపంచాయతీల్లో విజయవంతంగా పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా మండలంలో 19089 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 3691 మందికి రీడింగ్ గ్లాస్‌లు అందించడం జరిగిందన్నారు. అలాగే దూరపు చూపు సమస్య గురించి 2819 మందికి అద్దాలు ఆర్డర్ పెట్టగా 2187 మందికి పంపిణీ చేయడం జరిగిందన్నారు. వారితోపాటు పలువురిని శస్త్రచికిత్సకు రిఫర్ చేయడం జరిగిందన్నారు. కంటివెలుగు కార్యక్రమానికి సహకరించిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



కొండపాక, జూన్ 08, మనం న్యూస్ః ద్విచక్ర వాహనంపై వెళ్తూ అదుపుతప్పి పడిపోవడంతో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన తిమ్మారెడ్డిపల్లి శివారులో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం ప్రజ్ఞాపూర్‌కు చెందిన పెరక రాజు సిద్దిపేట నుండి ప్రజ్ఞాపూర్ వైపు వెళ్తుండగా తిమ్మారెడ్డిపల్లి శివారులో వినాయక లా కాలేజీ సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోయింది. దీంతో వాహనంపై ఉన్న ఇద్దరు కుమారులతోపాటు రాజుకు గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులున సిద్దిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేశారు.

## తానేదార్‌పల్లి గ్రామంలో ఫీవర్ సర్వే



ములుగు, జూన్ 8, మనం న్యూస్ః ములుగు మండల పరిధిలోని తానేదార్‌పల్లి గ్రామంలో మండల వైద్యాధికారి డా. దీప్తి ఆధ్వర్యంలో 54 మందికి వైద్య పరీక్షలు, 8 మందికి టెస్టు నిర్వహించినట్లు తెలిపారు. కాగా ఎవరికి కూడా జ్వరం లక్షణాలు లేనట్లుగా గుర్తించినట్లు వైద్యురాలు తెలిపారు. గ్రామంలో డెంగ్యూ, మలేరియా రాకుండా తీసుకోవాల్సిన నివారణ పద్ధతుల గురించి ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పిస్తున్నామని తెఇపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మీన, వైద్య బృందం పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా చెరువుల పండుగ

- బోనాలు బతుకమ్మలతో మహిళల సందడి



తొగుట, జూన్ 8, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం నిర్వహించిన చెరువుల పండుగ కార్యక్రమాన్ని తొగుట మండలంలోని తొగుట, చందాపూర్, తుక్కాపూర్, జప్తిలింగారెడ్డిపల్లి, రాంపూర్, లింగంపేట, లింగాపూర్ తదితర గ్రామాల్లో ఘనంగా నిర్వహిం చారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా పండుగ వాతావరణం కనిపించింది. మహిళలు సాంప్రదాయ వస్త్రాలు ధరించి రంగు రంగులతో అలంకరించిన బతుకమ్మలు పేర్చి బోనాలను అలంకరించి గ్రామ దేవతలకు పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. చెరువుల పండుగకు తోడు మృగశిరకార్తె కూడా గురువారం కలిసిరావడంతో గ్రామ స్తులు చెరువుల వద్దకు వెళ్లి చేపలు పట్టి పలు రకాల వంటలు వండి అంతా కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపిడిఓ శ్రీనివాస్, సర్పంచ్‌లు బొడ్డు నర్సింలు, శ్యామల ఆంజనేయులు, చిక్కుడు చంద్రం, చిలివేరి జ్యోతి మల్లారెడ్డి, మంగ రేణుక నర్సింలు, రజిత శ్రీశైలం, మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, మాజీ అధ్యక్షులు చిలివేరి మల్లారెడ్డి, మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కంకణాల నర్సింలు, వార్డు సభ్యులు పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.





# చెరువులే పల్లె బతుకుకు ఆదరువు

- మిషన కాకతీయతో చెరువులకు పూర్వ వైభవం
- ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



బెజ్జంకి, జూన్ 08, మనం న్యూస్ః తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ఉద్యమ ఆకాంక్షలకు జీవం పోస్తూ మిషన్ కాకతీయ పథకానికి రూపకల్పన చేశారని, చెరువులే పల్లె బతుకులకు ఆదరువుగా నిలుస్తాయని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పేర్కొన్నారు. బెజ్జంకి మండల కేంద్రంలో ఊర చెరువు వద్ద దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చెరువుల పండుగకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ కాకతీయ ద్వారా చెరువుల్లో పూడికలు తీసి, చెరువుల్లో నీటి నిల్వ సామర్థ్యం పెంచుకోవడం జరిగిందన్నారు. కట్ట మైసమ్మ పూజలు, బోనాలు, బతుకమ్మలతో ప్రగతి నివేదిక ప్రదర్శన చేపట్టేందుకు సర్వం సిద్ధం చేశామని, ఏడాది కాలంలో పూర్తి స్థాయిలో నీరు నిల్వ ఉండడంతో చెరువులు నిండుతున్నాయన్నారు. నడి ఎండా కాలంలోనూ చెరువుల్లో నీరు నిల్వ ఉంటుందంటే దానికి కారణం సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న కార్యక్రమాల రూపకల్పనే అన్నారు.

## నాభిశిలా ప్రతిష్టా మహోత్సవానికి హాజరైన చిరుమర్తి లింగయ్య



చిట్యాల, జూన్ 8 (మనం న్యూస్) : నార్కట్ పల్లి మండలంలోని గోపలాయిపల్లి గ్రామంలో నాభిశిలా ప్రతిష్టా మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమాలను నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, స్థానిక ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే చిరుమర్తి



కేతేపల్లి, జూన్ 08,(మనం న్యూస్) : కేతేపల్లి మండలంలోని చీకటిగూడెం నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య.ఈ కార్యక్రమంలో స్థానిక జెడ్పీటిసి బొప్పని స్వర్ణలత, మార్కెట్ కమి టీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మారం వెంకట్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భూ వివాదంలో వ్యక్తిపై దాడి

- కో ఆప్షన్ సభ్యులు రహీమొద్దీన్ కుమారుడు దాడి చేశాడన్న బాధితుడు
- వారి భూమికి దారి ఇవ్వకపోవడం వల్లేనని బాధితుడి ఆవేదన



దౌల్తాబాద్, జూన్ 08, మనం న్యూస్ః జిల్లా కో ఆప్షన్ సభ్యు సయ్యద్ రహీమొద్దీన్ కుమారుడు సయ్యద్ ఖలీలుద్దీన్ తనపై తన అనుచరులతో కలిసి దాడి చేశాడని మండల కేంద్రానికి చెందిన పాపగాని ప్రవీణ్ గౌడ్ స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమాశంలో మాట్లాడారు. తనకు చెందిన వ్యవసాయ భూమి సర్వే నెంబర్ 900కు ఆనుకొని 119 సర్వే నెంబర్‌లో వ్యవసాయ భూమి సిద్దిపేట జిల్లా కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ రహీముద్దీన్ కుమారుడు ఖలీలుద్దీన్, మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు నర్ర రాజేందర్ మరికొంత మంది బిఆర్ఎస్ నాయకులతో కలిసి మూడు సంవత్సరాల క్రితం కొనుగోలు చేశారని, వారి భూమిలోకి మా వ్యవసాయ భూమి నుండి దారి ఇవ్వాలని గత మూడు సంవత్సరాల నుండి తీవ్ర ఇబ్బందులు పెడుతూ మా కుటుంబాన్ని మానసికంగా వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దారి ఇవ్వడానికి మేము ఒప్పుకోకపోవడంతో టిప్పన్ కట్టి రెవెన్యూ అధికారు అండదండలతో హద్దులు మా భూమిలోకి మార్చి దారి తీసుకోవడానికి యత్నించారని, ఇదేంటని మండల సర్వేయర్ సాయికృష్ణను ప్రశ్నిస్తుండగా కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ రహీముద్దీన్ కుమారుడు సయ్యద్ ఖలీల్ తన అనుచరులతో మూకుమ్మడి దాడి చేసి విచక్షణారహితంగా రాళ్లతో కొట్టారని తెలిపారు. ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని బాధితుడు పేర్కొన్నారు.

# బిటి రోడ్డు పనులు పరిశీలించిన నాయకులు





బెజ్జంకి, జూన్ 8, మనం న్యూస్ : బెజ్జంకి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి కిష్టాపూర్ వరకు రూ.3.50 కోట్లతో చేపట్టిన పనులను బిఆర్ఎస్ సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాకాల మహిపాల్‌రెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలను పట్టణాలకు ధీటుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లోని ప్రధాన రహదారుల్లో బిటి రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటుందన్నారు. కిష్టాపూర్ వరకు రూ.3.50 కోట్లతో బిటి రోడ్డు పనులు చేపట్టడం జరిగిందని, ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే ఇక్కడి ప్రాంత ప్రజలకు ప్రయాణం మరింత సులభతరం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు దుంబాల రాజా మహేందర్‌రెడ్డి, పాక్స్ వైస్ ఛైర్మన్ బండి రమేష్, ఏఎంసి మాజీ ఛైర్మన్ కచ్చు రాజయ్య, నాయకులు గుబిరె మల్లేశం, పాక్స్ డైరెక్టర్ దీటి బాల్‌నర్సు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు వంగల నరేష నాయకులు కల్లూరి రమేష్, కొరివి తిరుపతి, బోనగిరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజుల చెస్ పోటీలు



సూర్యాపేట టౌన్ జూన్ 08 మనం న్యూస్ః ఈనెల 10 నుండి 11వ తారీఖులు రెండు రోజుల పాటు పట్టణంలోని టిటిడి కళ్యాణ మండపంలో రాష్ట్ర సీనియర్ ఉమెన్ చెస్ పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు గండూరి కృపాకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా చెస్ పోటీలకు ఆసక్తి కలిగిన మహిళలు ఉదయం 10:00 గంటలలోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. పోటీలలో గెలుపొందిన నలుగురిని గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్‌లో నిర్వహించే నేషనల్ టోర్నమెంట్‌కు పంపించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని చెస్ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాలకు చరవాణి 8555008996, 9394753343 సంఖ్యలను సంప్రదించాలని కోరారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

- సర్పంచ్ గంట పద్మ వెంకట రమణారెడ్డి



రామగిరి, జూన్ 8 మనం న్యూస్ : గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని,గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం,దేశం అభి వృద్ధి చెందుతుందని సర్పంచ్ గంట పద్మ వెంకట రమణారెడ్డి అన్నారు. మండలంలోని కల్వచర్ల గ్రామంలో గురువారం నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి సర్పంచ్ భూమి పూజ చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ ఏళ్ల కిందట నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలు శిథిలావస్థకు చేరుకున్నందున ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో నూతన భవనాల నిర్మాణాలను ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం పేద ప్రజల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారాని, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అనేక నిధులు విడుదల చేస్తుందని తెలిపారు. గ్రామాభివృద్ధికి అన్ని వర్గాల ప్రజలు సమన్వయంతో సహకరించాలని కోరారు. ఇప్పటికే ప్రతి గ్రామానికి పారిశుద్ధ్య నిర్వహణకు ట్రాక్టర్, హరితహారం వంటి కార్యక్రమాలు చేపట్టి పరిశుభ్ర గ్రామాలుగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కొట్టె సందీప్,ఉపసర్పంచ్ వేము కనకయ్య,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్‌లు సైండ్ల సత్యనారాయణ, ఆసం తిరుపతి, వార్డ్ సభ్యులు బూరుగు సుమలత, చావ గణేష్, కన్నాల స్రవంతి, ఇరుగురాల కమల, ఒర్రే స్వరూప, బూస బాపన్న, కో ఆప్షన్ సభ్యులు సురభి జగన్మోహన్‌రావు, బొల్లవరం భాస్కర్‌రావు, ఒడితల శారధ, స్కూల్ హెచ్ఎం వనజ, తోట శంకర్, కుడిది వేణు, బిరుదు లక్ష్మణ్, బూస భ శ్యామ్, బూస జగన్, ఇరుగురాల సంతు, కారొబార్ కనకయ్య, శ్రావణ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి



సూర్యాపేట జూన్ 08 మనం ప్రతినిధిః జిల్లా ఆర్మడ్ రిజర్వు నందు పని చేస్తున్న 2009 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుళ్లు 9 మందికి హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతులు పొందారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యలయంలో ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ చేతులమీదుగా ఉత్తర్వులను అందజేసి, అభినందనలు తెలుపుతు శుభాకాంక్షలు తెలిపారు. పదోన్నతి పొందినవారిలో వెంకటేశ్వర్లు, రమేష్, ఆంజనేయులు, అంజిరెడ్డి, సీతరాములు, రాంబాబు, నరేష్, లింగనాయక్, నరేందర్‌లు పదోన్నతులు పొందారు. ఈ సందర్భంగా ఎస్పీ మాటాడుతూ.... విధీ నిర్వహణలో ప్రమోషన్ పొందటం అనేది ఉద్యోగులకు మరింత బాధ్యతను పెంచుతుందని అన్నా రు. అంచనాలకు అనుగుణంగా క్రమశిక్షణతో పని చేసి తోటి వారికి ఆదర్శంగా నిలువాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ సంక్షేమం అధ్యక్షుడు రాంచందర్‌గౌడ్, ఆర్మడ్ రిజర్వు అడ్మిన్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో చెరువుల పండుగ

- కట్ట మైసమ్మ కు భోనాలుగంగమ్మ తల్లికి పూజలు
- మత్స్యకారులతో వల విసిరిన ఎమ్మెల్యే

లింగాలఘణపురం, జూన్ 8, మనం న్యూస్ : పల్లెల్లో పరమలించిన శతాబ్ది ఉత్సవాల సందడి, గ్రామ గ్రామాన పండగ వైభవం బోనాలు బతకమ్మ ల కోలాటాల సందడి. డీజే మోతలతో దద్దరిల్లిన అవతర దినోత్సవ వేడుకలు అంబరాన్ని అంటాయి. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలోని చెరువుల పండుగను ఘనంగా జరుపుకున్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక గ్రామ గ్రామానికి గోదావరి జిల్లా రావడంతో మూడు కాలలల్లో వరి పంట పండించుకున్న రైతన్న





తోపాటు ప్రతి ఒక్కరికి జీవనోపాధి లభించడంతో గ్రామంలో చిన్న పెద్దన్న తేడా లేకుండా చెరువు గట్టున వెలసిన కట్ట మైసమ్మ తల్లికి. బోనాలు బతుకమ్మలు తీసుకురాగా మత్స్యకారులు గంగమ్మను తీసుకొని సంప్రదాయ పద్ధతిలో చెరువు గట్టుకు చేరుకొని పూజలు నిర్వహించి ముక్కులు ముక్కులు చెల్లించుకున్నారు. అమ్మ సన్నిధిలో మన భోజనాలు చేసి శతాబ్ది ఉత్సవాలు జరుపుకున్నారు. మత్స్యకారులు చెరువులో విన్యాసాలను ప్రదర్శించారు. నెల్లుట్ల గ్రామంలో సర్పంచ్ చిట్ల స్వరూప రాణి భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు మత్స్యకారులు భారీ ర్యాలీగా కట్ట మైసమ్మ గుడికి వెళుతుండగా



మండలంలోని కుందారం నుండి జనగామకు వెళ్తున్న ఎమ్మెల్యే రాజయ్య ర్యాలీలో పాల్గొని మత్స్యకారులతో కలిసి వలలను ప్రదర్శించారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాష్ట్ర అవతల దినోత్సవ 21 రోజుల వేడుకలను గ్రామ ప్రజాప్రతినిధులు పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు ఇబ్బందులు కలవకుండా అన్ని కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షురాలు ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి. జడ్పిటిసి వంశీధర్ రెడ్డి. వివిధ గ్రామాల సర్పంచ్. ఎంపిటిసిలు. అధికారులు పాల్గొన్నారు

## అందరి చూపు రాజనాల వైపు?

- కీలకం కానున్న రాజనాల నిర్ణయం



వరంగల్ టౌన్, జూన్ 8, మనం న్యూస్ : వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ప్రజల మనిషి ప్రజా నాయకుడు పేద బీదలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతూ కరోనా విపత్తు పరిస్థితులలో ప్రాణాలు లెక్క చేయకుండా మనోధైర్యం చెప్పి ఆర్థిక సహాయం చేసిన నేత, 34 సంవత్సరాలుగా అనుభవం ఉన్న రాజనాల శ్రీహరికి అన్ని పార్టీలు ఏదోరకంగా గాలం వేయాలని చూస్తున్నాయి. బిఆర్ఎస్ టికెట్ ఇవ్వని పక్షంలో కాంగ్రెస్, బిజెపి, ఇతర పార్టీల నాయకులు రాజనాలతో రహస్య సమావేశం చేస్తున్నట్లు సమాచారం. కానీ బిఆర్ఎస్ తూర్పు టికెట్ నాదే అని దీమతో ఉన్నారు. గతంలో తూర్పు నియోజకవర్గంలో 3 సార్లు కాంగ్రెస్ నాయకల గెలుపుకు 2 సార్లు, బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకు ప్రధాన భూమిక పోషించారు. తూర్పులో అన్ని వర్గాల సహకారంతో తూర్పు ప్రజల ఒత్తిడితో స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేయాలనే ఆలోచనలో ఉన్నారు.

## ఘనంగా శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి మాస కళ్యాణం





చిల్పూర్, జూన్ 8: మనం న్యూస్ : శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి మాస కల్యాణాన్ని గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణానికి స్థానిక భక్తులే కాకుండా పరిసర గ్రామాలకు చెందిన అనేకమంది భక్తులు అధిక సంఖ్యలో హాజరుకాగా ఆలయ కార్యనిర్వానాధికారి లక్ష్మీ ప్రసన్న, ఆలయ అభివద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దేవాలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపంలో ఆలయ ప్రధాన అర్చకులు రవీందర్ శర్మ, అర్చకులు సౌమ్యత్రి రంగాచార్యులు, కష్ణమాచార్యుల వేద మంత్రోచ్చారణ ల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. అంతేకాక ప్రత్యేక మోన్ని నిర్వహించారు కార్యక్రమానికి హాజరైన హైదరాబాద్ బోడుప్పల్ కు చెందిన దాస్యం లావణ్య , అనిల్ కుమార్, శరత్, చంద్రిక ల ఆధ్వర్యంలో మాస కళ్యాణానికి హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివద్ధి కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో అక్షరాభ్యాసం



చిల్పూర్, జూన్ 8: మనం న్యూస్ : అంగన్వాడీ కేంద్రాలలో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. చిల్పూర్, స్టేషన్ ఘన్పూర్ మండలాలలో అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలకు స్థానిక సిడిపిఓ ఫ్లోరెన్స్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన ప్రతి బిడ్డ ఐదు సంవత్సరాల నుండి ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించాలని ఆమె కోరారు. అందులో భాగంగానే అంగన్వాడి కేంద్రాలలో ప్రతి బిడ్డకు అక్షర అభ్యాసం పెట్టించే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. అంతేకాక అంగన్వాడి కేంద్రాలలో ఎల్కేజీ ,యూకేజీ విద్య నేర్పిస్తూ ఆయా పిల్లలకు ఆటపాటలతో సంసిద్ధులను చేయడం జరుగుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో అంగన్వాడి కేంద్రాల ఉపాధ్యాయులు మునిగాల రాణి, ప్రభ, స్వరూప ,లలిత ,మాధవి ,రాణి ,సునీత ,సరోజ, లిఖిత భవాని తదితరులు పాల్గొన్నారు

# చెరువులే మన రైతన్నలకు ఆదరువు

- చెరువులను కాపాడుకుందాం వ్యవసాయాన్ని రక్షించుకుందాం
- చెరువుల పండుగ కట్ట మైసమ్మకు బోనాలు
- తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు
- ఎంపీపీ జే అనిమిరెడ్డి

రాయపర్తి, జూన్ 8, మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురు వారం ఊరూరా చెరువుల పండుగ రాయపర్తి మండలం కేంద్రం తో పాటు మండలంలోని 39 గ్రామ పంచాయతీ ల లోని గ్రామల లో ఊరూరా చెరువుల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా రాయపర్తి గ్రామ పంచాయతీ కార్యాలయం





నుండి పెద్ద ఎత్తున మహిళలు కోలాటాలు, బోనాలు, బతుకమ్మ లతో ర్యాలీ గా మంచినీళ్ల చెరువు వద్దకు చేరుకొని అది పాడి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.కార్యక్రమన్ని స్థానిక సర్పంచ్గారే నర్సయ్యా అధ్యక్షతన ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఎండి నయీమ్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా మహిళా నాయకురాలు కాంచనపల్లి వనాజారాణి, స్థానిక ఎంపీటీసీ ఐత రాంచందర్ బిఆర్ఎస్ పార్టీ మండలం కార్యదర్శి తౌడిశెట్టి రామారావు, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులుముద్రబోయిన సుధాకర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి జి అశోక్, పార్టీ ముఖ్య నాయకులుబందెలా బాలరాజు, మాల్యాల నరసింహమూర్తి, అక్బర్, బండి లింగయ్య, మర్రి వెంకటేశం, మైస వెంకటేశం, పొగులకొండ వేణు, చందు మల్లేష్, కసరబోయిన రాజు, కసరబోయిన కుమార్, నాగుల రాంబాబు, పీరని వెంకన్న,గుడ్ల గురునాథం, గూగులోతు శ్రీను, యూత్ నాయకులు ఉబ్బని సింహాద్రి, ఐత సంపత్, ఉబ్బని మధు, ఐత రవి తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణ కాశీ కాలేశ్వరంలో ఘనంగా చెరువు పండుగ



కాలేశ్వరం, జూన్ 8, మనం న్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన కాలేశ్వరం గ్రామంలో చెరువు పండుగను అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ వసంత మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ నాయకులు, నీటిపారుదల శాఖ అధికారుల సమన్వయంతో ఘనంగా నిర్వహించారు. గురువారం నాడు నిర్వహించిన చెరువు పండుగ డప్పు చప్పుళ్ల నడుమ మహిళలు మంగళ హారతులు, బోనాలు బతుకమ్మలతో పండుగ వాతావరణం ఏర్పడింది. ఈ సంద ర్భంగా సర్పంచ్ వసంత మోహన్ రెడ్డి మాట్లాడుతూ తెలం గాణ ఏర్పడక ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో చెరువులను పట్టించుకున్న నాథుడే లేడని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పడి కేసీఆర్ ముఖ్యమంత్రి పదవి చేపట్టినప్పటి నుండి తెలం గాణలోని గ్రామ ఊర చెరువులు మిషన్ కాకతీయ పథకం ద్వారా నిండుకుండలా మారాయని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో సంబంధిత శాఖ అధికారులు, మహిళలు, గ్రామ స్తులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

# చెరువుల పండుగతో ముదిరాజుల్లో ఉత్తేజం

- ప్రతి ఎకరాకు నీరు అందించిన ఘనత కెసిఆర్

స్టేషన్ఘన్పూర్, జూన్ 8, మనం న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన దశాబ్ది ఉత్సవాలలో భాగంగా స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలో ఊరురా చెరువుల కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తాటికొండ రాజయ్య ప్రారంభించారు. డివిజన్ కేంద్రంలోని చెరువు కట్ట వద్ద ఆయన కార్యక్రమాల్ని నిర్వహించారు అనంతరం జరిగిన సమావేశానికి స్థానిక సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ తాటికొండ రాజయ్య మాట్లాడుతూ ఈరోజు నియోజకవర్గంలో ప్రతి చెరువును నింపిన ఘనత నాకే దక్కినదని ప్రతి ఎకరాకు నీరు అందించిన ఘనత మహారాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్కు దక్కినదని ఇక ఎవరు ఎన్ని కుట్రలో కుతంత్రాలు పండిన తప్పకుండా ఇలానే ఉన్న రోజులలో తెలంగాణ ప్రభుత్వాన్ని మరోసారి గెలిచి తీరుతామని ఆయన అన్నారు ఈరోజు ముదిరాజుల కళ్ళల్లో సంతోషాన్ని వెలుగులు చూస్తున్నామని కుర్ర మట్ట నుండి 20 కిలోల చాప వరకు చెరువులలో వారు పడుతున్నారని కుటుంబాలలో వెలుగులు నింపారని వారు గుర్తు చేశారు స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గం కేంద్రంలో గతంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉండేదని టెల్లలో టీ తాగితేనే మంచినీరు ఇచ్చేవారని పెళ్లిళ్లు చేయాలన్నా నీళ్లు ఇవ్వని ఎద్దేవా చేసేవారని ఆయన గుర్తు చేశారు



అలాంటి కష్టాల నుండి ఎదుర్కొని ఈరోజు తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటికి మీరు ప్రతి ఎకరాకు నీరు ప్రతి చెరువును నింపిన ఘనత దక్కినదని అన్నారు రానున్న రోజులలో ప్రభుత్వానికి అండదండలుగా ఉండాలని వారు కోరారు. డాక్టర్ తాటికొండ రాజయ్యకు ముదిరాజుల సంఘ ఆధ్వర్యంలో చేపలను బహుమతిగా అందించారు. సమావేశంలో ఆర్డీవో కష్ణవేణి. తాసిల్దార్ ఫూల్ సింగ్ చౌహాన్. జడ్పిటిసి మారపాక రవి ఎంపీపీ రేఖ గట్టయ్య ఎంపీటీసీలు గన్ను నరసింహులు రాజు దయాకర్ మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు లింగన్న. లతోపాటు మహిళా నాయకులు ముదిరాజ్ సంఘం నాయకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఘనంగా చెరువుల పండుగ



నర్మెట్ట, జూన్ 8, మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను మండలంలో ఘనంగా నిర్వహిస్తున్నారు ప్రజా ప్రతినిధులు అధికారుల ఆధ్వర్యంలో గురువారం ప్రజలు బతుకమ్మలు బోనాలతో చెరువుల పండుగను ఘనంగా నిర్వహించు కున్నాడు గ్రామాలలోని చెరువుకుంటల కట్ట మైసమ్మల వద్ద జీవాల ను బలి చేసి బోనాలను సమర్పించి భోజనాలు చేసి బతుక మ్మలను ఆడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, జెడ్పిటిసి మాలోత్ శ్రీనివాస్, సీఐ పార్టీ నాగబాబు, తహసిల్దార్ పార్లర్ శ్రీనివాస్, ఎంపీడీవో కార్యాలయం ఎస్సై జి అనిల్ కుమార్, ప్రత్యేక అధికారి వెంకన్న, వైస్ ఎంపీపీ మంకి రెడ్డి, మండల వైద్యా ధికారి కిషోర్, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామాల ప్రత్యేక అధికా రులు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు, ఆశాలు, అంగన్వా డీలు, మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు

## రైతులకు లేగ దూడల పంపిణీ



నెక్కొండ, జూన్ 8, మనం న్యూస్ : మండలంలోని పిట కాలుబోడుతండా గ్రామంలో పలువురు రైతులకు తెలంగాణ గోశాల ఫెడరేషన్ ఆధ్వర్యంలో లేగ దూడలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు మహేష్ అగర్వాల్ ఈ సందర్భంగా రైతులకు దూడలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వివిధ పార్టీ నాయకులు గోరక్షకులకు ఎమ్మెల్యే, ఎంపీ సీట్లను కేటాయించాలని అన్నారు. గో ఆధారిత వ్యవసాయం చేసినట్లయితే రైతులు అత్యధిక లాభాలను పొందవచ్చని అన్నారు. రైతులు పశుసంపదను కాపాడుకోవాలని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం గవర్నర్ కోటా నుండి గో రక్షకులకు ఎమ్మెల్సీ పదవిని ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ ఉపసర్పంచ్ వీరన్న, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### బిజెపికి పేరు వస్తుందనే రైల్వే పిఓహెచ్ పూర్తి స్థాయి

# భూమి కేటాయించడం లేదు

- కెసిఆర్ ఉన్న పరిశ్రమలు తీసేసి ఆ భూములను బిఆర్ఎస్ నాయకులకు కట్టబేడుతున్నాడు
- కాజీపేట అభివద్ధి పట్ల నిజంగా చిత్తశుద్ది ఉంటే 10.17 ఎకరాల భూమిని వెంటనే కేటాయించాలి
- 7000 మందికి ఉపాధి కల్పించే ప్రాజెక్టుపై నిర్లక్ష్యం ఎందుకు
- కాజీపేట రైల్వే అభివద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది
- బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ

కాజీపేట, జూన్ 8, మనం న్యూస్ : కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర అభివద్ధికి సహకరిస్తు ప్రాజెక్టులను కేటాయిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం భూములు కేటాయించడంలో విఫలమవుతుందని,ఇక్కడ ఉన్న పరిశ్రమలను కూడా మూసివేసి ఆ భూమిని బిఆర్ఎస్ నాయకులకు కట్టబెడుతున్నారని బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ విమర్శించారు. కాజీపేట మండలం అయోధ్యపురం గ్రామంలో నిర్మిస్తున్న పిఓహెచ్ పనులను స్థానిక బిజెపి నాయకులతో కలిసి గురువారం పరిశీలించారు. ప్రాజెక్టు కోసం జరుగు తున్న పనుల గురుంచి రైల్వే అధికా రులతో చర్చిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ బిజెపి ప్రభుత్వం ప్రజాక్షేమం కోసం చిత్తశుద్ధిగా కషి చేస్తూ అనేక ప్రాజెక్టులను తెలంగాణకు కేటాయిం చిన, పూర్తిస్థాయి భూములు కేటాయించకుండా ఆలస్యం చేస్తున్నారని అన్నారు. ఆలస్యమై ప్రాజెక్టులు వేరే రాష్ట్రానికి వెడలిపోతే ప్రాజెక్టు కోసం కేటాయించిన భూములను టిఆర్ఎస్ నాయకులకు కేటాయి స్తున్నారని ఆమె తెలిపారు. హంటర్ రోడ్ లోని ఆర్టీసీ పరిశ్రమను మూసివేసి టిఆర్ఎస్ ప్రజా ప్రతినిధికి నామమాత్రపు రుసుముతో లీజుకి ఇచ్చిన విధంగా రైల్వే ప్రాజెక్టుకు ఆలస్యంగా భూములు ఇవ్వడంతో కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును రద్దు చేస్తే ఈ భూములను టిఆర్ఎస్ నాయకులకు కేటాయించవచ్చని, కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును రద్దు చేసినదని ప్రజలలో బిజెపిపై దురభిప్రాయం కల్పించవచ్చని ఒక దుర్బుద్ధితో మిగిలిన 10 ఎకరాల 17 గుంటలను కేటాయించడం లేదని ఆమె తెలిపారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా 7000 మందికి ఉద్యోగ భద్రత కల్పించే ప్రాజెక్టు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తుందని ఆమె ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం కాజీపేట అభివద్ధికి కట్టుబడి ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు చిర్ర నర్సింగ్ గౌడ్, జిల్లా నాయకులు గుంటి కుమార స్వామి, చాంద్ పాషా, భగవాన్ ఉపాధ్యాయ, గందసిరి శ్రీకాంత్, అరణ్య రెడ్డి, పెసరు తిలక్, కమల్, ఐనోష్, సుంచు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## బిసి కులాల మధ్య చిచ్చుకు బిఆర్ఎస్ కుట్రలు

- లక్ష రూపాయల రుణాలను బహిష్కరించి, బిసి బంధు కోసం ఐక్యంగా పోరాడాలి
- జిల్లా కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్



కరీంనగర్, జూన్ 8 (మనం న్యూస్): బిసి కులాలకు లక్ష రూపాయల రుణ సహాయమని పేర్కొంటూ బిఆర్ఎస్ ప్రభుత్వం బిసి కులాల మధ్య చిచ్చుపెట్టే కుట్రలకు తెరలేపిందని జిల్లా కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్ ఆరోపించారు. గత తొమ్మిది సంవత్సరాల్లో బిసి రుణాల కోసం 9లక్షల మంది దరఖాస్తు చేసుకుంటే ఇప్పటివరకు కేవలం 40వేలమందికి మాత్రమే 50వేల చొప్పున అందించి చేతులు దులుపుకున్న రాష్ట్ర ప్రభుత్వం, ఇప్పుడు ముఖ్యమంత్రి చేతులమీదుగా మరో దగా కార్యక్రమానికి శ్రీకారం చుడుతోందన్నారు. గురువారం స్థానిక ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2017-18, 2018-19 ఆర్థిక సంవత్సారల్లో వెయ్యి కోట్ల రూపాయల నిధులు కేటాయించి, కేవలం 351 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేసారన్నారు. 2019-20 లో 5 కోట్లు మాత్రమే ఖర్చు చేసారని, 2021-23 కోసం 1300 కోట్లు కేటాయించినా ఒక్క రూపాయి ఖర్చు చేయని అసమర్ధ రాష్ట్ర ప్రభుత్వమని విమర్శించారు. బిసి ఫెడరేషన్లకి ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా మళ్లీ ఇప్పుడు ఎన్నికల కోసం కొత్త బిచ్చగాడి వేషంలో బిసిలను మోసం చేసేందుకు వస్తున్నారన్నారు. రాష్ట్రంలో 112 బిసి కులాలుంటే, కేవలం 15కులాలకు మాత్రమే రుణాలందిస్తామని ఆదేశాలు జారీ చేసి, మిగతా బిసి కులాలని ఏం చేస్తారో ముఖ్యమంత్రి కెసిఆర్, బిసి సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్‌లు నోరు విప్పాలని ఆంజనేయులు గౌడ్ డిమాండ్ చేశారు. బిసి కులాల మధ్య చిచ్చు పెట్టడానికే వారు దుష్ట ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. కేవలం 15 రోజుల వ్యవధిలో బిసి కుల పత్రంతో పాటు ఆదాయ ధృవీకరణ పత్రం పొందడం, ఎలా సాధ్యం అవుతుందో తెలియక బిసి బిడ్డలు తల పట్టుకుంటున్నారని విచారం వ్యక్తం చేసారు. బిసి లకు బిసి బంధు ఇవ్వకుండా కేవలం లక్ష రూపాయల రుణం ఇస్తామని చేసిన ముఖ్యమంత్రి ప్రకటనతో బిసిలకు జరుగుతున్న అన్యాయంపై మంత్రి గంగుల మౌనం వహించడం సిగ్గు చేటని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సెల్ వైస్ ప్రెసిడెంట్ సాయిరి దేవయ్య, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి రామిడి రాజిరెడ్డి, బిసి సెల్ జిల్లా అధికార ప్రతినిధులు కడారి రాజేశం, వరహాల చారి, పాంద్రాల లింగమూర్తి, సుదగోని తిరుపతి గౌడ్, గోల్లేనా కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజీ మార్గమే రాజమార్గం

- ఈనెల 10న ప్రపంచ లోక్ అదాలత్ నిర్వహణ
- జిల్లా ప్రిన్సిపాల్ సేషన్ జడ్జీ హేమంత్‌కుమార్



పెద్దపల్లి, జూన్ 8(మనం ప్రతినిధి) : రాజీ మార్గమే రాజమార్గమని, కక్షి దారులు రాజీమార్గంలో సమస్యలను పరిష్కరించుకోనేందుకు ఈనెల నేషనల్ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రిన్సిపాల్ సేషన్ జడ్జీ హేమంత్‌కుమార్ అన్నారు. పూర్వ మానవ సంబంధాలను మెరుగు పరిచేందుకు న్యాయస్థానాలు లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ప్రతి కక్షిదారులు ఈఅవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. నేషనల్ అదాలత్‌లను జిల్లాలోని ప్రతి కోర్టు ఆవరణలో ఉద యం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. సమాజంలో మంచి, చెడు రెండు ఉంటాయని వాటిలో మంచిని మాత్రమే స్వీకరించాలని అన్నారు. ప్రతి సమస్య పరిష్కారం కోసం కింది కోర్టు నుంచి పైకోర్టులకు కక్షిదారుల కోరిక మేరకు న్యాయ వాదులు వాదనలు సాగిస్తారని, దీనివలన సమయం, డబ్బు వృధా అవుతు ందని గ్రహించాలని అన్నారు. కోర్టు అధికారులు నిర్వహిస్తున్న నేషనల్ లోక్ అదాలత్ ద్వారా రాజీ మార్గంలో సమస్యల పరిష్కారం చేసుకో వాలని, కక్షలు లేని మానవ సంబంధాలు పెంపొందించుకోవాలని జిల్లా ప్రిన్సిపాల్ సేషన్ జడ్జీ హేమంత్‌కుమార్ సూచించారు.

## నియోజకవర్గంలో సంక్షేమ సంబురాల నిర్వహణ

- జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ

పెద్దపల్లి, జూన్8 (మనం ప్రతినిధి) : రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జిల్లాలోని మూడు నియోజకవర్గ కేంద్రాలలో సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జూన్ 9న శుక్రవారం సంక్షేమ సంబురాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గంలో నందన గార్డెన్, రామగుండంలో సింగరేణి కమ్యూనిటీ హాల్, మంథనిలో ఎస్.ఎల్.బీ ఫంక్షన్ హాల్‌లో సంక్షేమ సంబురాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి నియోజ కవర్గంలో నందన గార్డెన్‌లో నిర్వహించు కార్యక్రమంలో శాసన మండలి ప్రభుత్వ చీఫ్‌విఫ్ భానుప్రసాద్‌రావు పాల్గొంటారని తెలిపారు. సంక్షేమ సంబురాల కార్యక్రమంలో భాగంగా రెండవ విడత గొర్రెల పంపి ణీ, బీసీ కల, వృత్తులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం కార్యక్రమాన్ని అవకాశం ఉన్న చోట ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభిస్తారని, సంక్షేమ కార్యక్రమాల ద్వారా పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరుస్తున్న విధానాన్ని వివరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆప్రకటనలో తెలిపారు.

## ఘనంగా ఊరూరా చెరువుల పండుగ

- పెద్దపల్లి ఎంపీపీ బండారి స్రవంతి

పెద్దపల్లి, జూన్ 8 (మనం ప్రతినిధి) : దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఊరూరా చెరువుల పండుగ జరుపుకోవడం ఆనందంగా ఉందని పెద్దపల్లి ఎంపీపీ బండారి స్రవంతి అన్నారు. మండలంలోని గొరెడ్డిపేట, నిట్టూరు, బోంపల్లి, అప్పన్నపేట గ్రామాలలో గురువారం తెలంగాన దశాబ్ది ఉత్సవాలలో భాగంగా చెరువుల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మ ఆటలు, బోనాలతో ప్రదాన కూడళ్లలో నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ చెరువులు నిండు కుండలుగా తలపించాయని, దీంతో పాడిపంటలు సంవృద్ధిగా పంటలు పండ తాయని అన్నారు. సీఎంకేసీఆర్ ప్రవేశ పెట్టిన పథకాల ద్వారా గ్రామాల అభివృద్ధి జరిగిందని అన్నారు. ఈకార్యక్రమంలో ఆయాగ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ సంక్షేమ
# ఫలాలు అందని ఇల్లు లేదు

- కేంద్రం చెరువుల మరమ్మత్తు పథకం విఫలం
- చెరువుల పండగలో ఎమ్మెల్సీ కవిత





ఎడపల్లి, జూన్ 8 (మనం న్యూస్): తెలంగాణలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందని ఇల్లే లేదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ఏం చేశారని సంబరాలు జరుపుకుంటున్నారు అని ప్రశ్నిస్తున్న కాంగ్రెస్ నేతలు ఇంటింటికి తిరిగి ఫలాలు ఎలా అందుతున్నాయో చూడాలని సవాల్ విసిరారు. మంచి పనులు చేయడంలో దేశానికి తెలంగాణ ఉదాహరణగా నిలిచిందని తెలిపారు. మిషన్ కాకతీయ పథకాన్ని కాపీ కొట్టిన కేంద్ర ప్రభుత్వం అమృత్ సరోవర్ పేరిట అమలు చేస్తున్న కార్య క్రమం విఫలమైందని, ఆ కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడం కారణంగా దేశంలో చెరువులు బాగవ్వడం లేదని విమర్శించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవంలో భాగంగా నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గంలోని ఎడపల్లి లో జరిగిన చెరువుల పండుగ లో స్థానిక ఎమ్మెల్యే షకీల్ తో కలిసి కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెరువులను బాగు చేయాలన్నదానికి వెనుక కారణమేంటన్నది ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడకముందు 75 ఏళ్ల క్రితం చెరువులు నిండుకుండలా ఉండేవని, ప్రజల జీవితమంతా చెరువు చుట్టే ఉండేదని గుర్తు చేశారు. చెరువు బాగుంటే ఊరుఊరంతా చెరువుపై ఆధారపడి బ్రతికే పరిస్థితి అని తెలిపారు. ప్రపంచంలో ఏ దేశంలో అయినా చెరువు, నది ఉంటే ఆ సంస్క ృతి, జనజీవితం వాటిపై ఆధారపడి ఉంటాయని స్పష్టం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా రూ. 5 వేల కోట్ల వ్యయంతో 47 వేల చెరువులను మరమ్మత్తు చేసుకున్నామని చెప్పారు. కాకతీయులు నిర్మించిన గొలుసుకట్టు చెరువులను రక్షించాలన్నది ప్రభుత్వ ఉద్ధేశమని, అవి ఎప్పటికీ ఎండిపోవద్దన్నది సీఎం కేసీఆర్ లక్ష్యమన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కింద దాదాపు 20 వేల చెరువులను నింపుతున్నామని, కాబట్టి ఎండకాలంలోనూ రాష్ట్రంలో చెరువుల ఎండిపోవడం లేదని స్పష్టం చేశారు. ఉమ్మడి పాలనలో తెలంగాణలో ప్రాంతంలోని నీటి వనరులను కొల్లగొట్టారని చెప్పారు. దాని వల్ల మనం ఆగమైనందునే ఇవాళ చెరువులను మంచిగ చేసుకుంటున్నామన్నారు. చెరువు మంచిగయ్యి పంటలు పండడం మొదలైతే ఊరుఊరంతా బాగుంటుందని స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ రైతాంగంపై అధికంగా దృష్టి సారించారని తెలిపారు. చెరువులు బాగుచేసు కున్న తర్వాత రాష్ట్ర ప్రభుత్వం వాటిల్లో చేప పిల్లలను వేస్తున్నదని, దాంతో రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల మందికి ఉపాధి లభిస్తోందని వివరించారు. ఏదైనా ఒక్క మంచిపని జరిగితే దాని ఫలితాలు ప్రత ఒక్కరికి అందు తాయన్నారు. 10 సంవత్సరాల క్రితం సాగునీటి శాఖ మంత్రిగా ఉన్న సుదర్శన్ రెడ్డి కనీసం ఆయన సొంత గ్రామంలో కూడా 30 మందికి పెన్షన్ ఇప్పించుకోలేదని ఆరోపించారు. పెన్షన్ వస్తున్న ఎవరైనా మరణిస్తేనే ఆ స్థానంలో కొత్త వాళ్లకు పెన్షన్ ను మంజూరు చేసేవారని తెలిపారు. అటువ ంటి పరిస్థితిలో దుఖంతో మనం తెలంగాణను తెచ్చుకున్నామన్నారు. కానీ ఈ రోజు ఊరిలో ఎంత మంది దరఖాస్తు చేస్తే అంత మందికి పెన్షన్ వస్తో ందని, బీడీ కార్మికులకు కటాఫ్ డేట్ ను సడలించి మరీ పెన్షన్ ఇచ్చామని ఆమె తెలిపారు. కాంగ్రెస్ నాయకుడు మహేశ్ కుమార్ గౌడ్ లొల్లి చేస్తుండని ఆ పార్టీ వాళ్లు చిన్న పదవి ఇచ్చారు. పదవి ఇచ్చిన తర్వాత లొల్లి ఇంకొంచెం ఎక్కువ చేస్తున్నాడు. ఏం చేశారని సంబరాలు చేసుకుంటున్నారని ఆయన మనల్ని ప్రశ్నిస్తున్నారు. మహేశ్ కుమార్ గౌడ్ అన్నా... ఒక్కసారి ఎడపల్లి వచ్చి చూడు అన్న. పెన్షన్లు, కేసీఆర్ కిట్ లు ఎన్ని ఇచ్చామో చూడు. అందుకే సంబరాలు చేసుకుంటున్నాం అని మహేశ్ గౌడ్ కు కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు, పథకాలను అన్ని రాష్ట్రాలు కాపీ కొడుతున్నాయని తెలిపారు. చెరువుల మరమ్మత్తు కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం కాపీ కొట్టిందని, అమృత్ సరోవర్ పేరిట దేశమంతా బీజేపీ ప్రభుత్వం కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని చెప్పారు. ఈ కార్యక్రమం లో జెడ్పీ చైర్మన్ విఠల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మండుటెండల్లోనూ నీటితో కళకళలాడుతున్న చెరువులు

- వ్యవసాయ రంగంతో పాటు సంబంధ వర్గాల వారికి చెరువు వల్ల ప్రయోజనం
- జిల్లా కలెక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ
- బతుకమ్మ,బోనాలతో పూర్వ చెరువుల పండగకు కలెక్టర్ కు ఘన స్వాగతం
- గర్రెపల్లి గ్రామంలో నిర్వహించిన ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



సుల్తానాబాద్, జూన్ 8 మనం న్యూస్ : మండుటెండల్లోనూ జిల్లాలో చెరువులు నీటితో కళకళలాడం సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలో నిర్వహించిన ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ,అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ కాళేశ్వరం ఈఎన్‌సి నల్లా వెంకటేశ్వర్లు తో కలిసి పాల్గొన్నారు.ఊరూరా చెరువుల పండుగకు విచ్చేసిన జిల్లా కలెక్టర్ గ్రామస్థులు బోనాలు,బతుకమ్మలతో ఘనంగా స్వాగతం పలికారు. గ్రామస్థులతో కలిసి కలెక్టర్ బతుకమ్మ ఆడి వారిలో ఉత్సాహాన్ని నింపారు. జిల్లా కలెక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ మాట్లాడుతూ,గ్రామంలో చెరువు బాగుంటే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బోలపేతం అవుతుందని,రైతులతో పాటు సంబంధ వర్గాల వారికి చెరువుల వల్ల ఉపయోగం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర అవతరణ జరిగి తొమ్మిది సంవత్సరాలు ముగిసినందున 21 రోజులపాటు ప్రత్యేక రాష్ట్రంలో సాధించిన ఘనతలు,విజయాలను చాటి చెప్పేందుకు వేడుక లు ఘనంగా నిర్వహిస్తున్నామని,శుక్రవారం ఊరూరా చెరువుల పండగ వేడుక జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో చిన్న నీటి పారుదలపై ప్రత్యేక దృష్టి సీఎం కేసీఆర్ మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పూడిక తీశారని,భారీ ప్రాజెక్టు నిర్మాణంతో వాటిని చెరువులకు అనుసంధానం చేయడం ఫలితంగా వేసవికాలంలోనూ చెరువులు నీటితో కళకళ లాడుతున్నాయని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో చెరువులు బాగుపడటంతో రైతులు ప్రతి సంవత్సరం రెండు పంటలు సాగు చేసుకుం టున్నారని, మత్స్యకార సంఘాల వారు సైతం లబ్ధిపొందు తున్నారని,మత్స్య సంపద గణనీయంగా పెరిగిందని,జిల్లాలోని 266 గ్రామాలలో ఘనంగా ఊరూరా చెరువుల పండగ కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కాళేశ్వరం ఈఎన్‌సీ నల్లా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పెద్ద ఎత్తున చెరువుల పండుగను ఘనంగా నిర్వహి ంచుకుంటున్నామని, ప్రత్యేక రాష్ట్రంలో భారీ ప్రాజెక్టుల నిర్మాణంలో పాటు చిన్న నీటిపారుదల రంగంలో మిషన్ కాకతీయ ద్వారా బలోపేతం చేయడం వల్ల రైతులకు,గ్రామప్రజలకు లబ్ధిచేకూరిందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో కలెక్టర్ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల వేడుకలు ఘనంగా జరుగుతున్నాయని,ప్రజలు ఉత్సాహవంతంగా పాల్గొంటూ వే డుకలను విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలాజీరావు,గ్రామ సర్పంచ్ వి.సుజాత, ఎంపిటిసి పులి అనూష, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్, జిల్లా ఉపాధి అధికారి వై.తిరు పతిరావు, ఎంపీడీవో శశికళ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత మందులు విక్రయిస్తే కఠిన చర్యలు



కొండపాక, జూన్ 8, మనం న్యూస్ : ప్రభుత్వం నిషేధించిన పురుగుల మందులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కుకునూరుపల్లి ఎస్ఐ పుష్పరాజ్ అన్నారు. మండల పరిధిలోని గ్రామాల్లో సీడ్స్ అండ్ ఫర్టిలైజర్ షాపులను గురువారం తనిఖీ చేశారు. ప్రభుత్వం నిషేధించిన క్రిమిసంహారక మందులను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## చిన్న ఓదాలలో ఘనంగా రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు



మంథని, జూన్ 8 మనం న్యూస్ : మంథని మండలంలోని చిన్న ఓదాల గ్రామంలో సర్పంచ్ ఎడ్ల పద్మ బాపు ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది వేడుకలలో భాగంగా ఊరూరా చెరువుల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బతుకమ్మలతో,బోనాలతో ఊరేగింపుగా ఆటపాటలతో సంతోషంగా దశాబ్ది వేడుకలను నిర్వహించారు. మూర్గశీల పండుగ సందర్భంగా భాగంగా చిన్న ఓదాల మత్స్యకారులు తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది వేడుకల్లో పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్,ఫీల్డ్ అసిస్టెంట్ పల్లె స్వప్న,వార్డు సభ్యులు,కటుకు రమాదేవి బాపు,బాశవేని సుగుణ మల్లేష్,గువ్వల కవిత,మల్లేష్,మేకల లావణ్య లక్ష్మణ్,గ్రామప్రజలు చిపిరి శెట్టి సమ్మయ్య, పోయిల సుమన్, పుప్పాల బుచ్చయ్య, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బొమ్మనపల్లిలో వైభవంగా పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన

- కన్నుల పండువగా అమ్మవారి కళ్యాణం, యంత్ర ప్రతిష్టాపన
- భక్తులకు పెద్ద ఎత్తున మహా అన్నదానం...



చిగురుమామిడి, జూన్ 8 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో శ్రీ పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ముదిరాజ్ కులస్తులు గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారుల బృందం ఉదయం నుండి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిపారు. ఆలయ ఆవరణలో పెద్ద ఎత్తున హోమాన్ని నిర్వహించడంతో పాటు యంత్ర ప్రతిష్టాపన, కలశ ప్రతిష్టాపన నిర్వహించిన అనంతరం డప్పు చప్పుళ్ల మధ్య శివసత్తుల పూనకాల మధ్య పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టించారు. అనంతరం అమ్మవారి కళ్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. పెద్దమ్మ తల్లి జాతర సందర్భంగా ఊరంతా పండుగ వాతావరణం నెలకొంది. జాతరకు విచ్చేసిన భక్తులకు పెద్ద ఎత్తున మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మామిడి సంపత్, ఆలయ కమిటీ అధ్యక్షుడు మామిడి శ్రీనివాస్‌లు మాట్లాడుతు దాదాపు 40లక్షల రూపాయలతో పెద్దమ్మ తల్లి ఆలయాన్ని అన్ని హంగులతో నిర్మించినట్లు తెలిపారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ సహకారంతో విజయవంతంగా పూర్తి చేసుకొని అమ్మవారి విగ్రహ ప్రతిష్ట చేసుకోవడం సంతోషంగా ఉందని, దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఆలయాన్ని అందంగా అలంకరించి భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా చలువ పందిల్లు, తాగునీరు, విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ వైస్ చైర్మన్ మామిడి మల్లయ్య, సెక్రటరీ మామిడి సంజీవ్, నాయకులు మామిడి చంద్రమౌళి,పెండేల ఎల్లయ్య, మామిడి రాజయ్య,మామిడి కుమార్,కుందేళ్ళ కుమార్, సొసైటీ మెంబర్ వైస్ ప్రెసిడెంట్ కీసర రాజ్ కుమార్, సెక్రటరీ ఎండ్రి రాజు, పెండేల గురువయ్య,మామిడి రాజయ్య, మామిడి వెంకటేష్,మామిడి రాజు,కుందేళ్ళ మల్లయ్య, మామిడి అంకుష్, మామిడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులను ప్రారంభించిన మేయర్

కరీంనగర్, జూన్ 8 (మనం న్యూస్): నగరంలోని వినాయకనగర్ శివారు ప్రాంతంలో నగరపాలక సంస్థ కు చెందిన 10 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న సిసి డ్రైనేజీ అభివద్ధి పనులను నగర మేయర్ వై.సునీల్‌రావు, స్థానిక కార్పొరేటర్ మర్రి భావనతో కలిసి గురువారం భూమి పూజ చేసి ప్రారంభించారు. అనంతరం కాలనీ వాసులతో మాట్లాడి స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళలు స్థానికంగా ఉన్న పలు సమస్యలను మేయర్ దృష్టికి తెచ్చారు. వారు పేర్కొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని ఈ సందర్భంగా సునీల్‌రావు హామీ ఇచ్చారు. ప్రస్తుతం కాలనీలో చేపట్టిన పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ మరియు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఇ ఓంప్రకాష్, ఎఇ వాణి, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## చేపల మార్కెట్‌లో సందడి

- మృగశిర కార్తెలో చేపల కోసం జనాల క్యూ



చిగురుమామిడి, జూన్ 8 (మనం న్యూస్): జ్యేష్ఠ మాస ప్రారం భంలో వచ్చే మృగశిర కార్తె ప్రారంభమైన గురువారం చేపల కోసం సందడి నెలకొంది. ఈ సమయంలో చేపలు తినాలన్న సంప్ర దాయం అనాదిగా వస్తోన్న కారణంగా చేపల కొనుగోళ్లకు జనాలు బారులు తీరారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లో చేపలు కొనేందుకు పోటీ పడ్డారు. అధిక సంఖ్యలో చేపలు విక్రయా లు జరిగే ఈ సమయంలో మత్స్య కారులు చేపలు పట్టడంతో పాటు విక్రయాలు జరిపే పనిలో బిజీగా ఉన్నారు. ఉబ్బస వ్యాధిగ్రస్తులకు చేపల మందు వాడే ఆనవాయితీ వస్తున్న కారణంగా చేపలకు మంచి డిమాండ్ పెరిగింది. ఈ మాసం లో చేపలను రోగులకు మందుగా ఉపయోగిస్తున్నారు. అలాగే ఇంగువ, బెల్లం కలిపి తగిన మోతాదులో తీసుకుంటే సర్వ రోగాలు నయమవుతాయనే నమ్మకమున్న నేపధ్యంలో ప్రతి ఏటా ఈ కాలంలో చేపలకు మంచి గిరాకీ ఏర్పడుతోంది.

# సాగు, తాగునీటి రంగాలకు ప్రభుత్వం ప్రాధాన్యత

- మిషన్ కాకతీయ పథకం ద్వారా చెరువులకు జలకళ
- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

మఠంపల్లి, జూన్ 8, మనం న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరవాత సాగు,త్రాగునీటి రంగాలకు అధిక నిధులు కేటాయించి వ్యవసాయ రంగానికి, త్రాగునీటి ఇబ్బంది లేకుండా అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని గుర్రంపోడు తండాలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చెరువులు, సాగునీటి దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గుర్రంపోడు గ్రామంలో చేపట్టిన ఇరిగేషన్ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఇరిగేషన్ పనులు ప్రారంభించి చెరువులను పరిశీలించి, చెరువులలో పూలుచల్లి హారతి పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం ఏర్పడాక ఇరిగేషన్ శాఖ ద్వారా, నాగార్జునసాగర్ ఎడవకాల్వ ఆధునీకరణ పనులు, లిఫ్టల, చెక్‌డ్యాంల నిర్మాణాలు చేపట్టి సాగునీరు అందని భూములకు కూడా నీరు



అందేలా చేశామన్నారు. మిషన్ కాకతీయ ద్వారా నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల్లో గల చెరువుల పూడికతీత పనులను చేపట్టి చెరువులను ఆధునీకరించామని, వేసవికాలంలో కూడా అన్ని చెరువులు నిండుకుండలా తలపిస్తున్నాయన్నారు. నీటి సమస్య, విద్యుత్ సమస్య ఎక్కడలేదని తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా



సీఎం కేసీఆర్ అభివృద్ధి సంక్షేమ పథకాలందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పార్వతికొండానాయక్, జెడ్పీటీసీ బానోత్ జగన్‌నాయక్, ప్రజాప్రతినిధులు, అధికారులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధితో ఆర్థిక పరిపుష్టి సాధించి రాణించాలి

- బిఎస్పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి ప్రియదర్శిని మేడి



చిట్యాల, జూన్ 8(మనం న్యూస్) : యువత స్వయం ఉపాధితో ఆర్థిక పరిపుష్టి సాధించి రాణించాలని బిఎస్పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి ప్రియదర్శిని మేడి అన్నారు. నార్కట్ పల్లి హైదరాబాద్ రోడ్డు బై పాస్, ఫ్లైఓవర్ దగ్గర నిర్వాహకులు జాని, చిరుమర్తి అంజి చాయ్ బకెట్ టీ షాప్ ని గురువారం ఆమె సందర్శించి కొబ్బరికాయ కొట్టి టీ ఇచ్చారు. అనంతరం మాట్లాడుతూ యువకులు ఉద్యోగాల కోసం నిరీక్షిస్తూ సమయాన్ని వృథా చేసుకోకుండా స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలని సూచించారు. ఉపాధి పొందడంతో పాటు మరో నలుగురుకి ఉపాధి చూపించిన వారు అవుతారని అన్నారు.ఎవ్వరో వస్తారని, ఏదో చేస్తారని ఎదురు చూడకుండా, ఆశించకుండా తన కాళ్ళపై తాను నిలబడెందుకు స్వయం ఉపాధి రంగాలను ఏంచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు స్వయం ఉపాధి రంగాన్ని ఎంచుకుని ఆర్థిక పరిపుష్టి సాధించి ఆ రంగంలో రాణించి గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చెరుకుపల్లి శాంతి కూమర్, కేతాపల్లి మండల అధ్యక్షులు ఎడ్ల విజయ్, సునీత,ఆదిమల్ల గణేష్, వినయ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి



కోదాడ, జూన్ 8 (మనం న్యూస్)ః జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీన కోదాడ కోర్టులో నిర్వహించే మెగా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని మండల న్యాయ సేవాధి కార సంస్థ చైర్మన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్.శ్యామ్ సుందర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జికే భవ్యలు గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఈ మెగా లోక్ అదాలత్ కార్య క్రమంలో రాజీ పడదగిన కేసులలో రాజీ చేసుకొని కక్షిదారులు తమ సమయాన్ని, ధనాన్ని ఆదా చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ మెగా లోక్ అదాలత్ నిర్వహణ కోసం సభ్యులుగా పీడీఎం కోర్టుకు తమ్మినేని హనుమంతరావు,ఆవుల మల్లికార్జున రావు లను,ఏడీఎం కోర్టుకు ఎన్ పద్మ, ఎం సంధ్య లను లోక్ అదాలత్ సభ్యులుగా నియ మించినట్లు ఆ ప్రకటనలో జడ్జి శ్యామ్ సుందర్ తెలిపారు.

## ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌ను ప్రారంభించిన చైర్ పర్సన్



సూర్యాపేట టౌన్, జూన్ 8 మనం న్యూస్ః పట్టణంలోని పబ్లిక్ క్లబ్‌లో మత్స్యశాఖ ఆధ్వర్యంలో మృగశిర కార్తె, రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ ను గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో అన్ని రంగాలలో అభివృద్ధిని సాధించుకున్నామని, మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి నేతృత్వంలో పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకున్నామని, 2014 ముందు ఉన్న ప్రభుత్వాలు ఏ రంగాన్ని పట్టించుకోలేదని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. ఈ సందర్భంగా మృగశిర కార్తెను పురస్కరించుకుని మత్స్యకారులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారి రూపేందర్‌సింగ్, సీఈఓ సురేష్, మత్స్య సంఘం అధ్యక్షుడు యాదయ్య, రేణుక, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## బాలికల పట్ల వివక్షతను విడనాడాలి



తిరుమలగిరి, జూన్ 8 మనం న్యూస్ః బాలికల పట్ల వివక్షతను విడనాడాలని స్త్రీ పురుషులు ఇద్దరు సమానమేనని అదేవిధంగా తల్లిదండ్రులు పెంచాలని సర్పంచ్ ఎర్ర శోభ అన్నారు. గురువారం మండల పరిధిలోని తాటిపాముల గ్రామంలో లింగ వివక్షత బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... మార్పు సొసైటి ఆధ్వర్యంలో కస్తురి దళిత ఉమెన్ కలెక్టివ్ సహాకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, సమాజంలో బాలికల పట్ల చిన్నచూపు చూస్తే బాలికల హక్కులకోసం ఉన్న చట్టాలను కఠినంగా అమలు చేయాల ని కోరారు. బాల్య వివాహాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, చిన్న వయసులో బాలికలకు పెళ్లిళ్లు చేయకూడదని పేర్కొన్నారు. అనంతరం ఈ ఫౌండేషన్ ద్వారా శానిటరీ, నాప్‌కిన్స్‌ను అందజే శారు. వెంటనే ఆరోగ్య సమస్యలు ఉంటే తమకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటి సభ్యులు విప్లవ్ కూమార్, ఎఎన్ఎం సంధ్య, అంగనివాడీ కార్యకర్తలు పుష్పలత, అనిత, శోభారాణి, స్వప్న, సునిత, అనంతరం, కిషోరా బాలబాలికల కమిటీ ని ఎన్నుకున్నారు.

## జీతెలుగులో సరికొత్త సీరియల్




సూర్యాపేట టౌన్ జూన్ 08 మనం న్యూస్ః రెండు తెలుగు రాష్ట్రాలలో 24 గంటలు ప్రజలకు వినోదం, ఆహ్లాదాన్ని పంచుతున్న జీ తెలుగు మరో సరికొత్త సీరియల్‌తో వీక్షకుల ముం దుకు వస్తుందని చానెల్ యాజమాన్యం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా చదువుపై ఇష్టంతో నలుగురికి బోధించే టీచర్‌ను పెళ్లాడాలని కలలు కనే ఒక అమ్మాయి, తన కొడుకు నలుగురికి బ్రతకడం నేర్పించే బడిపంతులని గర్వపడే ఓ తల్లి, వారిద్దరి అంచనాలకు అందని ఉద్యోగం చేస్తు వేదన చెందే వ్యక్తి జీవితంతో ముడిపడిన కథతో సాగే సీరియల్ మావారు సీరియల్ అని తెలిపారు. వీక్షకులకు చిన్ననాటి పాఠశాలలో చదుకున్న నాటి రోజులను గుర్తు చేసే దారావాహికఅని, భార్యభర్తలు, అత్తకోడళ్ల బంధానికి సరికొత్త అర్థం చెబుతుందని, ఉపాధ్యాయుడినే పెళ్లాడ లని కలలు కనే శ్రీవిద్య, కొడుకును అందరు గౌరవించే ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నాడని సంతోషించే పార్వతి, తల్లి సంతోషం కోసం అబద్ధం చెప్పి వేదన చెందే గణపతి వంటి ప్రధాన పాత్రలతో ఈ కథ నడుస్తుందని, ఈ నెల 12 నుండి ప్రతి సోమవారం నుండి శనివారం వరకు సాయంత్రం 07:30 గంటలకు ప్రసారం కానుందన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి



నడిగుడెం, జూన్ 8 మనం న్యూస్ః ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని స్థానిక సర్పంచ్ వెంకట నర్సయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని తెల్లబెల్లి గ్రామంలో గల ఉన్నత ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ బడిబాటలో పాల్గొని మాట్లాడుతూ..... సర్కార్ పాఠశాలలో నాణ్యమైన విద్య దొరుకుతుందని, ఊఈడు పిల్లలు ప్రతి ఒక్కరు పాఠశాలలకు వెళ్లాలని, బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఏ పాఠశాలలకైన తనవంతు సహాకారం ఎల్లప్పుడు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామారావు, వెంకటరమణ, బిక్షం, శ్రీనివాసరావు, సైదారావు, సిఆర్‌పి నందిగామ రామారావు, గ్రామ కార్యదర్శి విజయలక్ష్మీ, ఎటఎ లాల్‌సాహెబ్, ఎఫ్ఎ సుధకార్, సామ్రాజ్యం, అనసుర్య, బల్లెమ్మ, రాణి, వెంకమ్మ, భావన, సమభావన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గోపాలపురంలో ఘనంగా బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం

- పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



హుజూర్‌నగర్, జూన్ 8, మనం న్యూస్ః మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో చండీయాగ బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవం గురువారం వేధపండితుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగింది. మహ పూర్ణాహుతి, అష్టదిక్షు బలిప్ర ధానం, కలశోద్యాసనం, పండిత ఆశీర్వచనం, పండిత సత్కారాం, యజ్ఞాప్రసాద వినియోగం, అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పాల్గొని చండీయాగం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచ్ శాసనాల నాగసైదులు, ఎంపీటీసీ చీకూరి రాజారావు, అర్చకులు కొంకపాక రాధాకృష్ణమూర్తి, అల హరి నర్సింహచార్యులు, గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లను అందజేయాలి : ఎంఎ రిజ్వి



సూర్యాపేట జూన్ 08 మనం ప్రతినిధిః తెలంగాణ రాష్ట్ర అవతరణ సందర్భంగా దశాబ్ది ఉత్సవాలలో ఈ నెల 14 న వైద్య ఆరోగ్య దినోత్సవాన్ని జిల్లాలో ఘనంగా నిర్వహించాలని, ముఖ్యంగా 07 నుండి 09 నెలల గర్భిణిలకు న్యూట్రిషన్ కిట్లను అందజేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి ఎస్ఎంఎ రిజ్వి జిల్లా వైద్యాధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కార్యలయంలో దశాబ్ధి ఉత్సవాలకు సంబంధించి కలెక్టర్ ఎస్ వెంకట్రావ్, అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్‌లతో కలిసి సన్నాహ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రజలు, ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో వైద్య ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని సూచించారు. వైద్య ప్రగతిపై కరపత్రాలు పంపిణి చేయాలన్నారు. ఆశాకార్యకర్తలకు చీరెలను పంపిణి చేయాలని, ఉత్తమ వైద్య సేవలు అందించిన వైద్యులకు ప్రశంస పత్రాలు అందజేయాలని, ఆరోగ్య దినోత్సవవేడుకల్లో వైద్యాధికారులు నిబద్ధతతో కలిసి పని చేయాలని, ఎక్కడ ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చూసుకోవాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ..... దశాబ్ధి ఉత్సవాల నిర్వహణలో భాగంగా ఆరోగ్య దినోత్సవాన్ని ఈ నెల 14న నిర్వహిస్తున్న సందర్భంలో ఉదయం 11 గంటలకు ర్యాలీలు చేపట్టి, సభావేదికకు రావడం, అలాగే జ్యోతి ప్రజ్వలన, వైద్యుల ప్రగతిపై కర ప్రతాల పంపిణి, వైద్యవృత్తిలో వివిధ స్థాయిలలో ఉత్తమ సేవలు అందించిన వైద్యులకు ప్రశంస పత్రాలు అందజేయడం జరుగుతు ఒదన్నారు. ఆరోగ్య శ్రీ ద్వారా వివిధ రకాల వైద్య చికిత్సలు పొందిన వారితో వేదికపై మాట్లాడించడం జరుగుతుందని కలెక్టర్ వైద్య ప్రగతిపై డాక్యూమెంటేషన్ ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో డిఎంహెచ్‌ఓ డా. కోటా చలం, మెడికల్ కాలెజ్ ప్రిన్సిపాల్ శ్రీదేవి, డిఐఓ డా. వెంకటరమణ, వైద్యాధికారులు, పిఓలు తదితరులు పాల్గోన్నారు.

# కాంగ్రెస్ గెలుపు ఖాయం

- సొంత పార్టీ నాయకులకు ఆహ్వానం
- కార్యాలయం ఓపెనింగ్‌లో చలమల్ల కృష్ణారెడ్డి పిలుపు



మునుగోడు, జూన్ 8 (మనం న్యూస్) : రాబోయే సాధారణ ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని టిపిసిసి ప్రధాన కార్యదర్శి మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చలమల్ల కృష్ణారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాటాడుతూ మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలుస్తానని స్పష్టం చేశారు. అతి త్వరలోనే క్షేత్రస్థాయిలో అన్ని కమిటీలను పూర్తిచేసుకుని ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తామన్నారు. ఘర్ వాపసి కార్యక్రమం ద్వారా పార్టీని వీడిన వారిని తిరిగి సొంత పార్టీలో చేర్చుకునే కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని మండల నాయకులను పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో కొత్త పాత వారికి తగినంత గౌరవం ప్రాధాన్యత ఉంటుందన్నారు. కష్టపడే వారికి తగినంత గుర్తింపు అధిష్టానం ఇస్తుందన్నారు. గ్రామానికి 60 మంది చొప్పున కాంగ్రెస్ కార్యకర్తలను తయారు చేస్తామని పార్టీ గెలుపుకు వారు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పోలగోని సత్యం, నన్నూరి విష్ణువర్ధన్ రెడ్డి, కిష్టాపురం ఎంపీటీసీ భీమనపల్లి సైదులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల సైదులు, కందుల సూర్య ప్రకాష్, పట్టణ అధ్యక్షులు ఎసరాని దినేష్, సీనియర్ నాయకులు మాదగోని యాదయ్య, బాతరాజు సత్తయ్య, మేక ప్రదీప్ రెడ్డి, కుంభం చెన్నారెడ్డి, తలారి సైదులు, రడం వెంకన్న, పందుల ఉదయ్, వంటపాక సైదులు, బొమ్మగోని అనిల్, బోయపల్లి శ్రీను, బోయపల్లి దశరథ తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మా కంపెనీని సీజ్ చేయాలి

సూర్యాపేట టౌన్, జూన్ 8 మనం న్యూస్ః పట్టణంలోని దురాజ్‌పల్లి సమీపంలో గల సువెన్ ఫార్మా కంపెనీని సీజ్ చేయాలని సిపిఐఎంఎల్ ప్రజాపంథా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఏఓ శ్రీదేవికి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. సువెన్ ఫార్మాను 1989లో జాస్తి వెంకటేశ్వర్రావు కోటి రూపాయల పెట్టిబడితో 10 ఎకరాల్లో మొదలుపెట్టి ఇక్కడ వచ్చిన లాభాలతో ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలలో పలు ఫార్మా కంపెనీలను స్థాపించాడని, ఇక్కడి అమాయక గిరిజనులను మోసం చేసి తక్కువ ధరకు భూములను కొనుగోలు చేసి ఫార్మా కంపెనీని విస్తరించారని, ఈ కంపెనీలో ఏదైనా ప్రమాదం జరిగి బ్లాస్ట్ చోటు చేసుకుంటే 10 కిలోమీ టర్లమేర స్మశానం అవుతుందన్నారు. దీంతో ఇక్కడి భూమి, నీరు, గాలి కాలుష్యమ వుతు ఒదన్నారు. ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఫార్మాకంపెనీపై సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్‌యు నాయకులు అఖిల్, సింహాద్రి, పార్టీ నాయ కులు నాగయ్య, జీవన్, వీరబాబు, మానస, శైలజ, పుష్ప, పద్మ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా చెరువుల పండుగ



తిరుమలగిరి జూన్ 08 మనం న్యూస్ః మండల పరిధిలోని వివిధ గ్రామాలలో భోనాలు, బతుకమ్మ కొలాటం, డప్పుసప్పుడుతో చెరువుల పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామాలలోని నల్లకుంట చెరువుకట్టమీద బతుకమ్మ ఆటపాటలు ఆడి పండుగను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శోభ, శ్రీనివాస్, ఎంపిటిసి ప్రవీణ్, నాయకుడు అంజయ్య, మల్లయ్య, రైతు సమన్వయ సమితి గ్రామ కోఆర్డినేటర్ ఉపేందర్, విఓఏ మల్లేష్, మహిళా సంఘం నాయకురాళ్లు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## సమయపాలన పాటించని మండల విద్యాధికారి

- మధ్యాహ్నం ఒంటి గంటవరకు తెరవని కార్యాలయం
- ఏబివిపి నాయకుల అగ్రహం






సుల్తానాబాద్, జూన్ 8(మనంన్యూస్) : మధ్యాహ్నం ఒంటి గంట వరకు కూడా సుల్తానాబాద్ మండల విద్యాధికారి కార్యాలయం తెరవకపోవడం పట్ల అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటి మెంబర్ అజయ్ మాట్లాడుతూ మండల విద్యాధికారి నిర్లక్ష్యంతో ఉదయం 10గంటలకు తీయాల్సిన సుల్తానాబాద్ మండల విద్యాధికారి కార్యాలయం మధ్యాహ్నం వరకు కూడా తెరవడం లేదని, ఎంఈఓ ఆలసత్వం కారణంగా కార్యాలయ సిబ్బంది విధులకు ఆలస్యంగా హాజరవుతున్నారని తెలిపారు. వీరి నిర్లక్ష్యం కారణంగా మండలంలోని కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా పదవ తరగతి తరగతులు నిర్వహిస్తూ, బక్స్, స్టేషనరీ పేరుతో విద్యార్థులను దోచుకుంటున్నారని అన్నారు. ఉన్నతాధికారులు స్పందించి, మండల విద్యాధికారిపై చర్యలు తీసుకొని, ప్రైవేట్ విద్యాసంస్థల ఆగడాలపను అరికట్టాలని కోరారు.

## ఈవిఎం గోదామును పరిశీలించిన కలెక్టర్



కరీంనగర్, జూన్ 8 (మనం న్యూస్) : జిల్లా కేంద్రంలోని ఈవియం గోదాంను వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహారాష్ట్రలోని చంద్రాపూర్ జిల్లాకు ఈవియంలను తరలించడానికి కేంద్ర ఎన్నికల క మిషన్ ఆదేశాల మేరకు ఈవియంలను తరలించడానికి జిల్లాలోని రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధుల సమక్షంలో ఈవియం గోదాంను తెరిచినట్లు, అదే విధంగా ఈవియంలను తరలించడానికి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ప్రతినిధి బండ రమణరావు, సిపిఐ ప్రతినిధి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సిపిఎం ప్రతినిధి ధరావత్ నరేష్, కాంగ్రెస్ ప్రతినిధి మోహన్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, ఎంఐఎం ప్రతినిధి అమన్, టిడిపి ప్రతినిధి అగయ్య, తహసిల్దార్ సుధాకర్, కలెక్టరేట్ ఎఓ జగత్ సింగ్, ఎలక్షన్ డిటి తహసీన్, సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ కులస్తులందరికి రుణాలు మంజూరు చేయాలి

- మండల కాంగ్రెస్ కార్యనిర్వహణ అధ్యక్షుడు ఎండి.సాహెబ్‌హుస్సేన్

వీణవంక, జూన్ 8(మనం న్యూస్) : రాష్ట్రప్రభుత్వం ఇటీవల కుల, చేతి వృత్తిల వారికి ఒకలక్షరూపాయలు రుణాన్ని అందజేసామని ప్రకటించినప్పటికి ముదిరాజ్ ,గౌడ, మున్నూరుకాపు, నూర్ భాష కులస్థులకు రుణాలు ఇవ్వననడం విడ్డూరంగా ఉందని మండల కాంగ్రెస్ కార్యనిర్వహణ అధ్యక్షుడు ఎండి.సాహెబ్‌హుస్సేన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరుకాపు, గౌడ, ముదిరాజ్, నూర్‌భాష కులస్థులు ఆర్థిక అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని వారి స్వయం ఉపాధి కొరకు లక్ష రూపాయల రుణాన్ని వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. లేనిచో జిల్లా కేంద్రం వద్ద తమ పార్టీ ఆధ్వర్యంలో దర్నా చేపడుతామని హెచ్చరించారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

వీణవంక, జూన్ 8 (మనం న్యూస్) : మండలంలోని చల్లూరు, కొండపాక, పోతిరెడ్డిపల్లి గ్రామాలలో ఇటీవల అనారోగ్యకారణాల వల్ల మృతిచెందిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఒక్కో కుటుంబానికి ఐదువేల రూపాయలను తన అనుచరుల ద్వారా యుప్ టీవి అధినేత పాడి ఉదయ్‌నందన్‌రెడ్డి గురువారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పోతిరెడ్డి గ్రామ సర్పంచ్ పంజాల అనూష సతీష్, కొండపాక ఉపసర్పంచ్ రామగుండం రాజ్‌కుమార్, కో ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ హమీద్, మాజీ జెడ్పిటిసి దాసారపు ప్రభాకర్,మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య, వెన్నంపల్లి నారాయణ, జక్కు నారాయణగౌడ్,మంతెన శ్రీధర్ ,అమృత ప్రభాకర్, బొంగోని సదానందం,మహ్మద్ అఖిల్ పాషా, మల్లారెడ్డి ,లోకేష్ తదితరులుపాల్గొన్నారు.

# మత్స్యరంగం అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

- దిగుమతి చేసుకునే స్థాయి నుండి ఎగుమతి చేసే స్థాయికి చేరుకున్నాం
- రాష్ట్ర బీసి సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్ బ్యూరో,జూన్ 8 (మనం న్యూస్) : మత్స్యరంగం అభివృ ద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందని రాష్ట్ర బీసి సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమాలకర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో బాగంగా గురువారం నాడు జిల్లా కేంద్రంలోని రెవెన్యూ గార్డెన్‌లో జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో గురు వారం నుండి 3రోజులపాటు నిర్వహించనున్న ఫిష్ ఫుడ్ ఫెస్టీవల్ కా ర్యక్రమాన్ని రాష్ట్ర బీసి సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ప్రారంభించి ఫుడ్ ఫెస్టివల్‌లో ఏర్పాటు చేసిన స్టాళ్లలో ఏర్పా టుచేసిన వివిధ రకాల చేప వంటకాలు, వాటి ద్వారా లభించే పోషకాలు, వాటి పెరుగుదల తదితర విషయాల గురించి మత్స్య శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పూడిక తీత తీయడం, నీటి ప్రాజెక్టుల నిర్మాణం వల్ల వ్యవసాయ రంగంతోపాటు మత్స్య రంగం మంచి ప్రగతిని సాధించిందని అన్నారు. మత్స్యకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం నీటి వనరులలో ఉచితంగా చేప, రొయ్య పిల్లలను వేస్తుందని 2014-15 నుండి 2022-23 వరకు జిల్లాలో 100% రాయితీపై1234.48 లక్షల చేప పిల్లలకు 1045.13 లక్షలు ఖర్చు చేసిందని అలాగే 155.87 లక్షల రొయ్య పిల్లలకు 343 లక్షలు ఖర్చు చేసిందని తెలిపారు. సమీకృత మత్స్య అభివృద్ధి పథకం కింద 4189 యూనిట్లకు 2386.07 లక్షలు ఖర్చు చేసిందని మంత్రి తెలి పారు. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా జిల్లా లోని అన్ని చెరువులక, కుంటలలో నీరు నింపడం వల్ల జలకల ఉట్టిపడుతున్నదని ఇందులో చేపల ఉత్పత్తి గణనీయంగా పెరిగిందని మంత్రి అన్నారు. మత్స్యకారు ల సంక్షేమం అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిం దని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్, నగర మేయర్ వై. సునీల్ రావు, జిల్లా మత్స్యశాఖ అధికారి దేవేందర్, ము ఖ్య ప్రణాళిక అధికారి కొమురయ్య, మత్స్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మత్స్య రంగం అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి

- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి



పెద్దపల్లి, జూన్ 8(మనం ప్రతినిధి) : మత్స్య రంగం అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. పెద్దపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గురువారం ఏర్పాటు చేసిన ఫిష్‌ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మత్స్యరంగ అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ రూపొందించిన బుక్‌లెట్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఫిష్ ఫెస్టివల్‌లో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా రాష్ట్రంలో నీలి విప్లవం వచ్చిందని, చేపల ఉత్పత్తి రెట్టింపైందని, చేపల వృద్ధి గణనీయంగా పెరిగిందన్నారు. ప్రత్యేక రాష్ట్రం తర్వాత ప్రభుత్వం మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పూడికతీత, నీటి ప్రాజెక్టుల నిర్మాణం వలన వ్యవసాయ రంగంతో పాటు మత్స్యకార సంఘం మంచి ప్రగతిని సాధించిందని అన్నారు. మత్స్యకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వంనీటి వనరులలో ఉచితంగా చేప, రొయ్య పిల్లలను వేస్తుందని, మోపెడ్ బండ్లు రాయితీపై ప్రభుత్వం అందించిందని తెలిపారు. ఫిష్‌ఫుడ్ ఫెస్టివల్‌లో భాగంగా చేపల ద్వారా తయారు చేసుకునే ఆహార పదార్థాలపై శిక్షణ అందించామని, గతంలో ఏప్రభుత్వాలు అమలు చేయలేదని అన్నారు. సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను మత్స్యకారుల గురించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి జే.భాస్కర్, జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, మత్స్యకార సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామదేవతల ప్రతిష్టాపనలో పాల్గొన్న కౌశిక్‌రెడ్డి



వీణవంక, జూన్ 8 (మనం న్యూస్) : మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో గత మూడురోజుల నుండి నిర్వహిస్తున్న గ్రామదేవతల ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా గురువారం ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రేణుక తిరుపతిరెడ్డి ఉత్సవ నిర్వ హణకొరకై లక్ష రూపాయలు విరాళంగా గ్రామ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మాడ వనమాల సాధవరెడ్డి, ఉపసర్పంచ్ భిక్షపతి, వార్డుసభ్యులు, త్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పంచముఖ ఆంజనేయ కాశీ విశ్వేశ్వర ఆలయంలో పంచామృత అభిషేకం

కరీంనగర్, జూన్ 8 (మనం న్యూస్) : నగరంలోని పసుల నారాయణ కాలనీ కిసాన్ నగర్‌లో గల పంచముఖ ఆంజనేయ కాశీ విశ్వేశ్వర ఆలయం ద్వితీయ వార్షికోత్సవం పురస్కరించుకొని శ్రీ భారతీ తీర్థ పురస్కార గ్రహీత బ్రహ్మశ్రీ పురాణం మహేశ్వరశర్మచే బల పంచామృత అభిషేకం నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణ, శ్రీ భగవద్గీత, శ్రీమద్ భగవద్గీత గ్రంథాలను చిందం శ్రీనివాస్ సహకారంతో భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు పసుల మహిపాల్, కటకం మల్లయ్య రమాదేవి ,కొత్త శశికాంత్ శశికళ , నాగరాజు పరమేశ్వరి, వరలక్ష్మి సత్యనారాయణ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మత్స్యరంగానికి ఊపిరి పోసిన ఘనత కెసిఆర్‌దే

- జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ





సిరిసిల్ల టౌన్, జూన్ 8 (మనం న్యూస్) : స్వరాష్ట్రంలో మత్స్యరంగానికి ఊపిరి పోసిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని రైతు బజార్‌లో నిర్వహించిన ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌లో టెక్స్‌టైల్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, జిల్లా రైతు బంధు అధ్యక్షులు గడ్డం నర్సయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి, ఎంపిపి పడిగెల మానసరాజుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్టాళ్లను పరిశీలించిన అనంతరం అరుణ మాట్లాడుతూ కెసిఆర్ ప్రత్యేక చొరవతో గుక్కెడు మంచి నీళ్ళ కోసం గోస పడ్డ ప్రాంతం, పచ్చని పంట పొలాలతో కళకళలాడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని కులవృత్తుల వారికి పెద్ద పీట వేస్తూ ఆర్థికంగా ఎదగటానికి ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా అన్ని జలాశయాలు, చెరువులు నిండు కుండల తయారయ్యాయని తెలిపారు. మత్స్యకారుల అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కెసిఆర్ ఆలోచనల మేరకు దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. రాష్ట్రంలో మత్స్య సంపద యొక్క సమగ్ర అభివృద్ధి సాధించాలని లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2017 నుండి 2022- 23 ఆర్థిక సంవత్సరం వరకు సమీకృత మత్స్య అభివృద్ధి కింద 1000 కోట్లు ఖర్చు చేసిందన్నారు. నిరుద్యోగ మహిళలకు ప్రత్యేకంగా 150 మొబైల్ ఫిష్ రిటైల్ అవుట్ లెట్లను సరఫరా చేసే మెగా ప్రాజెక్టును అమలు చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమేనన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, మత్స్యకారులు, ముదిరాజులు, గంగ పుత్రులు తదితరులు పాల్గొన్నారు.

## మైసమ్మతల్లికి బోనాలు సమర్పణ



వీణవంక, జూన్ 8 (మనం న్యూస్) : మండలంలోని శ్రీరాములపేట గ్రామంలోని చెరువుకట్ట వద్ద ఉన్న మైసమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామస్తులందరూ బతుకమ్మలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొల్లూరి సంధ్య బాపురావు, కార్యదర్శి దాసరి వీరప్రతాప్, ఎంపీటీసీ ,ఉప సర్పంచ్ బొబ్బల దామోద ర్‌రెడ్డి, వార్డు సభ్యులు, మ్యాడగోని స్వర్ణరాణి,గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పాలి

- బిజెపి మండల అధ్యక్షులు జగదీశ్వరాచారి



తిమ్మాపూర్, జూన్ 8 (మనం న్యూస్) : మోసపూరిత పాలన సాగిస్తోన్న బిఆర్ఎస్ పార్టీని రాబోయే ఎన్నికల్లో ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల బిజెపి అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి పిలుపునిచ్చారు. మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులతో మల్లాపూర్ గ్రామంలో గురువారం మండల శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఉన్న పేద ప్రజలందరికీ ఉచితంగా రేషన్ బియ్యం ఇస్తున్న ఘనత ప్రధాని నరేంద్ర మోడీదేనని పేర్కొన్నారు. ఉచితంగా వ్యాక్సిన్ ఇచ్చి కరోనా నుండి ప్రజల ప్రాణాలను కాపాడిన ఘనత కూడా మోదీ ప్రభుత్వానిదేనన్నారు. కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా అర్హులైన రైతులకు సమయం ప్రకారం ఆర్థిక సహాయాన్ని అందించడం ద్వారా రైతులకు ఎంతో లబ్ది జరుగుతుందని తెలిపారు. తొమ్మిదేళ్ళ పాలన అయితే దశాబ్ది ఉత్సవాలు జరుపుతూ బిఆర్ఎస్ నాయకులు దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి కిన్నెర అనిల్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బోనాల మోహన్, ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్, జిల్లా ఈసీ మెంబర్ కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, దళిత మోర్చా అధ్యక్షులు ఎల్కపల్లి స్వామి, మండల కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గుండోజు సంపత్, కందుకూరి ఈశ్వరాచారి, మోతె కొమురయ్య, రేగూరి సుగుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



సిరిసిల్ల, జూన్ 8 (మనం న్యూస్) : సిరిసిల్ల పట్టణంలోని 22వ వార్డులో కౌన్సిలర్ కల్లూరి లతా మధు చేతుల మీదుగా లబ్ధిదారులకు గురువారం సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వార్డుకు చెందిన జిందం మనోహర్‌కు 25వేలు, పంగ అరుణ్ 20వేలు, పూడూరి ప్రవీణ్‌కు 18వేల రూపాయల విలువైన చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ వార్డు అధ్యక్షులు పంగ మధు, నాయకులు పంగ రవి, పంగ రాజనర్సయ, పంగ శివ, లింగంపల్లి దేవయ్య, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# మత్స్య సంపదతో ఆర్థికంగా మత్స్యకారులు బలోపేతం

మహబూబాబాద్, జూన్ 8 (మనం ప్రతినిధి): నాడు చెరువులో నీరు ఉంటేనే మత్స్య సంపద పొందేవారని నేడు కాళేశ్వరం ప్రాజెక్టుతో ఎస్సారెస్పీ కాలువల ద్వారా ప్రతి చెరువును నీటితో నింపడం మత్స్య కారులను సొసైటీలుగా ఏర్పర్చి బలపరచడం ఈ ఘనత తమ తెలంగాణ ప్రభుత్వానికే దక్కిందని రాష్ట్ర గిరిజన సంక్షేమం మహిళ శిశు సంక్షేమ శాఖ మాత్యులు సత్యవతి రాథోడ్ పేర్కొన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని జడ్పీ చైర్మన్ ఆంగోత్ బిందు పార్లమెంటు సభ్యురాలు కవిత మహబూబాబాద్ ఇల్లందు శాసనసభ్యులు బానోతు శంకర్ నాయక్ , హరిప్రియ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. అనంతరం సభను మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. నాడు వేసవికాలం వచ్చిందంటే చెరువుల ఎండి పోయావని నేడు మండుటెండలో కూడా మత్తడి పోస్తున్నాయన్నారు. సాగునీటి కొరత లేకుండా కాళేశ్వరం తెలంగాణకే తలమానికంగా నిలిచిందన్నారు. చెరువుల నిండా నీరు సమృద్ధిగా ఉండటంతో రైతులే కాకుండా మత్స్యకారులు కూడా చేపల ఉత్పత్తితో మత్స్యకారుల కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం అవుతు న్నాయన్నారు. చేప ఉత్పత్తి తోపాటు విక్రయాలను పెంచేందుకు నిరు పేద మత్స్యకారులకు వలలు వాహనాలు అందిస్తూ వారి జీవనోపాధికి తోడ్పాటు అందించడం జరుగుతున్నది అన్నారు.జిల్లాలో 11వేల మంది మత్స్యకారుల కుటుంబాలు ప్రత్యేకంగాను 35 వేల కుటుంబాలు పరోక్షంగాను చేపల వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నట్లు తెలియజేశారు వీరికి ప్రమాద బీమా పథకం ఐదు లక్షలు ఆర్థిక సాయం క్రింద అంద జేస్తున్నామన్నారు ఇప్పటివరకు 19 మందికి 72 లక్షల రూపాయలు అందించడం జరిగిందన్నారు తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక 22 కోట్ల విలువగల 26 కోట్ల చేప పిల్లలను 82,895 టన్నుల ఉత్పత్తితో మత్స్యకారులకు 2566 కోట్ల ఆదాయం రావడం జరిగిందన్నారు. అదే



విధంగా ప్రచారం న్యాయంగా చేప సంబంధిత వంటకాలను తయారుచేసి విక్రయిస్తూ ఆదాయం గడించాలని మహిళలకు సహకారం అందజేస్తామన్నారు.గిరిజన సంక్షేమ శాఖ నుండి రిజర్వేషన్ అందిస్తామని సబ్సిడీ ఇచ్చి మత్స్యకారుల కుటుంబాలను మరింత బలోపేతం చేస్తామన్నారు.జడ్పీ చైర్మన్ ఆంగోత్ బిందు మాట్లాడుతూ... జిల్లాలోని అన్ని చెరువులలో వేసవికాలంలో నీరు ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు మత్స్యకారుల జీవనోపాధి మెరుగుదలకు అవకాశాలు కల్పిస్తామని ఆర్థికంగా బలోపేతం చేస్తామన్నారుపార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తులను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటున్నదని అందులో భాగంగా గ్రామీణ మత్స్యకారుల అభివృద్ధికి గాను చేప విక్రయాలను పెంచి వారి జీవన ప్రగతికి మార్గ నిర్దేశం చేస్తామన్నారు చేప వంటకాలను రుచి చూపించి విక్రయాలు పెరిగే విధంగా ప్రోత్సహిస్తామన్నారు. ఇల్లందు శాసన సభ్యురాలు హరిప్రియ మాట్లాడుతూ నేడు చెరువుల వద్ద పండుగ వాతావరణం నెలకొన్నది అంటే అది తెలంగాణ ప్రభుత్వం ఘనకార్యంగా పేర్కొన్నారు. చేపల కొరకు నాడు ఇతర రాష్ట్రాలపై ఆధారపడి ఉండేవారమని నేడు చెరువులు నిండుగా ఉండడంతో మత్స్యకారులు మత్స్య సంపదను విరివిగా పెంచడంతో చేపలు అందుబాటులోకి వచ్చాయన్నారు 81 లక్షలతో సొసైటీలను బలోపేతం చేశామని 30 కోట్లు లబ్ధి పొందారని 100% మత్స్యకారులు విజయవంతంగా ముందడుగు వేస్తున్నారన్నారు నీలి విప్లవం రాష్ట్రంలో ఆదాయ వనరుగా మిగిలిందని 76 వేల టన్నుల ఆదాయం సమకూరిందన్నారు మత్స్యకారుల కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి కృషి చేసిన రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు మత్స్యశాఖ ప్రగతికి అభివందనలు తెలిపారు. మహబూబాబాద్ శాసన సభ్యులు బానోతు శంకర్ నాయక్ మాట్లాడుతూ మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు ప్రతి చెరువులోనూ 10 నుండి 15 కిలోల చేపలు ఉన్నాయంటే అది మత్స్య కారుల ప్రతిభ అని తెలియజేశారు కాకతీయుల కాలం నాటి చెరువులను తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథ పథకంతో పటిష్టపరిచిందని మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపింది అన్నారు మత్స్యకారులకు తన వంతు సహకారం అందించేలా కమ్యూనిటీ హాల్స్ మంజూరు చేస్తానన్నారు. అంతకుముందు మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్ట్ స్టాల్స్‌లను ముందుగా మంత్రి సందర్శించి పరిశీలించారు. వివిధ రకాల చేప పిల్లల ప్రదర్శనశాల లను తిలకించారు తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల ఆలపించిన గేయాలు ప్రేక్షకులను అలరింపజేశాయిఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రమాదేవి జిల్లా పంచాయతీ అధికారి నర్మద సహకార శాఖ అధికారి ఖుర్షీద్, మార్కెటింగ్ శాఖ అధికారి వెంకట్ రెడ్డి మత్స్య శాఖ అధికారి నాగ మణి మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షులు గొడుగు శ్రీనివాస్ సహదేవ్ కౌన్సిలర్ వెంకన్న మార్నేని వెంకన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువులను నీటితో నింపిన ఘనత సీఎం కేసీఆర్‌దే

- గార్ల సర్పంచ్ బన్సీలాల్



గార్ల, జూన్ 8 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో చెరువులను నీటితో నింపిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని గార్ల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా గురువారం చెరువుల పండుగను సర్పంచ్ బన్సిలాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో గంగమ్మ తల్లికి పూజలు చేస్తూ, బతుకమ్మలని చెరువుల్లో వదులుతూ, కట్టమైసమ్మల దగ్గర పూజలు నిర్వహిస్తూ, ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ విందు, వినోదాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గత పాలనలో నెర్రెలు పారి గోసరిల్లిన చెరువులను మన రాష్ట్ర ప్రభుత్వం నీటితో నింపి, ఆ నీటిలో ఉచితంగా చేపలు వేసి, జాలర్లకు చేపలు పట్టుకునే అవకాశం కల్పించడమే కాక, ఆదాయ మార్గాన్ని చూపించిందని అన్నారు. చెరువులు ఒకప్పుడు ఏ విధంగా ప్రజలకు ఉపయోగపడ్డాయో, తిరిగి వాటిని మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పునరుద్ధరణ పనులు చేపట్టి బాగు చేసి అదే తరహాలో ప్రజలకు ఉపయోగంలోకి సీఎం కెసిఆర్ తెచ్చారని, ఇవాళ చెరువులు ప్రజలకు బతుకుదెరువుగా మారాయని సర్పంచ్ తెలిపారు. ఇదంతా సీఎం కేసీఆర్ కృషి వల్ల జరుగిందని సర్పంచ్ అన్నారు. తెలంగాణను అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపిన సీఎం కేసీఆర్‌కి అండగా నిలవాలని జాలర్లను, రైతులను ప్రజలను సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మూడు శివాజీ చౌహాన్, ఎంపిటీసి శీలంశెట్టి రమేష్, కో ఆప్షన్ సభ్యులు ఖదీర్ బాబా, వార్డు సభ్యులు తోడేటి శ్రీనివాస్, ఏఒ రామా రావు, ఈఒ కుమారస్వామి ప్రజలు పాల్గొన్నారు.

## 11న సిపిఐ ప్రజాగర్జన సభను విజయవంతం చేయండి




దమ్మపేట, జూన్ 8 (మనం న్యూస్) : ఈ నెల 11న కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో తలపెట్టిన సిపిఐ ప్రజాగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని దమ్మపేట మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కారానికై ప్రజా గర్జన నిర్వహిస్తున్నారని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య నాయకురాలు తుపాకుల శాంతి, జాన్ బి, నక్క నాగమణి, రాధిక, నిర్మల, మాణిక్యం తదితర మహిళా సంఘం కార్యకర్తలు పాల్గొన్నారు.

## పినపాక ఎంపీవోగా వెంకటేశ్వరరావు



పినపాక, జూన్ 8(మనం న్యూస్) : పినపాక మండల నూతన మండల పంచాయతీ అధికారిగా గురువారం కంటిపూడి వెంకటేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు. గత కొద్ది కాలంగా ఇన్చార్జ్ ఎంపివోగా ఈ బయ్యారం సెక్రటరీ జైపాల్ రెడ్డి విధులు నిర్వహించారు. ఎంపీవోగా బాధ్యతలు స్వీకరించి వెంకటేశ్వరరావు ఎంపీడీవో చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శులు, మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఎంపీవో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మండల ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ పంచాయతీల్లోని సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. పంచాయతీల్లో సమస్యలుంటే నేరుగా తనకు తెలియజేయాలని కోరారు.

## చెరువుల పండుగతో గ్రామాల్లో పండగ వాతావరణం

పినపాక, జూన్ 8 (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం పినపాక మండల వ్యాప్తంగా ఊరురా చెరువుల పండగ నిర్వహించారు. రాష్ట్రం ఏర్పాటు తరువాత చెరువుల పునరుద్ధరణ, ఆయకట్టు స్థిరీకరణ ,చెక్ డ్యామ్ ల నిర్మాణంతో పాటు చెరువును ఎప్పుడూ నిండు కుండల ఉండడం రైతాంగానికి ఉపయోగపడటం వంటి కార్యక్రమాలను ప్రజలకు ప్రజాప్రతినిధులు, అధికారులు వివరించారు. అన్ని గ్రామపంచాయతీలలో నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో గ్రామంలోని పెద్ద చెరువుల వద్ద చెరువు పండుగ నిర్వహించారు. గ్రామం నుంచి డప్పులు, బోనాలు, బతుకమ్మలతో ఊరేగింపు నిర్వహించారు. గ్రామంలోని రైతులు, మత్స్యకారులు, మహిళలు అన్ని వర్గాల ప్రజలు చెరువు కట్ట వద్దకు చేరుకొని చెరువు గట్టుపై పండగ వాతావరణం ప్రతిబింబించేలా ముగ్గులు, తోరణాలతో అందంగా అలంకరించి చెరువు పండగ నిర్వహించారు. కట్టమైసమ్మ పూజ, చెరువు నీటికి పూజలు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు, బతుకమ్మ కోలాటాలు అలరించాయి. ఇరిగేషన్‌లో వచ్చిన ప్రగతి తద్వారా పెరిగిన పంటల ఉత్పత్తి వివరాలు, మత్య సంపద, జిల్లాల పెరుగుదల తదితర వివరాలను గ్రామ పెద్దలతో పాటు, ప్రజాప్రతినిధులు అధికారులు చెరువు



గట్టు కార్యక్రమంలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ, తహసీల్దార్ ప్రసాద్ , ఎంపీడీఓ చంద్రశేఖర్, జడ్పిటిసి సుభద్రా దేవి వాసు బాబు, స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు, స్థానిక ప్రజలు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫలించిన ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు కృషి



- ఎస్‌సి హాస్టల్ భవనం కోర్టుకు కేటాయింపు
- మరమ్మతుల నిమిత్తం నిధులు మంజూరు

దమ్మపేట, జూన్ 8 (మనం న్యూస్) : అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు కృషి ఫలించింది. జిల్లా విభజన తర్వాత కోర్టు సేవల కోసం సుదూర ప్రాంతానికి వెళ్లాల్సి వస్తుండడంతో దమ్మపేటలో కోర్టును మంజూరు చేయాలని ఎంఎల్‌ఏ సిఎంను కలిసి విన్నవించారు. దీంతో దమ్మపేట మల్లారం రోడ్‌లోని ఎస్‌సి హాస్టల్ భవనాన్ని కోర్టుకు కేటాయిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయమై అధికారులతో ఎంఎల్‌ఏ గురువారం సమావేశమై చర్చించారు. కోర్టుకు కావాల్సిన సామాగ్రి.. భవనం మార్పులు గురించి చర్చించారు. భవనం మరమ్మతుల కోసం సుమారు 20 లక్షలు నిధులు కావాలని అంచనా వేశారు. దీంతో జెడ్పీ నుంచి 5 లక్షలు మంజూరు చేస్తానని జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు తెలిపారు. మండల ప్రజా పరిషత్ నుంచి 5లక్షలు మంజూరు చేయనున్నట్లు వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున్ రావు తెలిపారు. శుక్రవారం మరమ్మతుల పనులు ప్రారంభం కానున్నాయని, అతి తక్కువ రోజుల్లో కోర్టు ఏర్పాటు కాబోతోందని తెలిపారు. ఈ సందర్భంగా కోర్టు ఏర్పాటుకు ప్రత్యేకంగా కృషి చేసిన ఎంఎల్‌ఏను, సహకరించిన స్థానిక జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీ, సర్పంచ్ లను న్యాయవాదులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు రావు జోగేశ్వరరావు, దమ్మపేట జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, సత్తుపల్లి బార్ అసోసియేషన్ ప్రసిడెంట్ శ్రీనివాస్ రావు,సెక్రెటరీ బోర్రా వెంకట్ రావు,వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున్ రావు,సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వర్లు,ఉప సర్పంచ్ దారా యుగంధర్,వార్డ్ మెంబర్ పగడాల రాంబాబు సున్నం చిట్టెమ్మ,దారా జ్యోతి, రాజిని రాంబాబు,కిన్నెర నాగరాజు, యార్లగడ్డ శ్రీనివాస్ రావు, పోతినేని శ్రీరామ వెంకట్ రావు, దమ్మపేట టౌన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యార్లగడ్డ బాబు,పానుగంటి చిట్టి బాబు,అబ్దుల్ జిన్నా, పందురి వీరబాబు, సత్యనారాయణ,రవి, భుఖ్య రాజు, రామి సెట్టి పుల్లారావు, కంభంపాటి సాయి,పసుమర్తి కృష్ణ రావు, దారా రమేష్, లాయర్‌లు రాజేందర్ ప్రసాద్, గొందె మురళి మోహన్, గాంధీ సంధ్య రాని, నలగట్ల విజయ్ కుమార్, మరేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## బేతుపల్లి చెరువు ప్రత్యామ్నాయ కాలువకు ఎన్టీఆర్ కాలువగా నామకరణం




సత్తుపల్లి టౌన్, జూన్ 8 (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య, రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి తో కలిసి సత్తుపల్లి పట్టణ శివారు చెరువు వద్ద కట్టామైసమ్మ, గంగమ్మ తల్లుల పూజ నిర్వహించారు. బేతుపల్లి చెరువు ప్రత్యామ్నాయ కాలువకు ఎన్టీఆర్ కాలువగా నామకరణం చేస్తూ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఇటీవల బెస్ట్ ఇంజనీర్ గా ఎంపికైన శ్రీనివాస్ రెడ్డి ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## మధిరలో మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన



మధిర, జూన్ 8(మనం న్యూస్): ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మధిర మండలంలో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా మధిరలోని శ్రీరస్తు కళ్యాణ మండపం, మాటూరు గ్రామంలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించి, పట్టు వస్త్రాలను కానుకగా అందజేశారు. పలు ప్రైవేట్ కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు.

## శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ రాజగోపురాన్ని ప్రారంభించిన వినోద్‌కుమార్

కరీంనగర్, జూన్ 8 (మనం న్యూస్) : కరీంనగర్ జిల్లా కేంద్రంలోని మంకమ్మతోట పురాతన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ రాజగోపురాన్ని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, నగర మేయర్ యాదగిరి సునీల్ రావుతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కు నాలుగు ప్రభుత్వ మెడికల్ కళాశాలలు మంజూరు చేసి కరీంనగర్ జిల్లా మెడికల్ కళాశాల ఈ విద్యా సంవత్సరం లో తరగతు ప్రారంభం చేయాలని ఉత్తర్వులు జారీ చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం కొత్తపల్లి సమీపంలోని సీడ్స్ కార్పోరేషన్ షెడ్లను మరమ్మతులు చేసి తరగతులు ప్రారంభం చేస్తున్నట్లు తెలిపారు. వైద్య విద్యకు కావల్సిన లాబ్స్, క్లాస్ రూం వసతి సౌకర్యాలు ఏర్పాటు చేశామని తెలిపారు. 50 ఎకరాల విస్తీర్ణం కలిగిన భూమి కాబట్టి రానున్న రోజుల్లో శాశ్వత భవనాలతో కూడిన వైద్య కళాశాల మరియు 500 పడకల హాస్పిటల్ గా మారబోతుందన్నారు. ఈ విద్యా సంవత్సరమే కళాశాలను ప్రారంభం చేయాలని మంత్రి గంగుల కమలాకర్, మేము ప్రభుత్వాన్ని కోరడంతో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు చొరవతో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నుండి అనుమతి తీసుకున్నట్లు తెలిపారు. వైద్య కళాశాలకు కావల్సిన ప్రభుత్వ టీచింగ్ ఫ్యాకల్టిని కూడ నోటిఫికేషన్ ఇచ్చి రిక్రూట్ చేసుకోవడం జరిగిందన్నారు. 100 మంది విద్యార్థుల ఇన్ టేక్ అడ్మిషన్స్ తో నిన్న రాత్రి అధికారికంగా అనుమతి రావడం జరిగిందన్నారు. ఇది జిల్లా ప్రజలకు మరియు ఎంతో మంది పేద విద్యార్థులకు ఒక శుభపరిణామం అన్నార. రాష్ట్ర ప్రభుత్వం నుండి మెడికల్ కళాశాల నిర్మాణంకు నిధులు మంజూరు చేసి... వేగవంతంగా



కళాశాల నిర్మాణం చేయాలని కోరినట్లు తెలిపారు. సంబంధించిన విషయాల పట్ల మంత్రి గంగుల కమలాకర్, నేను వేగవంతంగా నిధులు రిలీజ్ చేయించి భవన నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీస్కుంటున్నట్లు తెలిపారు. మొదటి విద్యా సంవత్సరం లోనే విద్యార్థులకు హాస్టల్ వసతి కూడ కల్పించి... వైద్య విద్యను అందిస్తామని స్పష్టం చేశారు. కరీంనగర్ నగరంలొ రెండు ప్రైవేటు మెడికల్ కళాశాల లు ఉన్నప్పటికీ అదనంగా ప్రభుత్వ మెడికల్ కళాశాల కరీంనగర్ కు రావడం చాలా సంతోషం అన్నారు. కరీంనగర్, సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి నాలుగు కొత్త జిల్లాలకు 4 ప్రభుత్వ మెడికల్ కళాశాల లు మంజూరు కావడం అనేది గమనార్హం అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక 33 కొత్త జిల్లాలు ఏర్పాటు చేస్తే 33 జిల్లాలక కొత్త మెడికల్ కళాశాలలు 500 పడకల హాస్పిటల్స్ ముఖ్యమంత్రి కేసీఆర్ మంజూరు చేయడం జరిగిం దన్నారు. తెలంగాణ రాష్ట్ర బిడ్డలకు మంచి వైద్య విద్య అందబో తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం లోనే ప్రైవేటు మరియు ప్రభుత్వ మెడికల్ కళాశాలలు కలుపుకొని మొత్తం 55 మెడికల్ కళాశాలలు ఉండటం గర్వకారణం అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం లో కూడ ఇన్ని మెడికల్ కళాశాలలు లేవని అన్నారు. తెలంగాణ రాష్ట్రం లో పుట్టిన బిడ్డల భవిష్యత్తు బంగారు భవిష్యత్తు కావాలని ముఖ్యమంత్రి కేసీఆర్ గారు మేము ఆలోచన చేశామన్నారు. మోడి ప్రభుత్వం గతంలోనే వివిధ రాష్ట్రాలకు 150 మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేయాలని ఆర్థికం గా ఆదుకున్నాయని, కానీ తెలంగాణ రాష్ట్రానికి ఒక్క మెడికల్ కళాశాల మంజూరు చేయలేదని తెలిపారు. నలుగురు బీజేపీ ఎంపీలను గెలిపించిన తెలంగాణ ప్రజానికానికి మోడి ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు. ఒక్క రూపాయి కూడ తెలంగాణ రాష్ట్ర మెడికల్ కళాశాలలకు ఇవ్వక పోవడం చాలా దారుణం అన్నారు తెలంగాణ లో 33 జిల్లాలు ఏర్పడితే ఇప్పటికీ ఒక్క నవోదయ విద్యాలయాలు మంజూరు చేయ లేదన్నారు. దీంతో తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద మద్య తరగతి పిల్లలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో సుడా చైర్మన్ జీవీ రామకృష్ణ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్, కార్పొరేటర్లు గుగ్గిల్ల జయశ్రీ, దిండిగాల మహేష్, వినోద శ్రీనివాస్, కోల మాలతి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే మత్స్య సంపద వృద్ధి

- స్వగ్రామ కుర్నపల్లి చెరువులో ఈత కొట్టిన రేగా కాంతారావు



కరకగూడెం, జూన్ 8(మనం న్యూస్) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం సమత్ భట్టుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కుర్నపల్లిలోని తన స్వగ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు చెరువును సందర్శించి అనంతరం సంబరంతో చెరువులో దూకి ఈత కొట్టారు. అదే విధంగా రైతులందరికీ మృగశిర కార్తె శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గతంలో ప్రభుత్వం చేపల పెంపకంపై దృష్టి సాధించలేదని బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే మత్స్య సంపద అధికంగా పెరుగుతుంది అన్నారు. స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత మత్స్య రంగానికి ఊపిరి పోసిన సీఎం కేసీఆర్ దే అన్నారు. రాష్ట్రంలో మత్యసంపద అభివృద్ధికి అద్భుతాలు లభించాయని పేర్కొన్నారు. ప్రభుత్వం అన్ని రంగాల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు, రాష్ట్రంలో కులవృత్తులను కాపాడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. చెరువులను అభివృద్ధి చేసి చేపలను పెంచే విధంగా అనువైన వాతావరణాన్ని ప్రభుత్వం కనిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పూజరి క్రిష్ణ, ప్రసాద్, సత్యానారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం మత్స్యరంగానికి వెన్నుముక

- కొత్తగూడెం ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావు
- జిల్లాలో ఈ ఏడాదిలోనే 743 పైగా చెరువుల్లో నూరు శాతం సబ్సిడిపై కోటి 77 లక్షల చేప పిల్లలు
- 10 చెరువులలో 51 లక్షల విలువైన 21 లక్షల రొయ్య పిల్లలు



భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 8 (మనం ప్రతినిధి) : ఉచిత చేప పిల్లల పంపిణీ పథకంతో మత్స్యరంగానికి వెన్నుముకగా నిలుస్తున్నామని కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరావు తెలిపారు. గురువారం కొత్తగూడెం పట్టణంలోని ప్రకాశం క్రీడా మైదానంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా మత్స్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ కు జిల్లా కలెక్టర్ అనుదీప్ తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉచిత చేప పిల్లల పంపిణి పథకం ఆదర్శంగా నిలిచినట్లు చెప్పారు. మిషన్ కాకతీయ పథకం ద్వారా చెరువులు పూడికతీత ఫలితంగా చెరువుల్లో నీటిసామర్థ్యం పెరగడం, తదితర కార్యక్రమాల పర్యవసానంగా జలవనరుల సామర్థ్యంతో చేపలు పెంపకానికి అనువుగా ఉన్నట్లు చెప్పారు. నిరాదరణకు గురైన మత్స్య సంపద అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు ఫలితంగా మత్స్యకారుల కుటుంబాల్లో వెలుగులు నింపామని చెప్పారు . చెరువుల్లో కొర్రమేనుతో వివిధ రకాల చేపలు, రొయ్యలు పెంపకానికి చర్యలు చేపట్టామని చెప్పారు. మూడు రోజుల పాటు జరిగే ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ను ప్రజలు సందర్శించాలని చెప్పారు. మత్స్య సంపద పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాల వల్ల ఫలితాలు వస్తున్నాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. జిల్లాలోని వివిధ సంఘాల నుండి చెరువులు ద్వారా వివిధ రకాలైన చేపలతో ఎంతో రుచికరమైన ఆహారాన్ని తయారు చేశారని అభినందించారు. ప్రజలు ఫుడ్ ఫెస్టివల్ను సందర్శించి చేపల యొక్క వంటకాలను రుచి చూడాలని చెప్పారు. చేపలు వినియోగం వల్ల మంచి ప్రోటీన్లు వసాయని ప్రజలు వినియోగించుకోవాలని చెప్పారు. భద్రాద్రి జిల్లాలో ఈ ఒక్క సంవత్సరంలోనే 743పై చిలుకు చెరువుల్లో నూరు శాతం సబ్సిడిపై కోటి 77 లక్షల చేప పిల్లలు వేసినట్లు చెప్పారు. 50 కి పైగా ఉన్ననటువంటి సొసైటిల్లో 3 వేల పైగా ఉన్నటువంటి మత్స్యకారులు, సొసైటీలో లేని జీవనం సాగిస్తున్న మత్స్యకారుల కుటుంబాలకు జీవనోపాధి కల్పించినట్లు చెప్పారు. సమీకృత మత్స్య అభివృద్ధి పథకం క్రింద 10 చెరువులకు గాను 51 లక్షల విలువైన 21 లక్షల రొయ్య పిల్ల లు వేసినట్లు చెప్పారు. మత్స్య సంపద పెరగడం వల్ల మత్స్యకారుల కుటుంబాల జీవనోపాధి పెరిగినట్లు చెప్పారు. అనంతరం చేపలతో చేసిన వివిధ రకాల ఆహారాలను తిని చాలా టేస్టీగా ఉన్నాయంటూ అభినందించారు. తదుపరి మత్స్యశాఖ సిబ్బంది శాసనసభ్యులకు, జిల్లా కలెక్టర్కు వలలను బహుమతిగా అందచేశారు. ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ ఛైర్మన్ కంచర్ల చంద్రశేఖర్రావు, గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, చుంచుపల్లి ఎంపిపి బదావత్ శాంతి, జిల్లా మత్స్యశాఖ అధికారి వీరన్న, తహసిల్దార్ క్రిష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## చెలరేగుతున్న మట్టి మాఫియా

- రామన్నపాలెంలో యథేచ్ఛగా మట్టి తవ్వకాలు

ఎర్రుపాలెం, జూన్ 8 (మనం న్యూస్): పమట్టి మాఫియా రెచ్చిపోతోంది. అనుమతులు లేకుండా మట్టి తవ్వి విక్రయిస్తూ కొందరు అక్రమార్కులు జేబులు నింపుకుంటున్నారు. రైతుల అవసరాల సాకుతో చెరువులో పెద్దపెద్ద అగాతాలుగా తవ్వేస్తూ మట్టిని తరలించుకుపోతున్నారు. కొంత మంది రాజకీయ నాయకులు మట్టి మాఫియ అవతారం ఎత్తి వ్యాపారం చేస్తూ రూ.లక్షలు గడిస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం ఉదాసీనంగా వ్యవహరించడంతో మట్టి మాఫియా ఆగడాలు మితిమీరుతున్నాయి. ఈ తవ్వకాల తంతు వెనుక నాయకుల ఆశీస్సులు ఉండటంతో మట్టి దందా జోరుగా సాగుతోంది. మండల పరిధిలోని రామన్నపాలెం గ్రామం చెరువు నుండి మట్టిని మట్టి మాఫియా తవ్వేస్తుంది. మట్టిని ట్రాక్టర్లల్లో ఖాళీ స్థలాలు, రైతుల పంట పొలాలకు తరలిస్తూ భారీగా మట్టి వ్యాపారం చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పగలు,రాత్రీ తేడా లేకుండా తవ్వకాలు చేపడుతున్నా సంబంధిత అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై ప్రజల్లో పలు అనుమానాలు వ్యక్తమ వుతున్నాయి. అధికారులకు మట్టి మాఫియా నుంచి భారీగా ముడుపులు అందడంతో చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మంగళవారం నుంచి మట్టి మాఫి యా రామన్నపాలెం గ్రామంలో చెలరేగిపోతూ మట్టి అక్రమ తవ్వకాలు చేపడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి మట్టి మాఫియా పై తగిన చర్యలు తీసుకోవాలని, మట్టి అక్రమ తవ్వకాలను అడ్డుకునేందుకు తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలని వినతి



కారేపల్లి, జూన్ 8 (మనం న్యూస్) : కారేపల్లి మండల కేంద్రంలో దేవాదాయశాఖ ఆధీనంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య గురువారం వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ కు వినతి పత్రం వైరా క్యాంపు కార్యాలయంలో కలిసి అందచేశారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ సుదీర్ఘమైన చరిత్ర కలిగిన కారేపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి ప్రహరీ గోడ నిర్మాణం, భక్తుల సౌకర్యార్థం మంచినీరు ఏర్పాటు, ఈ ఆదివారం జరిగే సంతలో విక్రయదారులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తగు ప్రతిపాదనలు చేశామన్నారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత శాఖ సహకారంతో నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేపడుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అజ్మీర వీరన్న, పప్పుల నిర్మల, మార్కెట్ డైరెక్టర్ వాంకుడొత్ నరేష్, జూపల్లి రాము, పాల్తియా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి క్వార్టర్స్‌ను డబుల్ బెడ్ రూమ్ ఇళ్లుగా మార్చి కార్మికులకు ఇవ్వాలి

- డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య



ఇల్లందు, జూన్ 08 (మనం న్యూస్) : ఇల్లందు ఏరియాలో అన్యాక్రాంతం అవుతున్న కంపెనీ క్వార్టర్స్ ను కాపాడాలని ప్రస్తుతం నివసిస్తున్న కార్మికులకు ప్రక్కన వున్న ఇంకొ క్వార్టర్ ను కలిపి డబుల్ బెడ్ రూమ్ గా మార్చి కార్మికులకు ఇవ్వాలని ఇల్లందు ఏరియా ఎస్ఓటు జీఎం మల్లారపు మల్లయ్యకి ఎఐటియుసి ప్రతినిధి బృందం వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా వర్కర్స్ యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య మాట్లాడుతూ ఇల్లందు ఏరియాలో సుమారు 1500 క్వార్టర్స్ వున్నాయని 645 మంది కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని, చాలా క్వార్టర్స్ అన్యాక్రాంతం కావడంగాకుండా అసాంఘిక కార్యకలాపాలకు నిలయాలుగా మారాయని తెలిపారు. సింగరేణి వివిధ ఏరియాల్లో మణుగూరు, భూపాలపల్లి, సత్తుపల్లి లాంటి ఏరియాలో కార్మికులకు సౌలభ్యంగా డబుల్ బెడ్ రూమ్ క్వార్టర్స్ నిర్మించారని ఇల్లందు ఏరియాలో మాత్రం లేవని అన్నారు. చాలా ఏండ్ల క్రితం నిర్మించిన క్వార్టర్స్ వలన కార్మికులకు అసౌకర్యంగా వున్నాయని, నివసిస్తున్న క్వార్టర్ ప్రక్కన ఖాళీ గా వున్న క్వార్టర్‌ను అనుసంధానం చేసి డబుల్ బెడ్ రూమ్‌గా మార్చి కార్మికులకు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బ్రాంచి ఉపాధ్యక్షులు ఎస్వీ రమణ, ఎఐటియుసి డివిజన్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ పాల్గొన్నారు.

## ఎందుకీ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

- మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చినందుకా
- కాంగ్రెస్ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్



మధిర, జూన్ 8(మనం న్యూస్): అధికారులు నాయకులు తప్ప రైతులు, ప్రజల స్పందన లేక దశాబ్ధి ఉత్సవాలు వెలవెలబోతున్నాయని, ఇచ్చిన హామీలను నెరవేర్చనందుకా ఉత్సవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ విమర్శించారు. మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ ఎందుకు ఈ దశాబ్ధి ఉత్సవాలని, రైతులకు రుణమాఫీ చేసినందుకా, రైతులకు ఉచిత ఎరువులు ఇస్తామన్న హామీ నెరవేర్చనందుకా. ఈ రైతు దినోత్సవ సంబరాలు అని ఆరోపించారు. కొత్త ప్రాజెక్టులు కట్టి రైతులకు 24 గంటలు సాగునీరు, కరెంట్ అందిస్తామని చెప్పి ఒక కొత్త ప్రాజెక్టు కూడా కట్టకుండా కాలం వెళ్లదీస్తున్నారని, ధరణి పేరుతో రైతులను ముప్పు తిప్పలు పెడుతూ వారిని తహశీల్దార్ కార్యాలయాల చుట్టూ తిప్పుతున్నారని, వారి భూమి పై వారికి హక్కు లేకుండా చేసినందుకా. ఉత్సవాలు అని ప్రశ్నించారు. మిగులు బడ్జెట్ ఉన్నా రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రజలు ఈ అబద్ధపు చేతకాని అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువస్తేనే ప్రజల సమస్యలన్నీ తీరుతాయన్నారు. ఈ సమావేశంలో మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా, మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర్ రెడ్డి, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాణావత్ వెంకటరమణ నాయక్, మండల ఐఎన్టీయూసీ అధ్యక్షుడు కోరంపల్లి చంటి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు, పారుపల్లి విజయకుమార్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జహంగీర్ ,పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు బిట్రా ఉద్దండయ్య, పట్టణ కాంగ్రెస్ నాయకులు మాగం ప్రసాద్, ఆదిమూలం శ్రీనివాసరావు, మోదుగు బాబు, రామారావు మొదలగువారు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలను నెరవేర్చకుండా దశాబ్ది ఉత్సవాలా ?

- సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు బుర్ర వెంకన్న




ఇల్లందు. జూన్ 8 (మనం న్యూస్): దశాబ్ది ఉత్సవాల పేరుతో ఆర్భాటాలు నిర్వహిస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి కెసిఆర్‌కు ఉత్సవాలు నిర్వహించే నైతిక అర్హత లేదని సిపిఐ (ఎంఎల్) ప్రజాపందా జిల్లా నాయకులు బుర్ర వెంకన్న, డివిజన్ నాయకులు ఆవుల కిరణ్, బుర్ర రాఘవులు, ఇస్లావత్ కోటేష్ పేర్కొన్నారు. ఇల్లందు మండలం బోయి తండ గ్రామంలో గురువారం సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని నిరుద్యోగాన్ని పెంచిందని ఐదు లక్షల కోట్ల అప్పులు చేసి ప్రజల నెత్తిన భారం మోపిందని విమర్శించారు. కాంట్రాక్టు వ్యవస్థ ఉండదని చెప్పిన కేసీఆర్ క్రమబద్ధీకరణ చేయడంలో విఫలమయ్యాడని విమర్శించారు. రైతులకు రుణమాఫీ చేయకుండా రైతాంగాన్ని మోసం చేశాడని, పోడు భూములకు పట్టాలిస్తానని చెప్పి కాలయాపన చేస్తూ ప్రజల్ని మభ్యపెడుతూనే ఉన్నాడని ఆరోపించారు. కేసీఆర్ ఇచ్చిన హామీల అమలు కోసం పోరాటాన్ని ఉదృతం చేస్తామన్నారు. ఈ నెల 12న జిల్లా కేంద్రంలో దీక్ష దివస్ను నిర్వహిస్తున్నామని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం ఎల్ ప్రజా పంథా గ్రామ అజ్మీర పాపన్న. అజ్మేరా సీత. ధరావత్ హరిలాల్.ప్రగతిశీల మహిళా సంఘం(పిఒడబ్ల్యు) గ్రామ నాయకురా భానోతురామి. అజ్మీర సిరి. అజ్మేరా బుల్లి.తదితరులు పాల్గున్నారు

## ప్రజా గర్జన బహిరంగ సభను జయప్రదం చేయండి




భద్రాచలం, జూన్ 8 (మనం న్యూస్): సీపీఐ పట్టణ కార్యవర్గ సమావేశం గురువారం పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి పట్టణ పార్టీ కార్యదర్శి ఆకోజు సునిల్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంపై, సింగరేణి ,ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ ,పోడు సాగుదారులందరికీ పట్టాలు,లౌకిక వ్యవస్థల పరిరక్షణకై జరుగుతున్న సిపిఐ ప్రజాగర్జన బహిరంగ సభ ను జయప్రదం చేయాలని కోరారు. అలానే భద్రా చలం టెంపుల్ సిటీ అభివృద్ధికి వెయ్యి కోట్ల రూపాయలు ఆర్థిక ప్యాకేజీ మంజూరు చేయాలి. పట్టణానికి అనుకొని ఉన్న ఐదు గ్రామ పంచాయతీలను తెలంగాణ లో కలపాలని కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఐ నాయకులు ఎస్వీఎస్ నాయుడు, మారెడ్డి శివాజీ, శివ ప్రసాద్, నరసింహులు ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి బల్లా సాయి కుమార్, మహిళా సంఘం డివిజన్ నాయకురాలు మువ్వా రామల క్ష్మి ఏఐఎస్ఎఫ్ డివిజన్ నాయకులు మారెడ్డి గణేష్, నాగరాజు, తిరుపతిరావు, ఖాదర్, ప్రదీప్ ,నాగరాజు,వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సర్వీసెస్ అభ్యర్థులకు హైదరాబాద్‌లో శిక్షణ



భద్రాచలం, జూన్ 8 (మనం న్యూస్) : 2024 సంవత్సరమునకు గాను, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) నిర్వ హించే సివిల్ సర్వీసెస్ ప్రిలి మ్స్, మెయిన్స్, ఇంటర్వ్యూ పరీక్షలు కోసం ఎస్టి, ఎస్ సి, బిసి అభ్యర్థులకు హైదరాబాదులోని రాజేంద్రనగర్‌లో ఉన్న గిరిజన ఐఏఎస్ స్టడీ సర్కిల్లో రెసిడెన్షియల్ పద్ధతిలో తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ గైడెన్స్ శిక్షణ ఇవ్వనున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ క్రిస్టిన జెడ్ చంగతు ఆదేశానుసారం ఎస్టి, ఎస్సి, బీసీ అభ్యర్థులకు ఐఏఎస్ స్టడీ సర్కిల్లో రెసిడెన్షియల్ పద్ధతిలో ఇంటిగ్రేటెడ్ గైడెన్స్ శిక్షణ కొరకు అభ్యర్థులను ఆబ్జెక్టివ్ టైపు, ఆప్టిట్యూడ్ పరీక్ష ద్వారా ఎంపిక చేస్తారని, దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల కుటుంబ వార్షికాదాయం 3 లక్షలకు మించకూడదని, అభ్యర్థులు ఈ నెల 9 నుంచి వచ్చేనెల 8వ తేదీ వరకు ఆన్లైన్ ద్వారా మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకోవాల ని తెలిపారు. మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 62 81 76 65 34 నంబర్లో అన్ని పని దినాలలో ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల లోపు సంప్రదించాలని కోరారు.

## ట్యాంక్ బండ్‌పై విద్యుత్ దీపాలు

- లైటింగ్‌ను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి



ఇల్లందు, జూన్ 8 (మనం న్యూస్): ఇల్లందు పట్టణ ప్రజలకు దాహార్తిని తీర్చే ఇల్లందులపాడు చెరువు కట్టపై నూతన హంగులతో ప్రత్యేకమైన లైటింగ్ తో ట్యాంక్ బండు ను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా బుధవారం ఇల్లందు శాసనసభ్యులు భానోత్ హరిప్రియ నాయక్ చేతుల మీదుగా ఇల్లందు ట్యాంక్ బండ్ సెంట్రల్ లైటింగ్ ప్రారంభించిన విషయం విధితమే. లైటింగ్ ఏ విధంగా పనిచేస్తుందో పరిశీలించేందుకు సాయంకాలం ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు వెళ్లి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ సాయంకాలం పిల్లలతో సరదాగా గడిపేందుకు ఇల్లందు ట్యాంక్ బండ్ లేక్ పార్క్ సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వారా రవి, సయ్యద్ ఆజాద్, అంకె పాక నవీన్ కుమార్ , కుమ్మరి రవీందర్ , 20వ వార్డ్ ఇంచార్జ్ ఎర్ర ఈశ్వర్ , మహేష్ , యువజన అధ్యక్షులు మెరుగు కార్తీక్ , సోషల్ మీడియా రాకేష్ , నాయకులు అక్కపల్లి సతీష్ , మాడిశెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీలు రవిచంద్ర , పార్థసారథి, ఎమ్మెల్యే సండ్రలకు ఘన స్వాగతం



సత్తుపల్లి టౌన్, జూన్ 8(మనం న్యూస్) : సత్తుపల్లి మండలం, నారాయణపురంలో ఘనంగా జరిగిన అభయాంజనేయ,ముత్యాలమ్మ విగ్రహాలు, బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీలు పార్థసారథి రెడ్డి, రవిచంద్ర, ఎమ్మెల్యే వెంకటవీరయ్యకు గ్రామస్తులు మేళతాళాలతో అపూర్వ స్వాగతం పలికారు. 20అడుగుల భారీ ఆంజనేయ స్వామి, బొడ్రాయి,హోమ గుండాన్ని సందర్శించి కొబ్బరికాయలు కొట్టారు. గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేశారు. ముఖ్య అతిథులకు వేద పండితులు ఆశీర్వ చనాలు పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ స్తులు, వారి బంధుమిత్రులతో కళకళలాడింది. ఈ మహోత్సవంలో ఎమ్మెల్యే వెంకటవీరయ్య ధర్మపత్ని మహాలక్ష్మి తో కలసి పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# దశాబ్ది ఉత్సవాలకు వేదికలైన చెరువు గట్లు

- బోనాలు, బతుకమ్మలతో తరలివచ్చిన మహిళలు
- పురాణీపేట్ చెరువు పండుగలో పాల్గొన్న మంత్రి ప్రశాంత్‌రెడ్డి





భీంగల్, జూన్ 8 (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలకు చెరువు గట్లు వేదికలయ్యాయి. మండుటెండల్లోనూ జలకళతో తొణికిసలాడుతున్న చెరువుల వద్దకు ఊరూరా ప్రజలు తరలివచ్చి ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. బోనాలు, బతుకమ్మలు, బాణాసంచా పేలుళ్లు, వలల ప్రదర్శనలతో ఎటు చూసినా వెల్లివిరిసిన ఉత్సాహంతో పండుగ వాతావరణం కనిపించింది. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం బాల్కొండ నియోజకవర్గం, భీంగల్ మండలంలోని పురాణీపేట్ గ్రామ శివారులోని చెన్న చెరువు వద్ద ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర రోడ్లు-భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులు పాల్గొన్నారు. పురాణీపేట్ గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి ఈ వేడుకలో భాగస్వాములయ్యారు. గ్రామ కూడలి నుండి డప్పు వాయిద్యాలు, బోనాలు, బతుకమ్మలతో మంత్రి, కలెక్టర్ లకు ఘన స్వాగతం పలికి వారితో కలిసి ప్రదదర్శనగా చెన్న చెరువు వద్దకు చేరుకున్నారు. రంగురంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను పేర్చి, ఆడపడుచులు గౌరమ్మను కొలుస్తూ బతుకమ్మ గేయాలు ఆలపించగా, మంత్రి, కలెక్టర్ సైతం పాల్గొని మహిళలను ఉత్సాహపర్చారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను ఆవిష్క రిస్తూ, చెరువుల పండుగ అట్టహాసంగా సాగింది. చెరువుల ఔన్నత్యాన్ని చాటుతూ, గోరేటి వెంకన్న ఆలపించిన గేయాల రికార్డింగులు ఆలోచింపజేస్తూ అందరిలోనూ జోష్ నింపాయి. చెరువు గట్టున కట్ట మైసమ్మకు పూజలు చేసిన మంత్రి ప్రశాంత్ రెడ్డి, తీర్థ ప్రసాదాలను చెరువు జలాల్లోకి వదిలారు. చెరువు గట్టునే స్థానికులతో కలిసి మంత్రి, కలెక్టర్ సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ నిండు కుండలను తలపిస్తున్న చెరువుల వద్ద పండుగ జరుపుకోవడం ఎంతో ఆనందం కలిగిస్తోందని, తెలంగాణ సాధన కోసం తాము పడిన కష్టానికి ప్రతిఫలం దక్కిందనడానికి చెరువు గట్లపై ఊరూరా ఉత్సవాలు నిర్వహించుకోవడం ప్రత్యక్ష సాక్ష్యంగా నిలుస్తోందని ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. సమైక్య పాలనలో నిరాదరణకు గురైన తెలంగాణ ప్రాంత చెరువులు నీళ్లు లేక బీటలు వారి కనిపించేవని, బోరుబావులు వట్టిపోయి, కరెంటు కష్టాలతో రైతులు తల్లడిల్లేవారని నాటి దుర్భర స్థితిగతులను గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో గంగాళం వంటి తెలంగాణ చెరువులు తాం బూలం (సాసర్లు)గా కుచించుకుపోయాయని ఆవేదన వెలిబుచ్చారు. తాగునీటి కోసం ప్రజలు రోడ్డెక్కి ఆందోళనలు చేయాల్సివచ్చేదని అన్నారు. మలివిడత తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ నాయకత్వంలో సబ్బండవర్ణాలు ఏకమై పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో ముఖ్య మంత్రి కేసీఆర్ తన దార్శనిక పాలనతో నాలుగైదేళ్ల స్వల్ప వ్యవధిలోనే సాగు, తాగు నీటి ఇక్కట్లను పారద్రోలారని, పల్లె పల్లెనా సమృద్ధిగా నీటి వనరులను ప్రజలకు అందుబాటులోకి తెచ్చారని మంత్రి తెలిపారు. చెరువుల్లో నీళ్లుంటే అందరి బతుకులు బాగుపడతాయని, రైతులకే కాకుండా మత్స్య కార్మికులకు, రజకులకు, వివిధ వర్గాల వారికి ఉపాధి మెరుగుపడుతుందని, ప్రజల అవసరాలకు సరిపడా నీటి వసతి లభిస్తుందని భావించి మిషన్ కాకతీయ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 45 వేళ చెరువుల్లో పూడిక తీత, కట్టలు, తూముల మరమ్మతులు వంటి ఆధునికీకరణ పనులు జరిపించారని అన్నారు. దాని ఫలితంగానే ప్రస్తుతం మండుటెండల్లోనూ చెరువులు జలకళతో అలుగులు పారుతున్నాయని అన్నారు. అంతేకాకుండా ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాలు, చెక్ డ్యామ్‌ల నిర్మాణాలతో భూగర్భ జలాలు గణనీయంగా వృద్ధి చెందాయన్నారు. ఒక్క బాల్కొండ నియోజకవర్గంలోనే 16 చెక్ డ్యాంలు నిర్మించామని, మరో 7 చెక్ డ్యామ్ లు కొత్తగా మంజూరు చేయించానని తెలిపారు. ఉత్తర తెలంగాణకు జీవనాడిగా ఉన్న శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో ఏడాది పొడుగునా నీటి నిల్వలు నిండుగా ఉండాలనే తపనతో సుమారు 2 వేల కోట్ల రూపాయలను వెచ్చిస్తూ పునరుజ్జీవ పథకం కింద రివర్స్ పంపింగ్ ద్వారా కాళేశ్వరం జలాలను మళ్లించడం జరిగిందన్నారు. అంతేకాకుండా నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు గోదావరి జలాలు అందేలా 21 వ ప్యాకేజీ పనులను 1700 కోట్ల రూపాయలతో చేపట్టడం జరిగిందని, త్వరలోనే ఈ పనులు పూర్తి కానున్నాయని తెలిపారు. వర్షాభావ పరిస్థితులు ఏర్పడినా, సాగు,తాగు నీటికి ఇబ్బంది ఉండదని భరోసా కలిపించారు. మరో పక్షం రోజుల్లో కప్పలవాగులోకి నీటిని మళ్లిస్తానని ఈ సందర్భంగా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ కోసమే పుట్టిన వ్యక్తి సీఎం కేసీఆర్ అని కొనియాడుతూ, ఆయన సారథ్యంలో తెలంగాణ సంక్షేమాభివృద్ధిలో అగ్రపథంలో పయనిస్తోందని అన్నారు. తెలంగాణ రైతాంగానికి తమ ప్రభుత్వం చేస్తున్నంతగా మేలు, దేశంలోనే మరే ప్రభుత్వాలు చేయడం లేదన్నారు.

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, మిషన్ కాకతీయ కార్యక్రమంతో చెరువులన్నీ పూర్వ వైభవాన్ని సంతరించుకున్నాయని అన్నారు. జిల్లాలో రూ. 351 కోట్లను వెచ్చిస్తూ 841 చెరువులను పునరుద్ధరించుకోవడం జరిగిందని వివరించారు. పూడిక తీత పనులతో చెరువుల్లో నీటి నిల్వ సామర్థ్యం పెరగడంతో పాటు భూగర్భ జలాలు గణనీయంగా వృద్ధి చెందాయన్నారు. దీంతో 986 చెరువులలో 18 కోట్ల రూపాయల విలువ చేసే చేప పిల్లలను ప్రభుత్వం ఉచితంగా వదిలిందని తెలిపారు. మరో ముప్పై జలాశయాల్లో ఆరు కోట్ల రూపాయలను వెచ్చిస్తూ రొయ్య పిల్లలు విడిచిపెట్టడం జరిగిందని వివరించారు. ఇదివరకు 300 అడుగుల లోతు వరకు బోర్లు తవ్వినా నీరు వచ్చేది కాదని, ప్రస్తుతం అనేక చోట్ల 60 అడుగులకే నీళ్లు పడుతున్నాయని అన్నారు. నీటి సౌలభ్యం అందుబాటులోకి రావడంతో పంటల సాగు భారీగా పెరిగిందన్నారు. వరి పంట సాగులో దేశ వ్యాప్తంగా 24 వ స్థానంలో ఉన్న తెలంగాణ, నేడు 2 వ స్థానాన్ని ఆక్రమించిందని తెలిపారు. గత యాసంగిలో దేశవ్యాప్తంగా 94 లక్షల ఎకరాల్లో వరి పంట సాగవగా, అందులో తెలంగాణ రాష్ట్రంలోనే 56 లక్షల ఎకరాలలో వరి పండించారని వివరించారు. ఒక్క నిజామాబాద్ జిల్లాలోనే ప్రతి ఏటా సుమారు 2600 కోట్ల రూపాయల విలువ చేసే ధాన్యాన్ని రైతుల వద్ద నుండి కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించడం జరుగుతోందన్నారు.ఈ కార్యక్రమంలో డీసీఓ సింహాచలం, భీంగల్ జెడ్పీటీసీ రవి, ఎంపిపి మహేష్, చేయుట స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు మధుశేఖర్, గ్రామ సర్పంచ్ శంకర్, రైతు బంధు కమిటీల ప్రతినిధులు శర్మానాయక్, లింగం, జెడ్పి కో-ఆప్షన్ సభ్యుడు మోయిజ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లోకి భారీ చేరికలు

- ఎమ్మెల్యే గణేష్ గుప్తా సమక్షంలో 200 మంది బిఆర్ఎస్ తీర్థం



నిజామాబాద్ అర్బన్ జూన్ 8 (మనం న్యూస్): నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా సమక్షంలో ఇందూర్ వాటర్ పంప్ మెకానిక్ అసోసియేషన్‌కు చెందిన రెండు వందల మంది సభ్యులు గురువారం బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా చంద్ర శేఖర్ కాలనీ సోనీ గెస్ట్ గాస్‌లో జరిగిన కార్యక్రమంలో వారికి పార్టీ కండువాలను కప్పిన ఎమ్మెల్యే వారిని సాదరంగా ఆహ్వానించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన నగర ఇందూర్ వాటర్ పంప్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతూ కిరణ్ , నుడ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్‌లు అబ్దుల్ కుద్దుస్, బాబ్ల్యూ ఖాన్, సాయి వర్ధన్, విక్రమ్ గౌడ్, మాజీ కార్పొరేటర్ చాంగు భాయ్, నాయకులు నవీద్ ఇక్బల్,అహ్మద్ అసోసియేషన్ సభ్యులు సాయిలు, రషీద్, లక్ష్మణ్, సత్య నారాయణ, నర్సింలు, సలీమ్, అజర్ అలీ, పద్మ కర్, సాజిద్ అలీ,ఖాజా బేగ్,ఖలీద్ బేగ్, పాషా కలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్రస్వామిని దర్శించుకున్న సిఎంఓ కార్యాలయ అధికారి



ఇల్లందకుంట, జూన్ 8 (మనం న్యూస్) : అపర భద్రాద్రిగా పేరొందిన శ్రీ సీతా రామచంద్ర స్వామి ఆలయాన్ని గురువారం సీఎంఓ కార్యాలయ అధికారి శ్రావణ్ కుమార్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు స్వామి వారి చిత్రపటాన్ని అందజేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సరిగొమ్ముల వెంకటేష్ పాల్గొన్నారు.

## గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక





భద్రాచలం, జూన్ 8 (మనం న్యూస్) : గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కమిటీ ఎన్నికలలో రాష్ట్ర అధ్యక్షునిగా రామావజ్జల రవికుమార్ శర్మ, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పురాణం రామప్ప శాస్త్రి, డాక్టర్ దేవులపల్లి హనుమంతరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పాలకుర్తి .వెంకట రమణ కోశాధికారిగా మరింగంటి ,రామాచార్యులు కార్యదర్శిగా బుక్కపట్నం ,రామాచార్యులు సహాయ కార్యదర్శిగా ఆర్.వి శ్రీనివాస్ శర్మ ,ప్రచార కార్యదర్శిగా బి .సత్యప్రసాద్ ఎన్నుకున్నట్లు అధ్యక్షులు తెలిపారు. కార్యవర్గ సభ్యులుగా కాదంబరి. కృష్ణశర్మ సౌమిత్రి. శేషా చార్యులు కంజర్ల .జగన్నా ధాచార్యులు కలకోట. రఘురామా చార్యు లు వెలది .శివ సాయి కుమార్ శర్మ ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లాలు కవర్ అయ్యే విధంగా రాష్ట్ర కమిటీని విస్తృత పరచడం జరుగుతుందని నూతన అధ్యక్షులు రవికుమార్ శర్మ తెలియజేశారు. ఇప్పటివరకు కొనసాగుతున్న జిల్లా కమిటీలు, డివిజన్ కమిటీలు ఇకముందు కూడా కొనసాగుతాయని తెలియ జేశారు. త్వరలో జిల్లాల వ్యాప్తంగా సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని నూతన రాష్ట్ర కమిటీ తెలియజేసింది.

## ఏన్కూరు తహసిల్దార్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు

- లంచం తీసుకుంటూ పట్టుబడ్డ తహశీల్దార్
- 24 కుంటలకు రూ.5వేలు డిమాండ్





ఏన్కూరు, జూన్ 8 (మనం న్యూస్): ఏన్కూరు తహసి ల్దార్ కార్యాలయంలో రూ.3వేలు లంచం తీసుకుంటూ తహసి ల్దార్ మహమ్మద్ షా ఖాసీం గురువారం పట్టుబడ్డారు. పక్క సమాచారంతో ఖమ్మం అవినీతి నిరోధక శాఖ డీసీపీ డి.సూర్య నారాయణ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి.. మండల పరిధిలోని భద్రుతండా గ్రామానికి చెంది న రైతు బానోతు రామకృష్ణ అనే రైతు సర్వే నెంబర్ 130లో తన తల్లి భోజ్యా పేరు మీద ఉన్న 24 కుంటల భూమిని పట్టా చేయించేందుకు ఎమ్మార్వో ఖాసింను సంప్రదించాడు. అందుకు ఎమ్మార్వో రూ.5వేలు డిమాండ్ చేయగా రూ.3వేలకు ఒప్పందం చేసుకున్నారు. దీంతో రామకృష్ణ ఖమ్మం అవినీతి నిరోధక శాఖ అధికారులను సమాచారం అందించాడు. గురువారం పక్క ప్రణాళికతో ముందుగా చేరుకున్న అవినీతి నిరోధక శాఖ అధికారులు ఎమ్మార్వోను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఖమ్మంలోని తహసిల్దార్ ఇంటి వద్ద కూడా సోదాలు చేస్తున్నట్లు ఏసీబీ డీసీపీ తెలిపారు.

## జర్నలిస్టుల కంటి వెలుగు శిబిరం విజయవంతం

- రెండవ రోజు 105 మంది జర్నలిస్టులకు పరీక్షలు
- వైద్య ఆరోగ్యశాఖకు కృతజ్ఞతలు తెలిపిన టియుడబ్ల్యూజే (ఐజేయు), ఖమ్మం ప్రెస్ క్లబ్



ఖమ్మం, జూన్ 8(మనం న్యూస్) : టియుడబ్ల్యూజే (ఐజేయు) ఖమ్మం నగర కమిటీ, ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సౌజన్యంతో రెండు రోజులపాటు ఖమ్మం జిల్లా పరిషత్ ప్రాంగణంలో నిర్వహించిన కంటి వెలుగు శిబిరం విజయవం తమైంది. శిబిరంలో గురువారం రెండవ రోజు 105 మంది జర్నలి స్టులకు కంటి పరీక్షలు నిర్వహించి రీడింగ్, సైట్ కంటి అద్దాలు అంద జేశారు. తొలి రోజు శిబిరాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి.మాలతి, టీయూడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.రామనారాయణ ప్రారంభించిన విషయం తెలిసిందే. కంటి వెలుగు శిబిరాన్ని, కంటి పరీక్షలను వారు ప్రారంభించి రీడింగ్, సైట్ కంటి అద్దాలు కొన్నింటిని అప్పటికప్పుడే అందజేశారు. రెండవ రోజు అదే రీతిలో కంటి పరీక్షలు నిర్వహించగా, వైద్యులు అద్దాలు అందజేశారు. జర్నలిస్టు యూనియన్ ఖమ్మం నగర కమిటీ అధ్యక్షులు, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మైస పాపారావు అధ్యక్షతన జరిగిన ఈ రెండు రోజుల కార్యక్రమంలో మొత్తం 199 మంది పరీక్షలు చేయించుకున్నారు. కంటి వెలుగు శిబిరం ముగింపు సందర్భంగా అధ్యక్షులు మైస పాపా రావు, నగర కమిటీ కార్యదర్శి, అక్రిడేషన్ కమిటీ మెంబర్ చెరుకుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా కంటి వెలుగు శిబిరాన్ని ఏర్పాటు చేసేందుకు సహకరించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు, జిల్లా కలెక్టర్ గౌతంకు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు, పాల్గొన్న ప్రజా ప్రతినిధులకు, జర్నలిస్టు యూనియన్ నాయకులకు, జర్నలిస్టులకు, వారి కుటుంబాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి.మాలతి , డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రాంబాబు, కంటి వెలుగు శిబిరంలో కంటి వైద్య నిపుణులు డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ నిత్య, ఆప్తమెట్రిస్ట్ డాక్టర్ లోహిత, పారామెట్రిక్ ఆప్తాలమిక్ ఆఫీసర్ లు డాక్టర్ ప్రవీణ్, వీణ, ఏఎన్ఎంలు లక్ష్మి, పద్మావతి, వైద్య సిబ్బంది, ఆశ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆరేం వరలక్ష్మి

- తెలుగుదేశం పార్టీలో 40 సంవత్సరాల ప్రస్థానం
- ఆవిర్భావం నుంచి ఆరేం రామయ్య దంపతులు పార్టీ వెన్నంటే
- తెలంగాణ రాష్ట్రంలో టిడిపి తరపున గెలిచిన ఏకైక ఎంపీపీ
- ఆదివాసి మహిళకు పార్టీలో సముచిత స్థానం

ఏన్కూరు, జూన్ 8(మనం న్యూస్): అది ఒక మారుమూల గిరిజన గ్రామం. కనీస సౌకర్యాలు లేని గ్రామం. అటువంటి గ్రామం నుంచి సింగరేణి కాలరీస్ కంపెనీలో ఉన్నతాధికారిగా ఉద్యోగ సేవలు అందించి, ఉద్యోగ విరమణ అనంతరం ఆ గ్రామంతో పాటు మండలంలోని అనేక సమస్యలను అత్యున్నత స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార మార్గాలు కనుగొంటూ గ్రామాల అభివృద్ధికి పాటుపడుతున్న నిత్య కృషివలుడు, తెలుగుదేశం పార్టీ వీర విధేయుడు ఆయనే మండల పరిధిలోని ఒంటిగుడిసె గ్రామ నివాసి, ఎంపీపీ వరలక్ష్మి భర్త ఆరేం రామయ్య. తెలుగుదేశం పార్టీలో 40 సంవత్సరాల సేవలను గుర్తించి తన కుటుంబానికి రాష్ట్రస్థాయిలో ప్రధాన కార్యదర్శిగా పార్టీ ఎంపిక చేసింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీలో వారి ప్రస్థానం గురించి 'కృషి ఉంటే మనుషులు రుషులవుతారు మహా పురుషులవుతారు.' ఇది అరేం రామయ్యకు అక్షరాల వర్తిస్తుంది. రామయ్య పుట్టింది కారేపల్లి మండలం మూల పోచారం. కుటుంబం స్థిరపడింది ఏన్కూరు మండలం. రామయ్య ఏన్కూరు, జూలూరుపాడు మండలాల్లో అందరూ బాగా గుర్తిస్తారు. ఈ మండలాలతో ఆయనకు విడదీయరాని బంధం ఉంది. ప్రతి ఒక్కరికి సుపరిచితుడు. ఇక ఆయన రాజకీయ ప్రస్థానం గురించి.. 1982 తెలుగుదేశం పార్టీ ఆవిర్భావించింది. ఎన్టీఆర్ ఆశయాలకు ఆకర్షితుడై పార్టీలో చేరారు. ఆయన రాజకీయ గురువు చేకూరి కాశయ్య. 1987లో మండల వ్యవస్థ ఏర్పడింది. మొట్టమొదటి మండల పరిషత్ ఎన్నికలు వచ్చాయి. ఆ సమయంలో ఆరేం రామయ్య ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్నారు. ఉద్యోగానికి రాజీనామా చేసి మండల పరిషత్ ఎన్నికలలో ఏన్కూరు ఎంపీపీగా పోటీ చేశారు. ఆనాడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీ రామారావు సైతం రామయ్య తరపున ఎన్నికల ప్రచారం చేశారు. కేవలం 27 ఓట్ల తేడాతో రామయ్య ఓటమిపాలయ్యారు. ఏనాటికైనా తెలుగుదేశం పార్టీ తరపున ప్రజాప్రతినిధిగా ఎన్నికై ప్రజా సేవ చేయాలని ఆయన కోరిక. ఆ రోజు నుండి నేటి వరకు తెలుగుదేశం పార్టీని వీడలేదు. పార్టీ అభివృద్ధి కోసం సొంత నిధులు వెచ్చించి పార్టీని ముందుకు నడిపిస్తున్నారు. టేకులపల్లి మండలం కోయగూడెం గ్రామానికి చెందిన పూనెం వీరభద్రం కుమార్తె వరలక్ష్మిని వివాహం చేసుకున్నారు. వీరభద్రం కుటుంబం కూడా రాజకీయంగా తెలుగుదేశం పార్టీ సభ్యులే కావటం రామయ్యకు కలిసి వచ్చింది. 90వ దశకంలో రామయ్య సింగరేణి కాలరీస్ లో ఉద్యోగంలో చేరారు. ఏ ప్రాంతంలో విధులు నిర్వర్తించిన ఏన్కూరు, జూలూరుపాడు మండలాలతో రాజకీయ సంబంధాలు కొనసాగిస్తూనే ఉన్నారు. దానితో పాటు పాఠశాలల్లో ఎన్నో దాతృత్వ కార్యక్రమాలు సైతం చేస్తూ వచ్చారు. పాఠశాలలో మొక్కల రక్షణకు ట్రీగారడ్స్ ఏర్పాటు, పదవ తరగతి చదువుతున్న పిల్లలకు ప్రత్యేకంగా ఉపాధ్యాయులను ఏర్పాటు చేసి శిక్షణ తరగతులు ఏర్పాటు చేయించేవారు. అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు ఇచ్చేవారు. ఉద్యోగ బాధ్యతల వల్ల సమన్వయం కుదరక రాజకీయాల్లో తన సతీమణిని ప్రోత్సహించేవారు. ఆమె స్వతహాగా రాజకీయ కుటుంబం నుంచి రావటం వల్ల ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారం కోసం కృషి చేసేవారు. ఈ విధంగా వరలక్ష్మి ప్రజలలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి 2014లో జరిగిన మండల పరిషత్ ఎన్నికలలో నాచారం ఎంపీటీసీగా గెలుపొందారు. ఆనాడు తెలుగుదేశం పార్టీకి మెజారిటీ స్థానాలు వచ్చాయి. ఎంపీపీ కావాల్సిన వరలక్ష్మికి తృటిలో అవకాశం చేజారిపోయింది. నిరుత్సాహపడకుండా ప్రజల్లో ఉంటూ మండల రాజకీయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించారు. రామయ్య సైతం ఉద్యోగ విరమణ పొంది సొంత మండలానికి చేరుకున్నారు. 2019లో మండల పరిషత్ ఎన్నికలు హోరాహోరీగా జరిగాయి. తెలంగాణ రాష్ట్ర సమితి దూకుడుకు ఏ పార్టీ కూడా నిలబడ లేకుండా పోయింది. రాష్ట్రం మొత్తం మీద టిఆర్ఎస్ ప్రభంజనాన్ని సైతం ఎదుర్కొని ఏన్కూరు ఎంపీపీగా తెలుగుదేశం పార్టీ గెలిచి నిలబడింది. ఇదంతా ఆరేం రామయ్య రాజకీయ వ్యూహ ప్రతివ్యూహాలతో సాధ్యమైంది. అధికార పార్టీ ఎన్ని ప్రలోభాలకు గురి చేసిన ఆదివాసి బిడ్డలైన రామయ్య దంపతులు నీతి, నిబద్ధతతో పార్టీ పక్షాన నిలిచారు. దీంతో రాష్ట్రస్థాయిలో తెలుగుదేశం పార్టీలో రామయ్య దంపతులకు తిరుగులేని గుర్తింపు వచ్చింది. స్వయాన పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు రామయ్య దంపతులను ఆహ్వానించి, అభినందించారు. చంద్రబాబు నాయుడు దృష్టిలో ప్రత్యేక స్థానం సంపాదించారు. డిసెంబర్ నెలలో ఖమ్మంలో జరిగిన సభ విజయవంతం కావడంతో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్తేజం పెల్లు బికింది. దీంతో పార్టీని ప్రజలకు చేరువ చేసే కార్యక్రమాల్లో భాగంగా నూతన కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. దానిలో భాగంగా ఆరేం వరలక్ష్మిని తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించారు. తెలుగుదేశం పార్టీ తరుపున వైరా శాసనసభ నియోజకవర్గం నుంచి పోటీ చేయాలనే వారి ఆశకు ఊతం లభించినట్లయింది. నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజలకు చేరువవుతున్న ఆరేం రామయ్య దంపతులకు నియోజకవర్గ ఎమ్మెల్యేగా సేవ చేసే భాగ్యం కలగాలని వారిని అభిమానించే ప్రజలు కోరుకుంటున్నారు.





ఆరెం వరలక్ష్మీ, ఆరెం రామయ్య

# ప్రజల జీవనావృద్ధి కోసమే చెరువుల అభివృద్ధి

- చెరువుల పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే కూసుకుంట్ల



మునుగోడు జూన్ 8 (మనం న్యూస్) : ప్రజల జీవనాభివృద్ధి కోసమే చెరువుల అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం మండల పరిధిలోని పెద్ద చెరువులో నిర్వహించిన చెరువుల పండుగ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నా రు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాకతీయుల కాలంలో నిర్మించిన చెరువులు సరైన నిర్వహణ, పర్యవేక్షణ లేని కారణంగా పూడిపోవడం, ఆక్రమణలకు గురయ్యాయని చెప్పారు. వీటిని పరిరక్షి ంచి వాటికి పూర్వవైభవం తీసుకురావాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఎంతగానో కృషి చేసిందన్నారు.మిషన్ కాకతీయ కార్యక్రమం క్రింద రాష్ట్రంలో ఉన్న 46,623 చెరువు కట్టలను పటిష్టపర్చడం, తూములు, కాలువల మరమ్మతులు వంటి అభివృద్ధి చేపట్టారని తెలిపారు. దీంతో నేడు చెరువులు నిండుగా నీటితో కళకళ లాడుతున్నాయని వివరించారు. చెరువుల అభివృద్ధి తో పాటు పరిసరాలు ఎంతో సుందరంగా మారి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం లభిస్తుందని అన్నారు. నూతన రిజర్వాయర్‌ల నిర్మాణం, చెరువుల పునరుద్ధరణ, చెక్డ్యాంల నిర్మాణం తో గణనీయంగా భూగర్బ జలాలు పెరిగాయని, తద్వారా సాగుభూమి విస్తీర్ణం పెరిగి పంటల దిగుబడి భారీగా పెరిగిందని వెల్లడించారు. చె రువుల పునరుద్ధరణతో భూగర్భజలాలు వృద్ధి చెందాయని పేర్కొన్నా రు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని నీటి వనరులలో చేప పిల్లలను విడుదల చేయడం వలన అటు మత్స్యకారులు, సమృద్ధిగా సాగునీటి లభ్యతతో రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని చెప్పారు. అనంతరం దశాబ్ది ఉత్సవాల సందర్భంగా చెరువు కట్టపై ప్రతిష్టించిన పోతురాజ్ దేవుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, జడ్పిటీసీ నారబోయిన స్వరూప రాణి, సర్పంచ్ మిర్యాల వెంకన్న, ఎంపిటీసీలు బొడ్డు శ్రావణి, ఎంపీడీవో విజయభాస్కర్, ఐబీ డీఈ ప్రేమ్ కుమార్, కార్యదర్శి మురళీమోహన్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బండ పురుషోత్తం రెడ్డి, నాయకులు బొడ్డు నాగరాజు గౌడ్, పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, ఈద శరథ్ బాబు, ఎడవల్లి సురేష్, పందుల నరసింహ, వనం సురేష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చేపలు ఆరోగ్యకరమైన ఆహారం

- అందుకే ఉచిత చేప పిల్లల పంపిణీ
- చెరువు పండగ కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే



నల్లగొండ, జూన్ 8 (మనం ప్రతినిధి) : గత పాలకుల కాలంలో చెరువులు కుంటలు వాగులల్లో కంపచెట్లు మొలుచేదని స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. గురువారం ఎన్జీ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా చేపల పండుగ కార్యక్రమాన్ని మత్స్యశాఖ జిల్లా అధికారి వెంకయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన మూడు రోజుల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వంలో ప్రాజెక్టులు పూర్తి చేసుకొని మిషన్ కాకతీయ ద్వారా చెరువులు, కుంటలు, వాగులు నిండుకుండల జలకలాడుతున్నాయని అన్నారు. చేపలు మంచి ఆరోగ్యకరమైన ఆహారం అని గుర్తించి కేసీఆర్ ప్రతి సంవ త్సరం కోట్లల్లో ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేయడం జరుగు తుందన్నారు. అందుకే వాగుల్లో కుంటలల్లో ఎక్కడపడితే అక్కడ చేప లు దొరుకుతున్నాయని అన్నారు. ముదిరాజులు, గంగ పుత్రులు, మత్స్యకారులను గుర్తించి వారి అభివృద్ధికి కృషి చేస్తు కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. అన్ని విధాలుగా సమకూర్చుతున్నందుకు పండగ చేసుకోవడం జరుగుతుం దని కేసీఆర్ కి మనమందరం సహకరించాలని కోరారు. ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్స్‌లో ఏర్పాటు చేసిన వంటకాలను పరి శీలించారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్య క్షులు శ్రావణ్ కుమార్, సూపర్డెంట్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, బోయి నపల్లి శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్ ,సింగం రామ్మోహన్రావు, సింగం లక్ష్మి, బోల వెంకట్ ముదిరాజ్, లోకరబోయిన వెంకటరమణ ముది రాజ్, అంబటి వెంకన్న, ముదిరాజులు మత్స్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంబానికి ముందు ఆటపాట కార్యక్రమాన్ని నిర్వహించారు.

## శోభారాణి మృతిపై వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలి



మిర్యాలగూడ, జూన్ 8 (మనం న్యూస్) : వడ్డెరవృత్తిదారుడు దండుగుల.వెంకన్న కూతురు దండుగుల శోభారాణి గత నెల 27న సాయంత్రం వైష్ణవి అపార్ట్మెంట్ లో మృత్తిచెందిన సంఘటనపై. ప్రజా సంఘాల కార్యాలయం ఆఫీసు మిర్యాలగూడ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు.విఘ్నేశ్, రాష్ట్ర నాయకులు వరికుప్పల.ము త్యాలు మాట్లాడుతూ కొంతమంది ఇంటి వద్ద ఉన్న దండుగుల శోభారాణి కి పోను చేసి వైష్ణవి అపార్ట్మెంట్ కు పిలిచి, అక్కడ వచ్చిన శోభారాణి ని లైగింకంగా వేదించిడంతో శోభారాణి ప్రతిఘటించడంతో పథకం ప్రకారం హత్యను ఆత్మహత్య గా చిత్రీకరిస్తున్నారని అన్నారు. శోభారాణి మృత్తిపై సమగ్ర విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు.మెబైల్ డాటా మరియు సిసి కెమెరాల పుటేజిల ఆధారంగా డియస్ పి. ఆధ్వర్యంలో విచారణ జరిపి, శోభారాణి మృత్తిపై రీ పోస్టుమార్టం చేయాలని డిమాండ్ చేశారు. అసలు నేరస్థులను శిక్షించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దండుగుల. శోభరాణికి జరిగే వరకు వడ్డెర వృత్తిదారుల సంఘం అండ ఉంటుం దని తెలిపారు. శోభారాణి కి కుటుంబాకి న్యాయం జరగనియెడల రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన తీవ్రంగా చేస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో దండుగుల.వెంకన్న,దండుగుల. అలివేలు,వేముల వెంకటేష్,దండుగుల.నాగలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## తిప్పర్తి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ధర్మ




తిప్పర్తి, జూన్ 8 (మనం న్యూస్) : తిప్పర్తి ఎస్సైగా నకిరేకంటి ధర్మ గురువారం బాధ్యతలు స్వీకరించారు .తిప్పర్తి ఎస్సైగా పనిచేసిన వాస ప్రవీణ్ కుమార్ నల్గొండ డి సి ఆర్ బి కు బదిలి అయ్యారు .ఈ సందర్బంగా ఎస్సై ధర్మ మాట్లడుతూ ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు .యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సుచించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి



మిర్యాలగూడ, జూన్ 8(మనం న్యూస్) : మిర్యాలగూడ పట్టణంలోని బండి కన్వెన్షన్ హాల్లో జరిగిన మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులు సోదరుడు క్రీ శే: మట్టపల్లి సోమయ్య కుమారుడు సునీల్ - సరితల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నల్గొండ జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి. ఎంపీపీ నూకల సరళ , పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, మండల రైతు బంధు సమితి అధ్యక్షులు గడగోజు ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

## నడిగూడెం గ్రామంలో ఘనంగా దశాబ్ది ఉత్సవాలు

నకిరేకల్, జూన్ 8 (మనం న్యూస్) : నకిరేకల్ మండలంలోని నడిగూడెం గ్రామంలో దశాబ్ది ఉత్సవాలు గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు.గ్రామ ప్రజలు, మహిళలు, బొనలు,కోలాటలు, బతుకమ్మ లతో గ్రామపంచాయతి నుండి చెరువు వరకు బారి ర్యాలీ తో కలిసి వెళ్ళారు.ఈ కార్యక్రమంలో నడిగూడెం సర్పంచ్ మాద నాగరాజ్ గౌడ్, ఉప సర్పంచ్ రాచకొండ గోవిందు, ఎంపీటీసీ లోడ సాగర్, మాదారామరాజు గౌడ్ మాజీ ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్స్ మాదా వెంకట్, మాదా శీను సంధ్య, నడిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు మాధ వెంకట్, మాదా నరేందర్ ,యూత్ అధ్యక్షుడు ,తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన నకిరేకల్ ఎంపిపి



నకిరేకల్, జూన్ 8,(మనం న్యూస్) : స్థానిక మండల విద్య కార్యాలయంలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ప్రభుత్వం ద్వార జారి అయిన ఉచిత పాఠ్యపుస్తకాలు అందజేసిన ఎంపీపీ అనంతరం ఎంపిపి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక చోరవతో ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులతో ఉన్నతమైన విద్యను అందిస్తున్నారని, పేద విద్యార్థులను ఉన్నతస్థాయిలో వుంచడమె ముఖ్యమంత్రి లక్ష్యమని ఎంపిపి అన్నారు.

## ఘనంగా చెరువుల పండుగ



త్రిపురారం, జూన్ 8(మనం న్యూస్) : త్రిపురారం మండలం కేంద్రంలో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం చెరువుల పండగ పురస్కరించుకొని త్రిపురారం మండల కేంద్రంలో బోనాలు కోలాటాలతో ప్రదర్శన నిర్వహిస్తూ చెరువు వద్దకు బయలుదేరడానికి సిద్ధంగా ఉన్న నాయకులు మహిళలు గ్రామ సర్పంచ్ అనుముల శ్రీనివాసరెడ్డి, నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మరల చంద్రారెడ్డి, అనంతరెడ్డి, కార్యదర్శి వెంకటేశ్వర్లు, శ్యాంసుందర్ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. బాబుసాయిపేటలో. త్రిపురారం మండలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం చెరువుల దినోత్సవం పురస్కరించుకొని త్రిపురారం మండలం బాబుసాయిపేట గ్రామంలో బోనాలు బతుకమ్మలు కోలాటాలతో చెరువు వద్దకు బయలుదేరిన టిఆర్ఎస్ నాయకులు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అమలు కాని హామీలపై సమాధానాలు ఇవ్వండి

- విలేకరుల సమావేశంలో జూలకంటి



మిర్యాలగూడ, జూన్ 8(మనం న్యూస్) : దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కానీ విషయంపై ప్రజలకు సమాధానం చెప్పాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు గురువారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారని రోజుకు ఓశాఖ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుతున్నారని తెలిపారు ఈ సంబరాలలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమం గురించి వివరిస్తూ గొప్పలు చెప్పుకుంటున్నారని చెప్పారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదని వాటి విషయంపై ప్రజలకు వివరించాలన్నారు సాగునీటి ప్రాజెక్టులు పూర్తయ్యాయని చెబుతున్నప్ప టికీ పాలమూరు-రంగారెడ్డి, డిండి, ఉదయ సముద్రం, ఎస్ ఎల్ బి సి టన్నల్ ప్రాజెక్టుల పనులు పూర్తి కాలేదని చెప్పారు ఈ పనులు పూర్తయి ఎందుకు అవసరమైన నిధులు మంజూరు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు. నిధుల విడుదలలో జాప్యం చేయడంతో పాటు వివక్ష చూపుతున్నారని చెప్పారు. పూర్తిస్థాయిలో ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి కాలేదని అన్నారు. లిఫ్టులు మరమ్మతులకు నోచుకోక శిధిలాస్థానికి చేరుకుంటున్నాయని పోయారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో అనేక ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని వెంటనే పూర్తి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలన్నారు ఏకకాలంలో రుణమాఫీ అమలు చేసి రైతుల కష్టాలను తీర్చాలన్నారు. పోడు భూముల సమస్యలను పరిష్కరించి ధర్నా చేస్తున్న ప్రతి రైతుకు పట్టాలు ఇవ్వాలని కోరారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, మూడు ఎకరాల భూ పంపిణీ పై సమాధానం చెప్పాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర జిల్లా కమిటీ సభ్యులు వినోద్ నాయక్, పరుశురాములు, ఎండి అంజద్, నాయకులు రామారావు, సోమయ్య, మల్లయ్య,జాతంగి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం




చండూరు, జూన్ 8(మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లమల్ల కృష్ణారెడ్డి పిలుపు మేరకు చండూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డేపల్లి భాస్కర్ సాగర్ ఆధ్వర్యంలో చండూరు మున్సిపల్ కేంద్రంలో తెలంగాణ ఇచ్చిన పార్టీ తెలంగాణ ఇచ్చిన దేవతగా సోనియా గాంధీ చిత్రపటానికి పాలభిషేకం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మరియు మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చలమల్ల కృష్ణారెడ్డి గారు హాజరైనారు. ఇట్టి కార్యక్రమంలో వడ్డేపల్లి భాస్కర్ సాగర్, మల్దుర్కర్ దేవా, బొమ్మ కంటి శేఖర్, రహీం బాబా, సయ్యద్ జావిద్, వంగూరి యాదయ్య, మాస కృష్ణ, కురుపాటి గణేష్, చొప్పరి రాజు, మహమ్మద్ రఫీ, రాపోలు వెంకటేశం, శ్రీనివాస్ రెడ్డి, ఆవుల అశోక్, సోము లింగస్వామి, పాలకూరి నాగరాజు, మహమ్మద్ ఖలీల్, సమీర్, తదితరులు పాల్గొన్నారు

## వెజ్, నాన్ వెజ్ మార్కెట్ ప్రారంభానికి నోచుకునేది ఎప్పుడో



నాగార్జునసాగర్, జూన్ 8 (మనం న్యూస్) : నందికొండ మున్సిపాలి టీ పరిధిలో టియుఎఫ్ఐ, ఎస్ డి ఎఫ్ 25 కోట్ల రూపాయల నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనులలో ప్రత్యేకంగా నిర్మిస్తున్న వెజ్, నాన్ వెజ్ మార్కెట్ కాంప్లెక్స్ ఒకటి. ఈ మార్కెట్ నిర్మాణ పనులు నేటికి నత్తనడకన కొన సాగుతున్నాయి. మార్కెట్ నిర్మాణానికి శంకుస్థాపన జరిగి మూడేళ్లు పూర్తికావస్తున్నా నిర్మాణ పనులలో జాప్యం, ఇప్పటికి పనులు ముందుకు సాగకపోవడం గమనార్హం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినతరు వాతదాదాపుఆరుసం వత్సరాలకు నందికొండ నూతన మున్సిపాలిటీగా ఏర్పడింది. ఆ తరువాత ఉప ఎన్నికలో ఇచ్చిన హామీలో భాగంగా నందికొండ మున్సిపాలిటీ అభివృద్ధి పనులలో వెజ్, నాన్ వెజ్ మార్కెట్ కాంప్లెక్స్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ కాం ప్లెక్స్ నిర్మాణానికి స్థానిక బీ ఆర్, డామ్ డివిజన్ కార్యాలయం ఎదు రుగా ఎకరం స్థలాన్ని ప్రభుత్వం కేటాయించడం జరిగింది. ఉప ఎన్ని కల సమయంలో నల్లగొండ జిల్లా ఇన్చార్జ్ మంత్రి జగదీష్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం జరిపించారు, వెంటనే నిర్మాణదశ పనులు ప్రారంభ మయ్యాయి. రాను,రాను ఈ పనులు నత్త నడకకు దారితీసాయి ఈ నిర్మాణ పనులు ఈ విధంగా నత్తనడకన కొనసాగ టానికి అధికారుల నిర్లక్ష్యమో, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపమో తెలియడం లేదు.గత మార్చి 28వ తేదీన నందికొండలో మున్సిపాలిటీ అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ కుష్బూ గుప్తా ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ విషయమై సంబంధిత అధికారులను అడిగితే బడ్జెట్ లేదు అనే సమాధానం చెబుతున్నారు.వెంటనే ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని నిర్మాణ పనులలో జాప్యం జరగకుండా పనులు వేగవంతం చేయవ లసిన అవసరం ఎంతైనా ఉన్నది.

## పుట్టిన రోజు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వేదాస్ వెంకయ్య



నకిరేకల్, జూన్ 8,(మనం న్యూస్) : నకిరేకల్ పట్టణంలోని గుడిపాటి ఫంక్షన్ హాల్‌లో జరిగిన యూత్ కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షులు గుండా జలంధర్ రెడ్డి తమ్ముడు గుండా నరేందర్ రెడ్డి కళ్యాణి గార్ల కుమారుని పుట్టిన రోజు కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన మాజీ శాసనసభ్యులు వేదాస్ వెంకయ్య మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వేదాస్ శ్రీధర్ కుమార్. ఈ కార్యక్ర మంలో ఎస్సీ సెల్ నకిరేకల్ మండల అధ్యక్షులు కొత్తపల్లి సైదులు, ఎస్సీ సెల్ నాయకులు కొత్తపల్లి సతీష్, గణేష్, రాజు, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన రసమయి

తిమ్మాపూర్, జూన్ 8 (మనం న్యూస్) : కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఇందిరానగర్ గ్రామంలో దివంగత మాజీ సర్పంచ్ కాటిక రాజమౌళి జ్ఞాపకార్థం నెలకొల్పిన డాక్టర్ బిఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ గురువారం ప్రారంభించారు. ముందుగా గ్రామంలో ముదిరాజ్ సంఘ భవనాన్ని ప్రారంభించి, సి.సి రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా సర్పంచ్ వినోద మాట్లాడుతూ అంబేద్కర్‌ల విగ్రహాలను గ్రామంలో పెట్టించాలన్న తన భర్త రాజమౌళి ఆశయం మేరకు గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టడం గర్వంగా ఉందన్నారు. రసమయి మాట్లాడుతూ భర్త ఆశయం కొరకు గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పిన సర్పంచ్ వినోదను అభినందించారు. మాజీ సర్పంచ్ దళిత నాయకులు కాటిక రాజమౌళి అంబేద్కర్ ఆశయ సాధన కొరకు, రాజ్యాం గాన్ని సామాన్య ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఎంతో కృషి చేశాడని, అతను భౌతికంగా దూరమైన అంబేద్కర్ ఆశయాలతో ఎల్లప్పుడూ అందరితో ఉంటార న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు కొత్త తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు ఇనుకొండ జితేందర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రావుల రమేష్, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నియోజ కవర్గం అధ్యక్షులు గంగిపల్లి సంపత్, మాజీ సర్పంచ్ మెంగని రమేష్, సర్పంచులు బోయిని కొమరయ్య, మండల కో ఆప్షన్ తాజుద్దీన్, బిఅర్ఎస్ గ్రామ శాక అధ్యక్షులు ఆవుదుర్తి రాంకిషన్, ఎలుక ఆంజనే యులు, పార్నంది జలపతి, తదితరులు పాల్గొన్నారు.



# న్యాయం చేయండి..

## ఐసీసీను ఆశ్రయించిన పీసీబీ!

ఆసియా కప్ 2023 వేదిక విషయంలో కొన్ని రోజులుగా పెద్ద గొడవ జరుగుతున్న విషయం తెలిసిందే. పాకిస్తాన్కు ఈ టోర్నీ ఆతిథ్య హక్కులు దక్కాయి. అయితే తమ జట్టును పాక్కు పంపడం కుదరదని బీసీసీఐ తేల్చిచెప్పింది. అయితే భారత్ కనుక తమ దేశానికి రాకుంటే.. భారత్లో జరిగే వన్డే వరల్ కప్పు తాము బాయ్కాట్ చేస్తామని పాక్ బెదిరించింది కూడా. అయినా సరే బీసీసీఐ మాత్రం దిగిరాలేదు. తమ జట్టును పాక్కు పంపడం కుదరదని, కాబట్టి ఆసియా కప్ను తటస్థ వేదికలో నిర్వహించాలని డిమాండ్ చేసింది. తమ హోస్టింగ్ హక్కులు కోల్పోవడానికి పాకిస్తాన్ సుముఖంగా లేదు. ఈ క్రమంలో పీసీబీ (పాకిస్తాన్ క్రికెట్ బోర్డు) చైర్మన్ నజామ్ సేథీ కొత్త ప్రతిపాదన చేశాడు. ఆసియా కప్పు రెండు దశల్లో నిర్వహించాలని నజామ్ సేథీ చెప్పాడు. ఒక దశలో పాకిస్తాన్, మిగతా జట్ల మ్యాచులు జరుగుతాయని తెలిపాడు. ఇక భారత్తో జరిగే మ్యాచులు అన్నింటినీ యూఏఈలో నిర్వహిస్తామని, అలాగే టోర్నీ ఫైనల్ కూడా అక్కడే ఉంటుందని వివరించింది. భారత్ ఫైనల్ చేరకపోయినా ఆ మ్యాచ్ మాత్రం యూఏఈ వేదికగానే నిర్వహిస్తామని తెలిపింది. ఈ హైబ్రీడ్ మోడ్పై కూడా బీసీసీఐ పెదవి విరిచింది. తమకు దీనిపై పెద్దగా ఇంట్రస్ట్ లేదని తెలిపింది. దానికితోడు తాజాగా జరిగిన ఏసీసీ (ఆసియా క్రికెట్ కౌన్సిల్) సమావేశంలో శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ కూడా ఈ హైబ్రీడ్ మోడ్పై ఆసక్తి చూపలేదని సమాచారం. ఈ క్రమంలో టోర్నీని శ్రీలంక వేదికగా నిర్వహించాలనే వాదనలు వినిపిస్తున్నాయి. దీంతో తమకు న్యాయం చేయాలంటూ పీసీబీ చీఫ్ నజామ్ సేథీ.. ఏకంగా అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) దగ్గరకు వెళ్లాడట. తమ హైబ్రీడ్ మోడల్కు ఆమోదం లభించేలా చూడాలని ఆయన కోరినట్లు తెలుస్తోంది. లేదంటే ఆ తర్వాత పాక్లో జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ విషయంలో కూడా సమస్య వస్తుందని ఐసీసీ టెన్షన్ పడుతున్నట్లు సమాచారం.

# 111 ఏళ్ల రికార్డు బద్దలు!




లండన్: ప్రతిష్టాత్మక వరల్ టెస్ట్ ఛాంపియన్షిప్లో సెంచరీలతో చెలరేగిన ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్లు స్టీవ్ స్మిత్(268 బంతుల్లో 19 ఫోర్లతో 121), ట్రావిస్ హెడ్(174 బంతుల్లో 25 ఫోర్లు, సిక్స్తో 163) అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు.

భారత్తో జరుగుతున్న ఈ మెగా మ్యాచ్లో అసాధారణ బ్యాటింగ్ చేసిన ట్రావిస్ హెడ్, స్మిత్ నాలుగో వికెట్కు 285 పరుగులు జోడించారు. ఈ భారీ భాగస్వామ్యంతో స్మిత్-ట్రావిస్ హెడ్ తమ పేరిట పలు రికార్డులను లిఖించుకున్నారు. తటస్థ టెస్ట్ మ్యాచ్లో ఏ వికెట్కు అయినా అత్యధిక పరుగుల భాగస్వామ్యం అందించిన తొలి ఆసీస్ జోడీగా చరిత్రకెక్కారు. ఈ క్రమంలో 111 ఏళ్ల రికార్డును బద్దలు కొట్టారు. 1912లో ఆస్ట్రేలియా దిగ్గజ ఆటగాళ్లు వారెన్ బార్డ్స్లీ, చార్లెస్ కెల్లావే మూడో వికెట్కు 242 పరుగులు నమోదు చేశారు. లారడ్స్ మైదానం వేదికగా సౌతాఫ్రికాతో జరిగిన మ్యాచ్లో ఆసీస్ దిగ్గజాలు ఈ ఫీట్ సాధించారు. ఓవల్ మైదానం వేదికగా 93 ఏళ్ల క్రితం సర్ డాన్ బ్రాడ్మన్, ఆర్చీ జాక్సన్ నమోదు చేసిన 243 పరుగుల భాగస్వామ్యాన్ని కూడా ట్రావిస్ హెడ్-స్మిత్ జోడీ అధిగమించింది. లండన్లో ఆసీస్ తరపున నాలుగో అత్యధిక భాగస్వామ్యంగా స్మిత్-హెడ్ పార్ట్నర్షిప్ నిలిచింది. ఈ మ్యాచ్లో సెంచరీ సాధించడం ద్వారా స్మిత్ వ్యక్తిగతంగా పలు రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు. ఇంగ్లండ్ గడ్డపై స్మిత్కు ఇది ఏడో సెంచరీ కాగా.. ఓవరాల్గా 31వది. ఆసీస్ తరపు అత్యధిక సెంచరీలు బాదిన ఆటగాళ్ల జాబితాలో స్మిత్(31) మూడో స్థానంలో నిలిచాడు. స్టీవ్ వా(41) , రికీ పాంటింగ్(32) స్మిత్ కన్నా ముందున్నారు. ఇంగ్లండ్ గడ్డపై స్మిత్కు ఇది ఏడో సెంచరీ కాగా.. టీమిండియాపై 9వ శతకం. భారత్-ఆస్ట్రేలియా మధ్య టెస్టో అత్యధిక సెంచరీ సాధించిన సచిన్ టెండూల్కర్(11) తర్వాతి స్థానాన్ని స్మిత్(9) దక్కించుకున్నాడు.




327/3 ఓవ్నట్ స్కోర్తో రెండో రోజు తమ తొలి ఇన్నింగ్స్ ఆటను కొనసాగించిన ఆస్ట్రేలియా 469 పరుగులకు కుప్పకూలింది. హైదరాబాద్ పేసర్ మహమ్మద్ సిరాజ్(4/108) నాలుగు వికెట్లతో చెలరేగడంతో ఆసీస్ ఆట సెషన్నరలోనే ముగిసింది. ట్రావిస్ హెడ్(174 బంతుల్లో 25 ఫోర్లు, సిక్స్తో 163), స్టీవ్ స్మిత్(268 బంతుల్లో 19 ఫోర్లతో 121) సెంచరీలతో చెలరేగగా.. అలెక్స్ క్యారీ(69 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్తో 48), డేవిడ్ వార్నర్(60 బంతుల్లో 8 ఫోర్లతో 43) విలువైన పరుగులు చేశారు. భారత బౌలర్లలో సిరాజ్కు తోడుగా మహమ్మద్ షమీ, శార్దూల్ ఠాకూర్ రెండేసి వికెట్లు తీసారు. జడేజాకు ఓ వికెట్ దక్కింది.

# స్వియాటెక్ సంచలనం..

ఫ్రెంచ్ ఓపెన్లో డిఫెండింగ్ చాంపియన్ ఇగా స్వియటెక్ అద్భుతంగా దూసుకుపోతోంది. తన టైటిల్ నిలబెట్టుకునే దిశగా మరో ముందడుగు వేసింది. ఈ పోలెండ్ స్టార్.. మహిళల సింగిల్స్ విభాగం సెమీఫైనల్ చేరుకుంది. క్వార్టర్ ఫైనల్లో అమెరికన్ స్టార్ కోకో గాఫ్ను స్వియాటెక్ ఓడించింది. ఆమెతోపాటు బ్రెజిల్కు చెందిన బియాట్రిజ్ హదాద్ మయా కూడా సెమీస్ చేరింది. బుధవారం జరిగిన మహిళల సింగిల్స్ క్వార్టర్ఫైనల్లో టాప్సీడ్ స్వియటెక్ అద్భుతమైన ప్రదర్శన చేసింది. అమెరికాకు చెందిన కోకో గాఫ్ వరుస సెట్లలో 6-4, 6-2తో ఆధిపత్యం చెలాయించింది. ఇలా వరుస సెట్లలో విజయాలు సాధించిన ఆమె సెమీస్కు దూసుకెళ్లింది. గతేడాది ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్లో కూడా వీళ్లిద్దరే తలపడ్డారు. ఆ మ్యాచ్లో గాఫ్ను చిత్తు చేసిన స్వియెటెక్ విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. ప్రపంచ నెంబర్ వన్ ఇగా స్వియటెక్ ఇలా 19 ఏళ్ల అమెరికన్తో కోకో గాఫ్ను ఓడించడం ఇది వరుసగా ఏడోసారి కావడం గమనార్హం. వీళ్లిద్దరూ తలపడిన ఒక్కసారి కూడా గాఫ్కు విజయం దక్కలేదు. గురువారం జరిగే సెమీఫైనల్లో బ్రెజిల్కు చెందిన 14వ సీడ్ హదాద్ మయాతో స్వియటెక్ అమీతుమీ తేల్చుకోనుంది. క్వార్టర్ ఫైనల్లో హదాద్ 3-6, 7-6 (5), 6-1తో ఏడో సీడ్ ఆన్స్ జెబ్యూర్ (ట్యునీసియా)కు షాకిచ్చింది. ఓపెన్ ఎరాలో ఈ టోర్నీలో సెమీస్ చేరిన తొలి బ్రెజిల్ క్రీడాకారిణిగా హదాద్ రికార్డు సృష్టించింది. అదే సమయంలో, పురుషుల సింగిల్స్ క్వార్టర్స్లో 22వ సీడ్ జ్వెరెవ్ 6-4, 3-6, 6-3, 6-4తో మార్టిన్ ఎట్చ్వెరీ (అర్జెంటీనా)పై గెలిచి సెమీస్ చేరాడు. ఇక పురుషుల సింగిల్స్లో ప్రపంచ నెంబర్ వన్ కార్లోస్ అల్కారెజ్, నొవాక్ జొకోవిక్ ఇద్దరూ సెమీస్ చేరారు. వీళ్లిద్దరి పోరు కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



మనం సినిమా
manamcinema




# జూన్ 10న అదిరే సర్ప్రైజ్

నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ హీరోగా దర్శకుడు అనీల్ రావిపూడి తెరకెక్కిస్తున్న లేటెస్ట్ యాక్షన్ డ్రామా భగవంత్ కేసరి నుంచి నిన్న మేకర్స్ సాలిడ్ అప్డేట్ అందించారు. దీనితో ఈ చిత్రం కోసం ఫ్యాన్స్లో మరింత ఆసక్తిగా ఎదురు చూస్తుండగా ఈ సాలిడ్ ప్రాజెక్ట్ నుంచి అయితే మేకర్స్ ఈ జూన్ 10న బాలయ్య బర్త్ డే కానుకగా అయితే సాలిడ్ ట్రీట్ని ప్లాన్ చేస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు. ఇక ఈ భగవంత్ కేసరి నుంచి అయితే ఈ జూన్ 10న అదిరే సర్ప్రైజ్ ప్లాన్ చేస్తున్నట్టుగా దర్శకుడు అనీల్ రావిపూడి కన్ఫర్మ్ చేశారు. ఇక అనీల్ అయితే ఈ టీజర్కి ఇచ్చిన మాగ్నిఫెంట్ బ్యాక్గ్రౌండ్ స్కోర్తో ఇంకా ఆ ట్రాన్స్ లోనే ఉన్నానని అయితే అనీల్ చెప్తున్నాడు. ఇప్పటికే బాలయ్య సినిమాలకి థమన్ నెక్స్ట్ లెవెల్ ఆల్బమ్స్ సహా బ్యాక్గ్రౌండ్ స్కోర్ ఇస్తున్నాడు. చాలా మంది ఈ అంశం కోసం కూడా ఈ సినిమా టీజర్ గ్లింప్స్ కోసం ఎదురు చూస్తున్నారు.



# సీఎం కేసీఆర్ను ఆహ్వానించిన శర్వానంద్

టాలీవుడ్ యువ హీరో, శర్వానంద్ ఇటీవల సాఫ్ట్వేర్ ఉద్యోగిని రక్షితని వివాహం చేసుకున్నాడు. జైపూర్లోని లీలా ప్యాలెస్లోని విక్రమ్ ఆదిత్య బాల్రూమ్లో వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. రామ్ చరణ్, సిద్ధార్థ్, అదితి రావ్ హైదరీ, యువి క్రియేషన్స్ వంశీ అండ్ విక్రమ్ సహా ప్రముఖులు దీనికి హాజరయ్యారు. నేడు హైదరాబాద్లోని ఎన్ కన్వెన్షన్లో సాయంత్రం 7:30 గంటలకు వివాహ రిసెప్షన్ జరగనుంది. చాలా మంది సినీ పరిశ్రమ సభ్యులు ఈ ఫంక్షన్కు హాజరు కానున్నారు. అయితే ఈ రిసెప్షన్కి ముఖ్యమంత్రి కేసీఆర్ను, శర్వానంద్ స్వయంగా ఆహ్వానించారు. అందుకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ వేడుక చాలా ప్రత్యేకమైనది. శర్వానంద్ చివరిసారిగా తెలుగు – తమిళ ద్విభాషా చిత్రం అయిన ఒకే ఒక జీవితం/ కణంలో కనిపించారు.



# మరొక చిత్రానికి గ్రీన్ సిగ్నల్

మలయాళ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ ప్రస్తుతం సిద్ధు జొన్నలగడ్డతో కలిసి నటిస్తున్న తన తదుపరి భారీ తెలుగు చిత్రం టిల్లు స్క్వేర్ షూటింగ్లో బిజీగా ఉంది. ఇప్పుడు, నటి మరొక చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. కొత్త తెలుగు చిత్రానికి సంతకం చేసింది. సినిమా బండి ఫేమ్ ప్రవీణ్ కాండ్రేగుల దర్శకత్వం వహించనున్న తెలుగు సినిమాలో ఆమె కథానాయికగా నటించడానికి ఎంపికైంది. ఈ చిత్రానికి సంబంధించిన ఇతర వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి. సినిమా బండికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్గా పనిచేసిన విజయ్ దొంకాడ ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ఈ సినిమా కి సంబందించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.

# గుజరాత్ సీఎంను కలిసిన ఆదిపురుష్ మేకర్స్



పాన్ ఇండియా స్టార్ హీరో, రెబల్ స్టార్ ప్రభాస్ మరియు బాలీవుడ్ బ్యూటీ కృతి సనన్ ప్రధాన పాత్రల్లో నటించిన పౌరాణిక చిత్రం ఆదిపురుష్. ఓం రౌత్ దర్శకత్వం వహించిన ఈ సినిమా జూన్ 16, 2023 న వరల్ వైడ్గా థియేటర్ల లో విడుదల కాబోతుంది. ఈ సినిమాకి సూపర్ క్రేజ్ ఏర్పడటం తో మేకర్స్ ప్రమోషన్స్ను వేగవంతం చేయడం జరిగింది. ఈ చిత్రానికి రాజకీయ మద్దతు పొందడానికి, ఆదిపురుష్ నిర్మాతలు దేశవ్యాప్తంగా అధికార బీజేపీకి చెందిన పలువురు నేతలతో సమావేశమయ్యారు. తాజాగా, ఆదిపురుష్ నిర్మాత భూషణ్ కుమార్, శివ మరియు మనోజ్ ముంతాషీర్తో కలిసి గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర భాయ్ పటేల్ను కలిశారు. ఆదిపురుష్ ట్రైలర్ను, జై శ్రీరామ్ పాటను వీక్షించిన ముఖ్యమంత్రి ఆదిపురుష్ హర్ భారతియా కీ చిత్రాన్ని రూపొందించినందుకు బృందాన్ని అభినందించారు. నిర్మాతలు సీఎంకు సావనీర్ను కూడా బహుమతిగా అందజేశారు. ఇప్పటికే ఆదిపురుష్ నిర్మాతలు మధ్యప్రదేశ్ హోంమంత్రి నరోత్తమ్ మిశ్రా, అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్నాథ్ షిండేతో సమావేశమై మద్దతు కోరారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.